
ఆంధ్రసచిత్రవారపత్రిక

21-1-77
75 పైసలు





SAA/AM/1905 TEL

మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం
మీ పైర్లకు అవసరం విజయ్

పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి వరిపైరుకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...వరి మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తినికూడా కోల్పోతుంది. భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినప్పుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాలుబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని ఋజావుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరిపంట

వేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ.	ఎకరాకు రాబడి రూ.
50 కిలోల నత్రజని	20	1080	1200
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	1740
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1300	1920

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 220/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 720/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్టయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు. విజయ్ 17-17-17లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి.

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0. విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.

విజయ్ ఎరువులను వాడండి—అధిక లాభాలను పొందండి.

VIJAY
MADRAS FERTILIZERS


వివరంగా తెలుసుకోవాలంటే
యీక్రింది చిరునామాకు వ్రాయండి.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, కాంతినగర్ కాలనీ హైదరాబాద్-500-028





MFL-1162

లోకంపోకడ — ఊమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం : 21 1-'77
నలనామ సం. మాఘ శు. విదియ
సంపుటము 70 : సంచిక 21

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
" ఆరుమాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003


విషయానుక్రమణిక

మనలో మాట

ఒక రకంగా యీ సంచిక కూడా సంక్రాంతి సంచికే... పండుగలలోనే యీ సంచిక మా పాఠకుల చేతికి అందుతుంది... ఈ వారం నుంచి "ఇన్‌క్రెడిబుల్ గాడెస్" నవల ప్రారంభిస్తున్నాము...

పాఠకులు పోయిన వారం నుంచి ఎదురుచూస్తున్న ఫిలిమ్ బ్యాలట్ పత్రం యీ సంచికలో వేస్తున్నాము... ఇదే సంచికలో సినిమాల జాబితా, దర్శకుల సంగీత దర్శకుల పేర్లు వేరే చోట పాఠకుల సౌకర్యార్థం వేశాము...అభిమాన చిత్రంపేరు, అభిమాన నటీనటుల పేర్లు, ఉత్తమ దర్శక, సంగీత దర్శకుల, పేర్లు ఆ వరసలో వ్రాసి దానికి యీ సంచికలో యిచ్చిన బ్యాలట్ ప్రవేశ పత్రాన్ని జతచేసిపంపండి. బ్యాలట్ పత్రాలు ఫిబ్రవరి నెల 17వ తేదీ నాటికిగాని ఆ లోగా కాని అందాలి. ప్రవేశ పత్రం లేని బ్యాలట్ పత్రాలు, ఫిబ్రవరి 17వ తేదీ తరువాత అంది పత్రాలు పరిగణనలోకి తీసుకోము.

ఎల్. భగవాన్ దాస్



హెడ్ వెంకటస్వామి

వి. సీతారామశాస్త్రి



ఫొటో

★ ★ ★


• హెడ్ వెంకటస్వామి

• గొడుగు • ఫొటో

దీపావళి కథల పోటీలో సంపాదకుని ఎన్నికలో ప్రచురణా మోదం పొందిన ఐదు కథలమీద మేము నిర్వహించిన బ్యాలట్‌లో ఉత్సాహంగా పాఠకులు పాల్గొన్నారు. ఈ కథలలోగల వస్తు వైవిధ్యం పాఠకులకు ఎక్కువగా నచ్చినట్లు కనపడుతున్నది. పాఠకులు ప్రథమ బహుమతికి అర్హమైన కథగా 'హెడ్ వెంకటస్వామి'ని ఎన్నుకున్నారు. రచయిత భగవాన్‌దాస్‌కు అదనపు ప్రథమ బహుమతి మొత్తం రు 600లు అందజేస్తాము. ద్వితీయ స్థానాన్ని చూరగొన్న 'గొడుగు' రచయితలు యిద్దరు. శ్రీయుతులు కాటూరు రవీంద్ర, త్రివిక్రమ్‌లు. వీరికి రు. 500 లు అదనపు బహుమతి పంపిస్తాము. మూడవబహుమతి రు. 400 లను చూరగొన్నవారు 'ఫొటో' రచయిత శ్రీ వేమకోటి సీతారామశాస్త్రి. వీరికి మా ప్రత్యేక అభినందనలు!

తతిమ్మా రెండు కథలకు రు. 250 ల చొప్పున రెండు అదనపు కన్సొలేషన్ బహుమతులను ప్రకటించామన్న సంగతి పాఠకులకు తెలుసు. 'సముద్రం' రచయిత శ్రీ వేదగిరి రాంబాబుకు రు. 250లు. 'ఇంకో సరిత కథ' రచయిత శ్రీ మైనంపాటి భాస్కర్‌కు రు. 250 లను అదనపు బహుమతులుగా పంపిస్తాము. వీరికి మా అభినందనలు.

కాటూరు రవీంద్ర, త్రివిక్రమ్




గొడుగు

సముద్రం



వేదగిరి రాంబాబు

ఇంకో సరిత కథ



మైనంపాటి భాస్కర్

ఇక యీ ఐదుగురి పరిచయాలు వారందజేసిన వివరాల ననుసరించి క్లుప్తంగా యిస్తున్నాము. మొత్తంమీద [600+600] రు. 1200 లు ప్రథమ బహుమతి చూరగొన్న శ్రీయుత భగవాన్‌దాసు, శ్రీకాకుళం జిల్లా సాలూరు పోస్టాఫీసులో సిగ్నలర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ("యల్" అంటే వారి యింటిపేరు ఏమిటో వారు తెలుపలేదు) వారి జన్మస్థలం నర్సన్నపేట. ఇది వారి తొలి 'రచన' కావటం విశేషం. "ఇంత కన్నా పత్రికాముఖంగా తెలియజెప్పే విశేషాలు లేవన్నా"రాయన.

ద్వితీయబహుమతిగా మొత్తం మీద [600+500] రూ. 1100 లు చూరగొన్న శ్రీయుతులు కాటూరు రవీంద్ర, త్రివిక్రమ్‌లు ఇద్దరూ అన్నదమ్ములు. 'రవీంద్ర'గారు చిన్నవారు. వీరిద్దరూ 1965 నుంచి వ్రాసిన కథలు చాలా అచ్చయినాయి పాఠకులకు వీరి పేరు సుపరిచితమే. అన్నగారు పి. డబ్ల్యు. డి. లో

(ప్రక్క పేజీ చూడండి)

ఆడిటర్. తమ్ముడు కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఉద్యోగం చేస్తూ — శాంతినికేతన్ సమీపంలో వుంటున్నారు. వీరి స్వస్థలం విజయవాడ. ఇద్దరు సైన్సు పట్టభద్రులు. త్రివిక్రమ్‌గారికి ఆరుగురు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు సంతానం. 1968లో వివాహం చేసుకున్న 32వ సంవత్సరంలో వున్న శ్రీ 'రవీంద్ర'కు ఒకఅబ్బాయి. వీరివి చాలా రేడియో నాటకాలు నాటికలు ప్రసారమైనాయి కొన్ని ప్రదర్శించారట కూడా. కన్నడ పాఠకులకుకూడా వీరి నాటకాలతో పరిచయముంది. ఈ 'గొడుగు'ను పంపటానికి ముందు కూడా వీరు దీపావళి కథల పోటీలో పాల్గొన్నారు. ఒకసారి వీరి కథ "పునాది" సాధారణ ప్రచురణకు ఎన్నికైంది.

"అన్నయ్య రూపొందించుకున్న శిల్పాన్ని నేను ... అన్నయ్యే నా మొదటి పాఠకుడు విమర్శకుడు, అంతకుమించి సహ రచయిత" అంటూ రవీంద్రగారు 'త్రివిక్రమ్'గారికి కృతజ్ఞత తెలిపారు.

'ఫొటో' రచయిత శ్రీ వి. సీతారామశాస్త్రిగారు ముప్ఫై యేడేళ్ల క్రితం కర్నూలులో పుట్టారు. కాకినాడ బొబ్బిలి, పాలకొండలలో విద్యాభ్యాసం చేశారు. అన్ని పత్రికలలో 250 పైగా వ్యాసాలు 150 పైగా కథలు నలభైకి పైగా గేయాలు వ్రాశామని తెలిపారు. వీరు రేడియో శ్రోతలకి కూడా సుపరిచితులు. "బతుకు బాటలో జీవనరాగం" అన్న నవలను 'ప్రగతి' వారపత్రిక సీరియల్‌గా వేసుకుందని యింకా రెండు మూడు నవలలు అముద్రితంగా వున్నాయని శ్రీ శాస్త్రిగారు తెలియజేశారు ప్రస్తుతం విజయనగరంలో 'ఎలక్ట్రిసిటి రెవిన్యూ' శాఖలో వుద్యోగం చేస్తున్నారు. శ్రీకాకుళం వాస్తవ్యులు. వీరికి మొత్తం [600+400] రూ. 1000లు బహుమతిగా లభించాయి.

'సముద్రం' కథ రాసిన శ్రీ వేదగిరి రాంబాబు వయస్సు యిరవై నాలుగేళ్ళు ... కథా రచనలో శిల్పానికి ప్రాధాన్యత యిచ్చి కృషి చేస్తున్న వీరు హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో ప్రొడక్షన్ అసిస్టెంటుగాను ఎనౌన్సర్‌గాను "కాజువల్ కాంట్రాక్ట్సు" చేస్తున్నానని తెలియజేశారు. నాటక రచనలో కూడా వీరికి ప్రవేశం పేరూ కూడా వున్నాయి. బందరులో బి.యస్‌సి. చదువుకున్నారు. స్వస్థలం తెనాలి తాలూకా చుండూరు గ్రామం వివిధ పత్రికలకుకథలు వ్రాయడం, నాటకాల్లోనటించడం వీరిహాబీలు.

'ఇంకో చరిత కథ'మైనంపాటి భాస్కర్‌గారు సికింద్రాబాద్‌లో వుంటున్నారు. "1945 లో ఒంగోలులో పుట్టాను కర్నూల్లో పెరిగాను. డిగ్రీ పుచ్చుకుని వుద్యోగం చేస్తున్నది హైదరాబాద్‌లో" అని తెలియజేశారు. వారి శ్రీమతి పేరు విమల — వారి పాప పేరు అపర్ణ వివిధ పత్రికలకు కథలు రాస్తున్న వీరికి బొమ్మలు గీయడంలో కూడా ప్రవేశం వుంది... కార్టూనిస్టు. వీరిరువురికి మొత్తం మీద [600+250] రూ. 850 ల వంతున బహుమతులు లభ్యమైనాయి.


ఇదీ రచయితల పరిచయం.

* * *

ఈ కథలపై పాఠకులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఎన్నికైన మూడు వ్యాసాలను యీ సంచికలో వేశాము. ప్రథమ బహుమతి రు. 250లు ప్రకాశం జిల్లా ఒంగోలు తాలూకా 'టి. నాయుడు పాలెం' నుంచి శ్రీ పోగుల శ్రీనివాసరావు పంపిన వ్యాసం చూరగొన్నది. ద్వితీయ బహుమతి పొందిన వ్యాసకర్త శ్రీకాకుళం జిల్లా తోటపల్లి వాస్తవ్యులు శ్రీ పంతుల జోగరావు. వీరికి బహుమతి రూ. 150 లు అందజేస్తాము. వీరిద్దరూ కూడా ఉపాధ్యాయులే. తృతీయ బహుమానం రూ. 100 లు మద్రాసు వాస్తవ్యులు శ్రీమతి వై. లీలా రామోజీరావు అందుకుంటున్నారు — ఈ మూడు వ్యాసాలు గాక మామూలుగా ప్రచురించేటందుకు మరి రెండు వ్యాసాలను ఎన్నుకున్నాము. వ్యాస కర్తల పేర్లు శ్రీమతి జి. కుసుమకుమారి (ఖర్గపూర్), శ్రీమతి మిరియాల ప్రమీలారావు (రాజమండ్రి) ఈ వ్యాసాలను పైవారం వేస్తాము.

వీరందరికీ మా శుభాకాంక్షలు, అభినందనలు. బహుమతుల మొత్తాలు త్వరలోనే వీరికి 'చెక్కు'ల ద్వారా పంపేఏర్పాట్లు జరుగుతాయి.

ఈ పోటీలను జయప్రదం చేసిన వారికి, ముఖ్యంగా పాఠకులకు మా కృతజ్ఞతలు! ★



సీరియల్

ఈ వారం "డాక్టర్ వనిత సీరియల్ చదివాను. హిందూ సాంప్రదాయానికి ప్రతినిధిగా ఉన్న డాక్టర్ వనిత తిరిగి వివాహం చేసుకోవటం చాలా అర్థరహితంగా వున్నది.

డాక్టర్. బి.వి.హేమగిరి,ఎం.బి.బి.ఎస్ (పలమనేరు)

*

24-12-76 వ ఆంధ్ర సచిత్ర వారపత్రిక అట్టమీద బొమ్మ విద్యసిన్హా ముఖచిత్రం చాలా సింపుల్‌గా ఉంది. బొడ్డునేర్ల గౌరీదేవి గారి 'ఆమెకేం కావాలి ?' చిన్న సైజు సీరియల్ నాలుగు వారాలుపాటు ప్రచురించి పాఠకులను ఆనంద పరిచినారు. 'ఆమెకేం కావాలి ?' కథ, చాలా బాగుంది కథ ముగింపు రచయిత చాలా సమర్థవంతంగా నడిపింది. సంఘాలంటేవారు సమాజంలో ఉంటే వారికి కనువిప్పు కలిగిస్తుంది. లక్ష్మణ్ పాత్ర చాలా ఉదాత్తమైనది.

"సురోచన, ఆలోచన", 'సత్యం వధ ధర్మం చెర' రెండు కథలు చాలా బాగున్నాయి. ముఖ్యంగా మీ పత్రిక సినిమా విషయాలు చాలా బాగా తెలుపుతున్నవి. మీ పత్రికకు మా ధన్యవాదము.

టి. రవీంద్రరాధ్, (అనంతపురం)

అట్టమీద బొమ్మ

10.12.76 ఈ వారం మీ(మా) పత్రిక ముఖపత్రంపై వెల్లివిరిసిన నటరత్నసందమూరి తారకరామారావుగారి ముఖచిత్రం అత్యంతాకర్షణీయంగా వుంది!

శ్రీ కొడవంటి కాశీపతిరావు సెట్లు చదివిన తరువాత ఒక్క విషయం చెప్పాలనిపిస్తొచ్చింది! శ్రీ దీపాలపిచ్చయ్యశాస్త్రిగారు మా ఊరికొచ్చిన సందర్భంలో నేటిగేయ రచయితలు, కవిపుంగవులు, వీరిని గురించి ప్రస్తావిస్తూ ఆయన

"వంటింటో పాట
వాకిట్లో వోలోట
రేడియో నుంచి వొచ్చె పాట
ఇల్లి ఇల్లంతా ఒకటేగోలట
వినలేవ్వరూ ఆపాట
మా వాడే అసలు గోలభాలోపేట
మా వూరేమిటో తెలుసా? చిలకలూరిపేట

ఇలా వుంటున్నాయి నేటి రచనలు అంటూ చెణుకు విసిరారు. ఈ సంచికలో ప్రచురిత మయిన సెట్లు చదివిన తరువాత నిజమే అనిపించింది.

ఎం. డి. ఖాదర్‌హుసేన్, [కావలి.]

* • •

ఈ వారం ఎన్. టి. ఆర్. ముఖ చిత్రంతో వెలు

[సినిమాల జాబితాకై 34వ పేజీ చూడండి]

ఇలా కత్తిరించండి

ఆంధ్రసచిత్రవారపత్రిక

1977 తెనుగు

ఫిలిమ్ బ్యాలట్

ప్రవేశ పత్రం

ముగింపు తేదీ :

17–2–'77

దీన్ని జతచేయని

బ్యాలట్ పత్రాలు

చెల్లవు. సం॥

ఇలా కత్తిరించండి

వడిన అందాల సచిత్ర వారపత్రిక మస్తాబై వచ్చింది మాకు ఆనందాన్ని కల్గించింది. లోపల ముఖ్యంగా చిత్రములలోని ఫోటోల ప్రింటింగ్ చూచుటకు ఆకర్షణీయంగా ఉన్నవి ఇక మీదట కూడా ఇలాటి శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది. [illegible] గారి జవాబులు మమ్ములను సంతోషపరుచుచున్నవి.

ఏ. సమందర్ [మండపుత్రి]

కథలు

17.12.76 పత్రికలో కథలన్నీ బావున్నాయి. ముఖ్యంగా కర్రపెట్టెలో [illegible], [illegible] సుపర్బ్, ఫీర్స్టుమంధా [illegible]. వారం, వారం, సామాన్యుని [illegible] మా గుండెల్లో గుచ్చుకుపోతుంది. [illegible] చుట్టూ [illegible] తున్న వాస్తవాన్ని సామాన్యులకు [illegible] యాన్ని చక్కగా [illegible] కకే హైలైట్

[illegible], [illegible]

యువసాహితీ సంస్థలు

'జయమాలిని' ముఖచిత్రం పత్రిక పరిశీలించాము ఈ మధ్య ప్రతివారం 'సామాన్యుడి సణుగుడు' దగ్గిర కొన్ని నిమిషాలుగడిచిపోతూ వచ్చాయి. ఈసారి 'సణుగుడు' వినగానే ఒక ప్రక్క ఆనందమూ విచారమూ సమ్మిళితమై వచ్చాయి. 'సామాన్యుడు'గా శ్రీ సిరాజీ తమ ఆలోచనానిర్భయంగా వ్యక్తంచేశారు అక్కడక్కడ పరుషమైన పదాలతో. చాలా సంతోషం ఈ విషయంలో.

సామాన్యుడి దృక్పథం అతని పరిధి అతని ఆలోచనా విధానంలో కొంతవరకే పరిమితమై ఉండవచ్చు. అయితే అతని ఆలోచనా పరిధిలోనివిషయాలు అసమగ్రంగా ఉండరాదు. యువరచయితలు చూపే చొరవ, వారి విద్యార్హతలు, ఆయా సంస్థల కార్యకలా

(50 వ పేజీ చూడండి)

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

రెండువందలేండ్ల అమెరికా కళ :

కొలంబస్ అమెరికాను 1492 లో కనుగొన్న కాలానికి తక్కిన ప్రపంచంలో కళ అత్యున్నత స్థితిలో వుంది. అమెరికాలో అటు తర్వాత రెండు శతాబ్దాలకుగాని స్థానిక కళ తలఎత్తలేదు. అయినా, తక్కిన ప్రపంచ కళతో దీటు కాగలిగింది. కాని, అమెరికా రాజకీయ, సాంఘిక ఆర్థిక చరిత్ర తెలిసినంతగా కళాచరిత్ర తెలియదు. భారతీయులకు అమెరికా కళాహృదయం తెలుపడంకోసం అమెరికా స్వాతంత్ర్య ద్విశతాబ్ద్యుత్సవం సందర్భంగా అమెరికా కళా ద్విశతాబ్ది ప్రదర్శనాన్ని కలకత్తా ఆర్ట్ సొసైటీ వారు దేశమంతటా ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా డిసెంబర్ మూడవ వారంలో కళాభవనంలో జరిగిన ఈ ప్రదర్శనాన్ని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ చావలి శ్రీనివాసశాస్త్రి ప్రారంభించారు. [illegible] అమెరికాకు వలస వెళ్ళిన వారి జీవిత విధానం, స్థానికులలో ఒప్పందాలు, 'స్వాతంత్ర్య ప్రకటనం' [illegible] బేరం, ఒడంబడికలు మున్నగు రాజకీయ, సాంఘిక [illegible] విషయాలు తెలిపే ద్విశతాబ్ది కళా ప్రదర్శనంలో 50 తైలవర్ణం చిత్రాలు, సిటిరంగుల చిత్రాలు ప్రతికృతులున్నాయి. ఆలస్యంగా ఆరంభించినా, అమెరికా కళాకారులు జనజీవితాన్ని, ప్రకృతిని సహజ సుందరంగా చిత్రించడంలో తక్కినవారికి సాటికాగలిగడమే కాక, ఎలా మించి పోయారోకూడ ఈ ప్రదర్శనం నిరూపిస్తున్నది. విజ్ఞాన వినోదదాయకమైన ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటుచేసిన కలకత్తా ఆర్ట్ సొసైటీవారిని, ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీని అభినందిస్తున్నాను.


పతాభికి ప్రశంసలు :


"కళ్లలో మైక్రో స్కోపులో, టెలిస్కోపులో పెట్టుకొన్న భావ కవినిగాను, అహంభావకవిన్ని" అని చెప్పుకొని ఫిడేలు రాగాల డజనుతో మూడు దశాబ్దాలనాడే ఆంధ్రావళికి ఆశ్చర్యం కలిగించి, కన్నడంలో రాష్ట్రపతి స్వర్ణ పతకం పొందిన 'సంస్కార'వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన శ్రీ [illegible] తిక్కవరపు పట్టాభి రామరెడ్డిని డిసెంబర్ 26 న రవీంద్ర భారతిలో సన్మానించడం చాల ఉచిత మనిపించింది. సంస్కార చిత్రం సంగీత దర్శకుడు సరోద్ విద్వాంసుడు శ్రీ రాజీవ్ కూడ ఈ సందర్భంలో సన్మానించారు. సన్మాన సభకు అధ్యక్షత వహించిన శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, రాష్ట్రావతరణానంతరం పత్రికలు, సినిమాలు సాంస్కృతికాభ్యున్నతికి ఉపకరించక పోవడం విచారకరమన్నారు. శ్రీ పట్టాభి కన్నడంలో లాగే తెలుగులో ఉత్తమ చిత్రాలు తీయాలని కోరారు.

శ్రీ సంజయగాంధీ ఉద్బోధ :

రాష్ట్రంలో తుఫాను దెబ్బతిన్న ప్రాంతా

(49 వ పేజీ చూడండి)





ప్రారంభం

నట్టింట వెలుగుతున్న దీపపు వెలుతురు తెరచిఉన్న ద్వారంగుండా బయటకు ప్రసరిస్తున్నది. ఆ వెలుతురు దీర్ఘచతురస్రాకారంగా ఇంటిముందు నేలమీద పరచుకుని ఉన్నది

ద్వారానికి వ్రేలాడుతున్న మామిడాకుల తోరణం తాలూకు నీడ స్పష్టంగా ఆ వెలుతురులో కనిపిస్తున్నది.

రామచంద్రుడు త్రేన్చుతూ ఇంటిలో నుండి బయటకు వచ్చాడు. భుజం మీదున్న తువ్వాలుతో చేతులు తుడుచుకుంటూ దీపం వెలుతురులో నిలుచున్నాడు.

బయటంతా చిమ్మ చీకటిగా ఉన్నది. ఆ చీకటిలో మిణుగురు పురుగులు అల్లిబిల్లిగా తిరుగుతున్నాయి. కొన్ని మిణుగురు పురుగులు మిణుకు మిణుకు మంటూ ఇంటి ముందు పెరిగివున్న గడ్డిమీద ప్రాకుతున్నాయి. మరికొన్ని మిణుగురులు అట పెరిగి ఉన్న వెంపలి చెట్ల కొమ్మలను, జిల్లేడు చెట్ల కొమ్మలను కరచుకుని నిశ్చలంగా వెలుగుతున్నాయి.

రామచంద్రుని భార్య, నాగ ఎంగిలికంచాన్ని తీసుకుని బయట కొచ్చింది. ఆమెను చూడగానే ఇంటి అరుగు ప్రక్కన కూర్చుని ఉండిన కుక్క లేచి నాలుగు కాళ్లపైన నిలుచుంది. మంత్రించినట్లు దాని తోక ఆడసాగింది. ఆమె గడప దిగి నాలుగడుగులు వేసి కంచంలోని ఎంగిలి నీళ్లను జిల్లేడు పొదమీద పారబోసింది. తోక ఆడిస్తూ ఉండిన కుక్క చివ్వున పొదవైపుకు దూసుకుపోయింది. పొదలో గుంపుగా చేరి ఉండిన మిణుగురులు చెదిరి పోయాయి. పొద దగ్గర కుక్క చెవులు టపటప కొట్టుకోవడమూ, కుయ్ కుయ్ మనడమూ చీకట్లోనుంచి వినిపిస్తూంది.

నాగ కంచంతో లోపలకు వెళ్లిపోయింది. రామచంద్రుడు తువ్వాలుతో ముఖం తుడుచుకుంటూ వెళ్లి అరుగుమీద కూర్చున్నాడు. బండ చాల వేడిగా ఉన్నది. అతడు వెంటనే "ఓరి నీ... పొద్దుపోయి నాలుగు జాములయింది. ఇంకా అగ్గి మాదిరి మండటవేనా?" అంటూ క్రిందకి దిగాడు.

నాగ ద్వారం వద్దకు తిరిగొచ్చి, తల బయట పెట్టి, "ఎవుర్తో మాట్లాడతా ఉండావు?" అనడిగింది. చేతిలో కంచం అలాగే ఉన్నది.

"ఎవురూ లేదు. ఈ తిన్నెతో మాట్లాడతా ఉండా. మాటమునిగే రాతిరయింది. ఈ తిన్నె మాత్రం అగ్గి మాదిరి మండతానే ఉంది. కొంచేపు అట్లనే కూర్చుంటే పిరలు బొబ్బలెక్కిపోను" అన్నాడు. అతడు తిన్నె ప్రక్కన పడిఉన్న గోనెపట్టను తీసి తిన్నెమీద పరుస్తూ, "పొద్దుండగానే దీనిమీద రెండు దుత్తలు చన్నీళ్లు పోస్తే ఈ పాటికి చల్లబడి ఉండును. నువ్వు అపన్జేసి పుణ్యం కట్టుకోక పోతివి" అన్నాడు.

నాగ గిరిక్కున వెనుదిరిగి, విసుగుగా లోపలకు వెళ్లిపోయింది. ఆమె తల తగిలి ద్వారానికి వ్రేలాడుతున్న మామిడాకుల తోరణం ఊగసాగింది. అలా ఊగుతున్న మామిడాకుల తాలూకు నీడను చూస్తూ రామచంద్రుడు గోనెపట్టమీద కూర్చుని వీపును గోడకు ఆనించాడు.

లోపల నాగ పాత్రలను ఎగబెడుతున్న చప్పుడు వినిపిస్తూంది. కప్ప ఒకటి గెంతుతూ ఇంటికి ఎడమవైపున ఉన్న పెరట్లోకి వెళ్ళింది. అది పెరట్లోని నీటి గుంటను చేరుకుని సంతోషంతో బెకబెకలాడ సాగింది. ఇంటికి కుడివైపున పందుల 'గూడు' ఉన్నది. అందులో రామచంద్రుని యావదాస్తియైన ఇరవై పందులున్నాయి.

రామచంద్రుడు తిన్నెపైన గోనెపట్టు మీద మేను వాల్చాడు. అతడు వెల్లకిలా పడుకుని ఇంటి చూరును, నల్లటి ఆకాశంలో మెరుస్తున్న నక్షత్రాలను చూడసాగాడు.

నాగ ఇంటిలో దీపాన్ని మలిపి వేసింది. చిరుగులు కలిగిన చాప చుట్టను చంకన ఇరికించుకుని బయటకొచ్చి, తలుపుకు గొళ్ళెం పెట్టింది. ఇంటి ముంగిట చాపను పరచి వెంటనే దానిపై వాలిపోయింది. "నడుం నిలాటం లేదు నిద్దర్లేసింది మొదులు ఇప్పటి దాకా రొండుగాళ్లొక తావున పెట్టలేదు" అందామె. పడుకుని ఉండిన ఆమె తల తిప్పి, భర్తవైపు చూసింది. అతడు నిద్ర పోకుండా కను రెప్పలను తాటిస్తుండడం గమనించి ఆమె "వక్క ఆకు ఇత్తునా?" అనడిగింది.

రామచంద్రుడు, "వొద్దు. నాకు కీలు కీలూ గుంజతా ఉంది. నిద్ర ముంచుకొస్తా ఉంది. ఇప్పుడు వక్కా ఆకూ ఏసుకుంటే సున్న కరిగేదాక కూడా మేలుకొని ఉండను" అన్నాడు.

నాగ పైట విసురుకుంటూ, "ఈ మాదిరిగా ఉక్కబోస్తా ఉంటే నిద్ర మాత్రం ఎట్టొస్తాదిలే" అంది.


"పగలంతా ఎండ దుమ్ము రేగిపోయింది. పెదరెడ్డోళ్ల పొలం దున్నతా ఉంటే ఏమి చెమట పట్టిందని. గెడియ గెడియకూ ఒక గుండు చెంబు నీళ్లు తాగతా ఉన్నా గూడా నోరు ఎండకపోవడమే సాకలోళ్ల 'ఉబ్బ' మాదిరి ఉడికి పోయినాననుకో."

"ఈ ఎండలు కాపే వాటం చూస్తా ఉంటే రేపో మాపో నాలుగు పదున్ల వాన పడేట్టుగా ఉంది— అద్దో ఆ పెరట్లో కప్ప గూడ అదేమాట చెప్తా ఉంది." అంది నాగ.

"ఇంగ బతుకు యాడిది వాళ్ళకు. కోర్టు కర్చులు కట్టేసి గుండుకు నామాలు గీసుకుని పోవాల్సిందే." అని రామచంద్రుడు ఇంచుకఆగి, "కోర్టులో జెడ్జి తీర్పు యినంగానే రాయపాటాయన పెండ్లాం తెలివిదప్పి పడిపోయిందంట.

"మన మాలపల్లిలో ఉండే జనవంతా కోరుటుకుపోయి రెడ్డిపక్కన సాచ్చి చెప్పిరి గదా, దొంగసాచ్చి. కోరుటోల్లను తిట్టి ఏం పుణ్యం" అన్నాడు రామచంద్రుడు.

పెరట్లో కప్పలు వంతులు వేసుకుని బెక



శ్రీయుత

ఇనక్రెడిబుల్ గాడెస్

డాక్టర్ కేశవరెడ్డి

బెకలాడుతున్నాయి. జిల్లేడు పొద వద్దనుండి కుక్క తిరిగొచ్చింది. దాని నడకలో నిరాశ కొట్టవచ్చినట్టు కనిపిస్తోంది. అది ఇంటి ముందు నిలబడి నాగవైపు ఆశగా చూడసాగింది. అలా కొంతసేపు చూసి అకస్మాత్తుగా మెడనూ, శరీరాన్ని విల్లులాగ వంచి, నాలుకను తటాలున చాచి వెనక జబ్బమీద వాలి ఉన్న జోరీగను స్వాహా చేసింది. మరొకసారి చెవులు టపటప కొట్టుకుని, నేను దిగి మూతిని నాలుకతో తుడుచుకుంటూ మాలపల్లి మధ్యకు పరుగుతీసింది.

పెరట్లో గోదురు కప్ప మరొక కప్పతో చేరి నిర్విరామంగా అరుస్తున్నది.

రామచంద్రుడు కప్పల రావిడిని ఇంచుకసేపు ఆలకించి. "ఆం–నాసరాదు. ఇది పాపం జేసిన ఊరు" అన్నాడు. అతడు అదరాబదరా పక్కకు వొత్తిగిలి పడుకుని భార్యవైపు చూస్తూ "కేసు పెదరెడ్డి పక్క అయిపోయిందంట నీ చెవిదాకరాలా?" అన్నాడు

నాగ త్రుళ్ళి పడినట్లుగా లేచికూర్చుని, "ఇట్నా!" అంది,

"కోరుట్లో జెడ్జి తీర్పు చెప్పేసినాడంట. కేసు పెదరెడ్డి పక్కయిపోయింది,"

నాగ ఇంకా ఆశ్చర్యంలో నుండి కోలుకోకుండా, "ఇంగెట్ట మరి ఆ రాయపాటోల్లు ఇంగెట్ల బతకాల?" అంది.

జీవ్వలో పెద్దాసుపత్రికి తీసకపోయిన నాలుగు జాములకు తెలివొచ్చిందంట. తీర్పు చెప్పేటప్పటికి రాయపాటాయన బోనులో నిల్చుకోనుండాడంట. నిల్చుకోనున్న తావున్నే ఒక మన్నెత్తు ఎగిరినాడంట. వెంటనే నలుగురు పోలీసులొచ్చి ఆయన్ను అదిమేసినారంట. లేకపోయుంటే ఒక ఉద్దజనాన్ని ముగించేసుండును" అన్నాడు.

నాగ ఇంచుకసేపు మౌనంగా ఉండి తల ఆడించి, "పెదరెడ్డికి సరైన సావురాదు. చేచేతులా కూనీచేసి దాన్ని ఇంగొకనిపైన తోసేసి ఇట్ట వాని కొంప ముంచితే వానికి మంచి సావు ఎట్లొస్తుంది? ఆ కోరుటోపన్నేసే సచ్చినెదవలకు కండ్లూ, చెవులూ ఉండవా?" అంది.

మాలపల్లి మధ్యన ఉన్న భజన మందిరం వద్ద కొందరు మగవాళ్ళు మద్దెలతోనూ, తాళంతోనూ వీధి నాటకపు పాటలను పాడుతున్నారు. గొంతులు వాద్యాలతో కలవడం లేదు. పాడిన చరణాన్నే మళీ పాడుతున్నారు.

నాగ, "ఈ పెదరెడ్డికి ఇదొక పొద్దుపోక అయిపోయింది. అన్నెం పున్నెం తెలియని నోడి నొకడ్ని గిచ్చి జగడానికి తీసి కోర్టుకీడ్చి వాని కొంప కూల్చడం–ఇదే వానికి పొద్దుపోక అయిపోయింది. వాని పాటుకి తట్టుకోలేక

ఆగ్గ రారంలో సంవత్సరానికి ఒకటి రెండు కొంపలు ఖాళీ అయిపోతా ఉండాయి'' అంది.

''ఎన్నిసార్లు కోరుటుకు పోయినా ఎన్ని యవ్వారాలు నడిపినా ఒకసారి గూడా వాడు వోడిపోలేదు గదా. తోటోడు తలారోడు మొదలు ఆ రివిస్ప్రెట్టు, తాసిల్దారూ, ఐకోరుటు జెడ్జీదాక రెడ్డోని మనుసులే అయిపోయిరి. ఇంగ వాని కేసు వోడిపోయే కత యాడిది?'' అన్నాడు రామచంద్రుడు.

''మన మాల యదవలకేవయిందో. తిరణాలకు పోయినట్లు కోరుటుకు పోయి దొంగ సాచ్చి చెప్పెయ్యడంవేనా? వీళ్ళంతా వొచ్చే జన్మలో దిబ్బ పురుగులై పుట్టారు.''

రామచంద్రుడు తిన్నెమీద లేచికుర్చుని, ''గట్టిగా అరవకు. ఇప్పటికే మాలపల్లికంతా మన మీద గుర్రుగా ఉంది' సాచ్చిచెప్పడానికి రాలేదని '' అన్నాడు.

నాగ తగ్గు స్వరంలో ''ఈ మాలపల్లిలో సాచ్చి పలికేదానకి కోరుటుకు పోనిది మనంవే గదా. పెద్దరెడ్డి మన మీద కంటు [పగ] పెట్టుకుంటాడేవో'' అంది.

ఇన్‌క్రెడిబుల్ గాడెస్

భుజం మీదనుండి జారి క్రిందపడిన తువ్వాలును వంగి ఏత్తుకుంటూ రామచంద్రుడు ''ఆం వాడు కంటు పెట్టుకుని ఏంవి పొడిచెయ్యబోతాడు. మన రెక్కల కష్టం మీద మనం బతకతా ఉండాం. అట్టగాదంటే మాలోల్లందర్ని ఎగదోలి మనల్ని కులంనుంచి ఎలేస్తాడేవో. ఎవరికి జంవ? సంతలో కొనుక్కొచ్చిన అగ్గిపెట్టెతో పొయ్యిముట్టిస్తాం. గవుర్మెంటోడు తొవ్వించిన బావిలో నీళ్ళు దాగతాం. ఇంగ ఈ ముండలు ఎలేస్తే ఎవురికి జంవ?'' అన్నాడు.

దీర్ఘాలోచనలో మునకలేస్తున్న నాగ, ''పెద్ద రెడ్డి మనపైన కత్తి గట్టునా అని ఆలోచస్తాడండా'' అంది.

''ఏంవో ఎట్టా చేప్పేది. నేను కోరుటుకు రానందుకు నామీద పండ్లు కొరికినాడంట. ఇల్లు కట్టుకునేదానికి వానికి జాగా నేనిస్తిని. బతికేదానికి దోవ నేను చూపిస్తిని. ఇంతలోనే వాడిట్టా నీటుకుంటాడా. [దర్పం చూపిస్తాడా?] నానిల్లు గుణాతం [పునాది] లేపేస్తాను చూడు అంటూ నాటకంలో మైరావణుడు మాదిరి ఎగిరినాడంట'' అన్నాడు రామచంద్రుడు.

''వాని మూతిలో ముధురు నల్లేరుకొట్టా మనం ఇల్లుకట్టుకునేదానికి జాగా వాడేంవి ఊరికే ఇచ్చినాడా, రెండేండ్లపాటు వానింట్లో జీతగాడుగా ఉంటే ఈ కాసంత జాగా పట్టా జేయించినాడు. ఇందులో వాని దయాదాక్షిణ్యాలు ఏవీలేవే'' అంది నాగి.

''ఈ జాగా గూడా పొరంబోకు నేలే గాని వాని సొంతం కాదుగదా. పొరంబోకు నేల పట్టా జేసిచ్చేదానికి వాడు మనదగ్గిర రెండు సంవత్సరాలపాటు గొడ్డుచాకిరీ చేయించుకున్నాడు. పీనుగుల్ని తినే ముండాకొడుకు'' అన్నాడు రామచంద్రుడు.

ఉన్నట్టుండి గోదురుకప్ప బెకబెకలాడటం మానేసింది. కొంతసేపటిదాక దాని అలికిడి వినిపించలేదు. తరువాత అది బలహీనమైన కంఠంతో కీచు కీచుమనడం ప్రారంభించింది.

"పీనుగుల్ని తినే ముండా కొడుకు" అన్నాడు రామచంద్రుడు మళ్ళీ. "నెల తిరిగే లోగా మనిల్లు గుణాతం లేపేస్తానన్నాడంట. ఎప్పుడో ఒకప్పుడు వాడిట్లంటాడని నాకు తెల్సు అందుకే రిజిస్ట్రారాఫీసులో ఏలి ముద్రల్సు, సంతకాలు ఎయ్యించుకుని తావు పట్టా జేయించుకున్నా" అన్నాడు.

నాగ ఒకసారి గుండెల నిండా గాలి పీల్చుకుని, "అంతా నిన్న, మొన్న జరిగినట్లున్నది గాని, మనం ఈ ఇంట్లోకి మారి అప్పుడే సంవత్సర మయింది. మనకీ యిల్లు బాగా అచ్చొచ్చింది" అంది.

రామచంద్రుడు తన కొడుకును గురించి ప్రస్తావిస్తూ, "ఈ యింటోకి మారంగానే కిష్టుడకి మందు మాకూ లేకుండానే వొళ్ళు కుదురుకునింది. ఈ సంవత్సరంలో ఒకసారి గూడ మూర్ఛ కనబడలేదు. వానికి పట్టిన 'కింక' లన్నీ వదిలిపోయినాయి" అన్నాడు.

నాగ పకపక నవ్వి, "కిష్టుడికి ఆ నాటకాలోల్లు అనుమంతుని వేషం ఇచ్చినారంట. రెయ్యా, పగలూ వానికి ఆ పాటల్లోనే సరి పోతా ఉంది: ఇస్కూలుకు పొయ్యేటప్పుడూ ఆ పాటలే. పందులెంట పొయ్యేటప్పుడూ ఆ పాటలే" అంది.

పెరట్లో గోదురు కప్ప బలహీనంగా కీచు కీచు మంటున్నాది. దోసెడు ప్రమాణ మున్న ఆ కప్పను ఒక నాగుబాము అద్భుతంగా మింగుతున్నది. కప్ప తాలూకు వెనక కాళ్ళు రెండూ గిలగిల కొట్టుకుంటున్నాయి. దాని మిగిలిన శరీరమంతా పాము నోట యిమిడి పోయింది. పాము నోరు చీలిపోనున్నట్లుగానూ, కన్నులు పిదుకొని రానున్నట్లుగానూ అని పిస్తున్నది. కప్ప పూర్తిగా అదృశ్యమైపోగానే పాము హాయిగా ఒకసారి కళ్ళు మూసుకుని తెరచింది. చీలికలు గల నాలుకను జాడిస్తూ అది అతి మంద గమనంతో పెరటి గోడ వెంబడి ప్రాక సాగింది.

తిన్నెమీద రామచంద్రుడు గోనెపట్టను కరచుకుని నిద్రిస్తున్నాడు. నాగ ఈత చాప మీద ఆదమరచి నిద్రిస్తున్నది. దూరంనుండి వీధి నాటకం వారి పాటలూ, మద్దెల ధ్వనులు వినిపిస్తున్నాయి.

2

ఆ వూరి తోటివాడు (గ్రామ పోలీసు) రామచంద్రుని వైపు వస్తున్నాడు. వాని కాళ్లలో కిరు చెప్పులు చేతిలో పొడగాటి కర్ర ఉన్నాయి. తన కాలికి అడ్డం వస్తున్న వెంపరి చెట్లను నలగదొక్కుకుంటూ వాడు వసున్నాడు. చేతిలోని కర్రను వాడు నేల మీద పొడుస్తుండగా దాని చివర మున్న గజ్జెలు ఘల్లు ఘల్లు మంటున్నాయి.

వాని నల్లని ముఖంలోని ఎర్రని కళ్ళు వాని చేతి కరలోని గజ్జెల చప్పుడు అగ్రహారంలోని రైతుల పాలిటి మృత్యు చిహ్నాలు. సర్కారు వారి పనుపున కిస్తీ రూకల వసూలుకై రైతుల ఇండ్లకొచ్చి చేతిలోని కర్రను ఇండ్ల ముంగిట గుచ్చినప్పుడు ఆ గజ్జెలుచేసే సవ్వడి, యముని పిలుపువలె రైతులకు వినిపించేది. రైతులను కట్టుబట్టలతో బయటకు ఈడ్చి, ఇండ్లలోని సర్వస్వాన్ని జప్తుచేస్తున్నప్పుడుగాని. గంగజాతరలో దున్నపోతును కిలారించి తెగవేస్తున్నప్పుడు గానీ-వాని కళ్ళలో కించిత్తయినా చెమ్మ కనిపించదు.

వాడు పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వస్తుండగా వెంపలి చెట్లు చప్పుడు చేసుకుంటూ నలుగుతున్నాయి. వెంపలి చెట్లనంటి పెట్టుకుని ఉన్న మిణుగుర పురుగులు చెల్లా చెదురుగా ఎగురుతున్నాయి. వాడు రామచంద్రుని ఇంటిని సమీపిస్తూ, "పొద్దు ఒక పక్క పోతాఉండగానే పడక లేసేసినారం ట్రా నీ... —"అన్నాడు.

పచ్చిదుంగ వలె పడి నిద్రిస్తుండిన నాగదిగ్గున కళ్ళు తెరచింది. ఆకాశన ఎక్కడో మినుకు మినుకు మనుకుంటూ కారుచీకటిని చీల్చడానికి ప్రయత్నిస్తున్న నక్షత్రాలు ఆమెకు గనిపించాయి. ఆమె తలత్రిప్పి చూసింది. అట నిలచి ఉన్న తోటివానిని చూసి తత్తరపడుతూ లేచికూర్చుంది.

తోటివాడు తనచేతిలోని గజ్జెల కర్ర నొకసారి గలగల లాడించి, "ఏందే అట్ట ఎగి రెగిరి పడతా ఉండావు. నేనేమి దెయ్యం మాదిరి కనబతా ఉండానా?" అన్నాడు.

నాగ జుత్తును ముడివేసుకుంటూ, "నువ్వా తోటిమాలవా ఏంది ఇంత రాత్తిరికా డొచ్చేసినావు.?" అంది.

"మీకిది నిద్దర్లు జేసి లేచే యాలయింది. నాకట్ట యాడ తీరింది"అన్నాడుతోటివాడు.

వాని చేతిలోని తెల్లనికాగితం నక్షత్రాల కాంతిలో కనిపిస్తుండడం నాగ చూసి, "చేతిలో ఏందో కాయితం పట్టుకోనుండావే" అంది.



"ఈ కాయితాన్ని చేతబట్టుకుని నిన్న పొద్దుట్నుంచి తిరగతా ఉండా. దీన్ని నీ మొగుని మొకాన కొట్టి పోదమ ? వాని అయిపూ అజాలేకపోయె" అన్నాడుతో ... డు

నాగ, రామచంద్రుడు ఇద్దరూ నిరక్షరాస్యులే. తమ పేరిట ఇంతవరకు ఉత్తరంగాని, మరేకాగితంగాని రావడం జరగలేదు.

"కాయితం యాడనుంచొచ్చిందో"అనడిగింది నాగ.

"చెప్తా ముందు వాడ్ని నిద్ర లేపు" అన్నాడు తోటివాడు.

తిన్నెమీద రామచంద్రుడు కదిలాడు. మగత నిద్రలోఉన్న అతడు, తొడమీద వాలిన దోమను చంపి, పక్కకు వొత్తిగిలి పడుకని, నిద్రలోనే రెండుసార్లు నోరు చప్పరించ డు.

తోటివాడు పెద్ద గొంతుకతో, "ఒరే రామచంద్రా. నిద్రయాడనుంచొచ్చిందిరా నీకు. ఒకపక్క కొంప మునగతాఉంటే నిద్ర యాడినుంచొచ్చిందిరా" అన్నాడు.

రామచంద్రుని నిద్ర పూర్తిగా వదిలి పోయింది. అతడు అరుగుమీద లేచికూర్చుని చీకటిలో కళ్ళు చిట్లించి చూస్తూ, "ఎవురాడా ?" అన్నాడు.

"తిన్నెదిగి ఇట్ల అగ్గిబడు, ఎవురో తెలుస్తుంది" అన్నాడు తోటివాడు.

"నువ్వా అదెటి మావా ! మొబ్బు [చీకటి]లో గుర్తుపట్టలేక పోయినా"అంటూ రామచంద్రుడు అరుగుదిగి, వదుంచుట్టూ

మొదటి బహుమతి రు. 250 లు పొందిన వ్యాసం

'76 దీపావళి కథలు

పోగుల శ్రీనివాసరావు

ఉత్తమ సందేశంతో హృద్యమైన కథాకథనశిల్పంతో వెలువడే కథలు అరుదు.

కాని ఈసారి దీపావళి కథల పోటీలో నెగ్గిన *గొడుగు* కథ సందేశాత్మకమై మిగిలిన కథల కంటె వున్నతంగా వుంది.

ఎందరో మధ్యతరగతి గృహస్థుల సంకేతం కేశవరావు మాస్టారు. ఈ సమాజంలో మాస్టారి గొడుగు వలెనే ఒంటరి గొడుగులెన్నో వున్నవి ఒక్కరే మోస్తున్న బాధ్యతను పంచుకోవాలని, సంసారానికి మరో గొడుగుతాను పట్టాలని, పెద్దవాడైన అన్న బాధ్యత గుర్తించలేదని బాధపడే కళ్యాణి, జీవితాన్ని కేవలం ఇంద్రధనుస్సు రంగుల వారధిపై వూహించుతూ, బాధ్యతలకు దూరంగా తిరిగే రాముం సజీవ రూపకల్పనలు. తండ్రి గొడుగు తీసికొనటం ద్వారా రాముం, తండ్రి బాధ్యత పంచుకొన్నాడను విషయం చెప్పిన తీరు సృజనాత్మకం.

ఇంకో సరిత కథ . సరిత్తు అంటే నది. సరిత్తు స్వభావము గల్గి నది సరిత. బాహ్య దృష్టికి సరిత ఎమ్.ఎమ్ [మాటలురాని మొద్దు] కాని ఆమె మనసు కోటి రాగాలవీణ. అనూహ్యపరిస్థితిలో ఆమె ప్రేమసూత్రం తెగిపోయి, బతుకే మూగపోయింది. అంతలో హృదయవీణ ఒక మూలకొద్దిగా కదిలింది. తీరా ఆవీణ తీగలు తెగి పోయాయని తెలిసి కూడా బాధ్యతల పరిధిలో గంభీరంగా నదిలా సాగిన సరిత మహిళల కాదర్శప్రాయము

సముద్రం: అగాధమైనది. కొందరి మనసులు సముద్రం కంటె అగాధమైనవి. సముద్రంలో ఆణిముత్యం దాగియున్నటే కొందరి మనసులలో ముత్యాల కంటె విలువైన మధురస్మృతులు దాగియుంటాయి. ఈ కోవకుచెందినదే కథలో యువకుని మనసు. కాలచక్రం దొర్లినా అతడు మనసుమూలలలో ప్రతిష్ఠించుకున్న పవిత్ర రూపం తాలూకుస్మృతులు మాసిపోలేదను మానవతా విలువకు ప్రాధాన్యతనిచ్చిన కథ 'సముద్రం'. విశేషించి కథలో శిల్పం మనోహరం.

ఆశలు నెఱవేరేది కొందరికే ఆశ అడియాస కాదని జీవితం తుదివరకు పసిడికలలు కంటూ, ఆ కలలు కల్లలుగా మిగుల్చు కొని తనువు చాలించే అభాగ్యజీవుల ప్రతిబింబమే శాంతమ్మ. నిత్యజీవిత సంఘటనలను నిలువుటద్దంలో ఫోటో రూపంలో బిగించిన కథ. కాని ఇలాంటి కథా వస్తువుపై యెందరో తమ వెలుగును పరచారు. అందుకే ఈ 'ఫోటో' ఎక్కువ వెలుగుతో వెలవెల పోయింది.

బుజా వర్తనకు, శక్తిసామర్థ్యాలకు ఒకొక్కప్పుడు సరియైన గుర్తింపు రాదను విషయాన్ని నిరూపించిన కథ ***"హెడ్ వెంకటస్వామి"***: పేలవమైన కథనంతో అంతగా రాణించలేదు.

మూడవ బహుమతి రు. 100 లు పొందిన వ్యాసం

'76 దీపావళి కథలు

వై. లీలారామోజీరావు

హెడ్ వెంకటస్వామి . నేనీకథ చదవటానికి ముందు వారం రోజుల క్రిందట ఒక పోలీసు హెడ్‌కానిస్టేబుల్ పనిమీద మా ఇంటికి రావడం జరిగినది. ఆయన్ని చూడగానే నన్ను వెంటనే ఆకర్షించినవి ఆ భారీ విగ్రహం. శ్రీవెంకటేశ్వర నామాలు నుదుటి మీద కన్పించాయి. దుస్తులు కానిస్టేబుల్‌వే! ఆయన ఒక్కగానొక్క కొడుకుని ట్యుటోరియల్‌లో చేర్పాలని వచ్చాడు. తన సర్వీసు — అనుభవం — ప్రమోషన్ అనేదేలేదని, ఎంతో దీనంగా చెప్పుకున్నాడు ఆయన పేరేమిటో గాని మన హీరో "వెంకటస్వామే"నని నాకు యీ కథ చదివాక అన్పించినది. నిజానికి పోలీసు శాఖలో పనిచేయటం దిన దిన గండం; వారి సేవకు తగ్గట్టు ప్రతిఫలం లేకపోవుట నిజంగా విచారించదగిన విషయం. ఈ మాదిరిగా డిపార్టుమెంటులో పైకివచ్చేవారు చాల తక్కువమంది శౌర్యపరాక్రమంగా తనడ్యూటీ నిర్వర్తించిన ఈ పాత్రచాల నచ్చినది ప్రభుత్వం వారు ఇలాంటి వారిని బాగా సత్కరించాలి.

గొడుగు : ఎండా వానకి పనికివచ్చే గొడుగుని ఆ రెంటి అవసరానికే గాక తన జీవితంలోని ప్రతిసంఘటనా, అందులోని చిరుగులలో, ముడిపడిపోయి వుందని చక్కగా చెప్పారు. ఈనాడు మధ్యతరగతి సంసార నౌకలను ఈడ్చుకుంటూ 'కేశవరావు' గారిలాంటి వారు కన్పిస్తుంటారు. బాధ్యతా రహితంగా తిరిగే కొడుకు తన పవిత్రమైన గొడుగుని అంటాడని ఆయన చూపించిన ఆగ్రహం, దీనంగా పలికిన మాటలు హృదయంలో నిలిచిపోయాయి. అంత త్వరగా చెల్లెలు అన్నని మార్చడం చాల సంతోషించవ

వదులుగా ఉన్న పంచెను బిగించి కట్టుకుని, "కంపాలోల్ల కల్లంలోకి పోయుంటిని మాఁవా. కల్లంచేసి గడ్డివామి వేసేటప్పటికి పొద్దట్ల గుటుక్కుమనింది; నా నడుమిట్ల యిరిగి పోయింది. పంగటి తినివడుం వాల్చినా నంతే. ఈ పానం ఏయే లోకాల్తిరిగిందో నాకే తెల వదు" అన్నాడు.

"నే వొచ్చి నీ నిద్దరపాడుచేసినావంటావు. నీ నిద్దర పాడు జేస్తే నాకేవి కిరీటమొస్తుందా? ఇందా ఈ కాయితం దీన్ని నీకు చేరుద్దామని కాలూ కాలూ కొట్టుకుంటా వొచ్చినా" అంటూ తోటివాడు తిన్నె చెంతకు నడిచి కాగితాన్ని రామచంద్రుడికి అందించాడు.

రామచంద్రుడు డా కాగితాన్ని కొంతసేపు నిలువుగాను, కొంతసేపు అడ్డంగానూ పట్టు

ఇన్‌క్రెడిబుల్ గాడెస్

కుని చూశాడు. ఆ కాగితం ఎంత తెల్లటిదైనా ఆ చీకటిలో అది మసక మసకగానే కనిపించింది. పైగా చీకటి లాంటి నిరక్షరాస్యత రామచంద్రుని అంటి పెట్టుకుని ఉన్నది.

రామచంద్రుని అయోమయ స్థితిని పసికట్టిన తోటివాడు, "అది కలేక్టరు పంపి

దగ్గ విషయం. పెరిగిన యువతీ యువకులకు చక్కని ... పాఠమీకథ.

ఫోటో : ఈనాడు ఫోటో ఆల్బమ్ లేని ఇల్లు వుండదు. చిన్నపాప నుండి పండు ముదుసలివరకు ఫోటో తీయించుకోవాలంటే సంబరపడి పోతుంటారు. ఇది అన్నీ అందు బాటులో నున్నవారి విషయం అనుకోండి. పాపం, శాంతమ్మగారి లాంటి వారు వుంటారో, వుండరో గాని తన కోర్కెని బతికుండగా తీరకున్న చచ్చి తీర్చుకున్నారు. ఆమె కోర్కె తీర్చుటకు నీరజ పడిన ఆరాటం స్నేహం చక్కగా వ్రాశారు.

ఇంకో సరిత కథ : ఈ కథలోని భార్యభర్తల సంభాషణ మొదటి నుండి చాల అన్యోన్యతని చూపుతూ ఇలాంటివారు చాల అరుదనిపించింది. కానీ 'సరిత' వెనకాల దురదృష్టాన్నే వివరిస్తూ చివరివరకూ అంట గట్టడం బాగోలేదు. పుట్టరేమో పిల్లలని బాబుని పుట్టించడం, వాడు మూగవాడవడం 'సరిత' తక్కువ మాట్లాడినంత మాత్రాన మూగివాడు పుట్టాలా? అనవసరంగా భర్తను చంపేయడం, విధి ఇంత బలీయమైనదని రచన చేసి చూపారు. ఇందులోనుండి వేరే గ్రహించగలిగినది ఏముంది ?

సముద్రం : అందాల వయస్సు గల ఆడపిల్లలు, (స్వీట్ సిక్స్‌టీన్స్ !) అందులో చదువుకొనేపిల్లలు. అల్లరికి కొదువ వుండదు. ఈ వయస్సు వారు ప్రతిదానికి ఆకర్షితులౌతుంటారు. ఆదే ఆకర్షణ 'రాణికి' బెస్తవానికి మధ్య కలిగినది. ఈ గుడ్డి ప్రేమని మర్చిపోలేక అన్ని సంవత్సరాల తరువాత తిరిగి రాణి అతన్ని కలవడానికి ప్రయత్నించడం, ఒకవేళ అతన్ని పెళ్ళి కాకుండా కలిస్తే ఈమె ఏంచేసేది ? అన్న సందేహాన్ని కలిగించాయి. ఇద్దరు తూర్పు-పడమర దిక్కుల్లోని వారు, అతను తనని మర్చిపోలేదన్న తృప్తి ఈమెకి మిగిలింది, అనుకోవాల్సిందే !

రెండవ బహుమతి రు. 150 లు పొందిన వ్యాసం

'76 దీపావళి కథలు

పంతుల జోగారావు

ఈ పర్యాయం దీపావళి పోటీ కథల్లో *'గొడుగు'* కథ నా దృష్టిలో ఉత్తమ విలువలున్న కథ. జీవిత వాస్తవానికి దర్పణం పట్టే యీ కథ యువతరానికి గొప్ప సందేశాన్ని అందిస్తుంది. భావి జీవితాన్ని దుర్భరంగా ఊహిస్తూ వర్తమానంలో నిరాశా నిస్ప్రృహలతో కృంగిపోయే యువకులని వెన్నుతట్టి, నూతనోత్సాహాన్ని కలిగించి వారిని కర్తవ్య శీలురుగ చేయుటంలో ఈ కథ గొప్ప ప్రయోజనాన్ని సాధించిందని చెప్పవచ్చు. ఇందులో కర్తవ్యం 'గొడుగు'తో పోల్చబడింది. అది కష్టాల ఎండనుండి కాపాడుతుంది. జరాభారం పైన బడుతున్నా కర్తవ్యమనే గొడుగును మాష్టారు విడిచిపెట్టలేదు. తండ్రి బాధ్యతలని స్వీకరించి బాధ్యతాయుతమయిన జీవిత మార్గంలోకి అడుగు పెట్టాడు మాష్టారి కుమారుడు. అందుకే యిది మంచి కథ అనిపించుకుంటుంది.

'హెడ్ వెంకటుస్వామి' కి ద్వితీయ స్థానం యివ్వవచ్చు. ప్రమోషన్ సంపాదించాలనే ప్రలోభంతోనే కావచ్చుకాని, వెంకటస్వామి నీతి నిజాయితీలకు భుజం కాసేడు. సర్వే సర్వత్రా వైషమ్యాలు, దౌర్జన్యాలు ప్రబలిపోయిన సమాజంలో వెంకటస్వామి లాంటి వ్యక్తికి ఎదురు దెబ్బలు తప్పవు. అతని విశిష్ట సేవకి అత్యల్ప పారితోషికం యివ్వబడిన వైనం చదవగానే పాఠకుడిగా చలించిపోయాను. సహృదయ పాఠకుల కన్నీళ్ళే వెంకటస్వామికి తరగని సంపద.

తీరని కోరికలు మనసుని వ్యాకుల పరుస్తూ వుంటే జీవితంలో అన్ని స్థాయిలలోనూ 'అడ్జస్ట్'యిపోయి జీవించడం అలవాటయి పోతుంది. అలాంటి ఓ బామ్మగారి జాలి గాథ *'ఫోటో'*. ఒక్కో కోరిక స్వల్పమయినదే అయినా జీవిత పర్యంతమూ తీరని కోరికగా మిగిలి పోవచ్చు. ఈ కథకి నా మూడో ఓటు.

ఒక్కో రకమయిన అనుభూతి మనసుమీద వేసే మధురమయిన ముద్ర ఎన్నటికీ చెరిగి పోకుండా నిలిచిపోతుంది. అందులోకీ ప్రథమ యవ్వన దశలో బాలికలకు తన మనసులో తీయని అనుభూతి జ్వాలల్ని రేకెత్తించిన పురుష స్పర్శ మాధుర్యాన్ని మరచిపోడానికి సాధ్యం కాదు ! ఇందులోగల అమలిన శృంగారానుభూతి గొప్పది. శైలీ మనోహరమైన యీ *'సముద్రం'* ఆసక్తితో చదవగలిగాను.

ఇక *'ఇంకో సరిత కథ'* గురించి: సున్నితమైన మనస్తత్వం కలిగి, విలక్షణమయిన వ్యక్తిత్వంతో వుండే సరిత లాంటి అమ్మాయి కథకి విరూప చిత్రీకరణ యిందులో జరిగింది. విశిష్టమయిన వారి వ్యక్తిత్వం మీద ఎంత చిన్న సంఘటనయినా వారికి తీవ్ర వేదనని కలిగిస్తుంది. వక్రించిన విధి తీసే ఎదురు దెబ్బలతో వ్రక్కలయిన సరిత జీవితం ఈ కథలో ప్రతిభావంతంగా చిత్రింపబడింది. ఈ కథలోని శిల్పంగొప్పది. చరిత్రలో సరితలు ఎందరో ! ఈ కథ పాఠకుల సానుభూతిని బాగా సంపాదించుకుంటుంది.

న్నాడు. రేపు పొద్దుపుట్టి నాలుగుబార లెక్కే లోగా నువ్వీ ఇంటిని ఖాళీ చెయ్యాలంట" అన్నాడు.

ఆ మాటలు ఒకానొక అద్భుత శక్తిని సంతరించుకుని, తన దేహంలోని రక్తాన్నంతటినీ ఒక లిప్తకాలంపాటు గడ్డ కట్టించి వేట్టుగానూ, తన కాళ్లకు బంధాలు వేసి వేట్టుగానూ, తన చేతులకు సంకెళ్లు వేసి నట్టుగానూ రామచంద్రుడికి అనిపించింది. అతడు ఇంచుక ప్రయత్నించి నోరు పెకల్చుకుని, "ఇల్లు ఎందుకు ఖాళీ చెయ్యాల ? ఇది పోరంబోకు భూమి. 'పెదరెడ్డి' నాకు పట్టా జేసిస్తే నే నీడ ఇల్లు గట్టుకున్నా. ఇల్లు ఖాళీ చెయ్యమనే అధికారం ఎవురికి మాత్రం ఎట్లుంటుంది?" అన్నాడు.

"ఈ సట్టాలన్నీ నువ్వు నాతో మాటాడి ఏంలాభం? ఆ 'పెదరెడ్డే' నీమీద రిపోర్టు రాసి పంపించినాడు. అద్నేల్నకొముందు' అన్నాడు తోటివాడు.

ఏదో చెప్పనుంకించిన రామచంద్రుడు అలాగే అవాక్కయిపోయాడు. తోటివాడు తను వచ్చినపని ముగిసిపోవటంతో వెనుదిరిగి వెంపలిచెట్ల గుండా నడుస్తూ చీకట్లో దెయ్యంవలె సాగిపోయాడు. (ఇంకా ఉంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. వి. కె. హైదరాబాదు

ఇంటికి దీపం ఇల్లాలు అంటారేం ?

నూరు మంది మగవాళ్ళు కలిసినా కానిది ఒక్క ఆడది వుంటే ఇల్లు అవుతుంది. అందు కని !

ప్రేమించుకున్న వాళ్ళు పెళ్ళి చేసుకోడంతప్పా?

కాదు కాని... ప్రేమించగానే పెళ్ళి చేసుకుందాను నాకేం అభ్యంతరంలేదు కాని ప్రేమ మంటను ఎగసనదోసే రాబడి అనే మాటె అవసరం. అంటాను లేకపోతే పెళ్ళానికో పువ్వు కొనాలన్నా అడగాలి అలా అడగ్గా అత్తండ్రి 'ఏరా ఆలికి కోక కొనడం వూరికి ఉపకారం అనుకుంటున్నావా' అనేసే ప్రవాదం ఏర్పడవచ్చు !

మూర్తి, బిజపూర్

ప్రతివాళ్ళు ఆడదాన్ని అరిగాకుతో పోలుస్తారెందుకండీ ?

ఏముందీ, ఎటునుంచి ఎటుపడినా దెబ్బ తినేది స్త్రీయే కనుక. గాలిలో కదలాడే అరిటాకు తనకితానై ముల్లుమీదపడినా, ముళ్ళ కంప అరిటాకుపై పడినా ఎందుకూ పనికి రాకుండా చీలికలూ వాలికలూ అయిపోయేది అరిటాకే.

కె. ఎస్. బి. ఆర్. పెర్కిపాలెం

మానవుడు ఎప్పుడు తృప్తిపొందుతాడు ?

చావు పుట్టుకలతోనే తృప్తి పొందని మానవుడు ఆరెండిటికీ మధ్య కాలంలో తృప్తి పొందుతాడనుకోవడం కల్ల.

వి. వి. ఎమ్. హైదరాబాదు

ఖరీదైన బట్టలు గర్వకారణమా ?

కాదు ఈ సంఘంలో ప్రతి మనిషీ వేసుకొని తిరగతగ్గ వస్త్రం ఒక్క —సరదా అయిన మనస్తత్వమే.

ప్రతిరోజూ మంచి రోజెలా అవుతుంది.

ప్రతిరోజూ ఒక మంచి రోజేనని మీ మనస్సుకివారు చెప్పుకోవడంవల్ల.

స్నేహితు లెందుకు ?

ఐశ్వర్యం ఆనందదాయకంగానూ, బాధ తేలికగానూ తోచేలా చేసేదే స్నేహం, అందుకే స్నేహితులు వుండాలి.

కె. వి. ఎమ్. హైదరాబాదు

ప్రతి మనిషీ గుర్తుంచుకోవలసినవి ఏవి ?

ప్రతివాళ్ళు మూడు విషయాలు గుర్తుంచుకుంటే చాలు పరధనంమీద అనాసక్తి. సర్వ ప్రాణుల పట్లదయ. చేసిన పనికి ఫలితం వుంటుందనే ఇంగితం— ఈ దయస్నేహం దానం మంచి మాట వీటిని మించిన వశీకరణ విద్య లెక్కడా వుండవు. సంఘంలో సుఖపడడానికివి గుర్తుంచుకొంటే అదే పదివేలు.

డి. జె. జి. సదాశివపేట

విజయవంతమైన ప్రేమకంటే విషాదాంతమైన ప్రేమ పవిత్రమైనదని చరిత్ర చెప్తున్నా వాస్తవ దృక్పథంలో . . .

విజయవంతమైన ప్రేమ సైలెంటుగా సాగిపోతుంది. విషాదాంతమైన ప్రేమ కాకై కూసుంది. గోల ఎక్కువైతే అందరి నోటా పడుంది. గొడవలేనిదాన్ని గురించి అంత ఎవరూ చెప్పుకోరు అంతే.

ఎ. వి. సిహెచ్. భువనగిరి

వృద్ధాప్యం మీ శరీరాన్ని ఆవరించి, ధవళ కాంతులలో మీ కేశాలు మిమ్మల్ని వెక్కిరిస్తున్నప్పుడు బీచ్‌లో కూర్చుని ఉప్పొంగే సాగరుని తదేకంగా చూస్తూ గత స్మృతులలో పడి, మైమరపు పొందేవేళ మీ మనుమరాలు వచ్చి నానమ్మా ఒంటరిగా ఇక్కడ ఏంచేస్తున్నావు అని అడిగితే మీరేం జవాబు చెప్తారు కెరాగారు.

మొదటిది మనుమరాలుండగా ఒంటరిగా బీచిలో కూర్చోడానికీ, గత స్మృతులు నెమరు వేయడానికీ టైమెక్కడ వుంటుంది. రెండోది. నాకు పిచ్చిక గూడు కట్టు అంటే అంతస్తు లంతస్తులుగా ఆరితేరిన భవన నిర్మాణకునిలా కట్టగల నాయనమ్మని ఏం చేస్తున్నావని అడిగే మొద్దు అవదు నా మనుమరాలు.

ఎస్. ఎస్. ఆర్. విశాఖపట్నం

నేర్పరి ఎవరు ?

తెలియకుండా పొగడగల చాకచక్యం వున్నవాడు !

పి. జె. ఎస్. హైదరాబాదు

సత్యానికెందుకంత ప్రాధాన్యం ?

నిజం అన్నది నీటి బొట్టుని మంచిముత్యంగా మార్చగల ఇసుకరేణువు. అందుకే దానికి అంత విలువ.

కె. బి. ఎస్. ఆర్. కలకత్తా

ప్రతివాడి సలహా వినితీరాలా ? లాభం ఏమిటి?

ఎదుటివారి సలహాకి మించే వుండవచ్చు మన తెలివి. కాని ఏ సలహాయినా ఎప్పుడైనా పనికి రావచ్చునని వినాలి. కాని పాటించనక్కరలేదు.

గౌరవించనక్కరలేని దేదైనా వుంటుందా ఈ లోకంలో ?

ఉంది. మన వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసేదీ, మన మాట వమ్ము చేసేదీ—ఏదైనా గౌరవించడం అనవసరం.

టి. వి. ఎల్. ఎస్. జాండ్రపేట

ఆడవారికి వంటిల్లే పూజా మందిరం అంటాను.

చిత్తం మగవాడికి తిండే పూజ అయినప్పుడు కద—వంటిల్లు పూజా మందిరం అయ్యేది !

పి. ఏ. కెహెచ్. ఆత్మకూరు


ఒకస్త్రీకి మీలాంటి సొగరుమోతుతనం, మాలతీ చందూర్‌లాంటి శాంత స్వభావం, రంగనాయకమ్మలాంటి ఆలోచించే శక్తి అవసరంఅంటాను.

అదో ఎండమావి వేట అయి ఊరుకుంటుంది.

సత్యవతి, పెనుమూరు


జీవితంలో లోటు వచ్చాక బ్రతకడం అనవసరంకదా ?

ఆలోటును పట్టి వుంటుందా ఆలోచన. కొందరికి పంచ భక్ష్య పరమాన్నాలున్నా లోటుగా అనిపిస్తుంది. కొందరికి గంజినీళ్ళె మహాసంతృప్తినియిస్తాయి !



పడుచు కోరిక

పి.వి. ఆర్. శివకుమార్



తలుపులు వేసి, లోపలికి వచ్చిన చిన్నమ్మకేసి చూస్తూ అడిగాడు జనార్దనం.

"వాళ్ళు వెళ్ళారా ?"

"ఆ !" అంది చిన్నమ్మ.

"కారు మలుపు తిరిగిందా ?"

"ఈపాటికి చౌరస్తా గూడా దాటేసి వుంటుంది. ఏం ?"

జవాబు చెప్పకుండా గబుక్కున ఆమె చెయ్యిపట్టి దగ్గరకు లాక్కుని బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు జనార్దనం.

ఊహించని యీ సంఘటనకి విస్తుపోయి, దూరంగా జరుగుతూ బుగ్గ తుడుచుకుంది చిన్నమ్మ.

"ఛీ ! ఏం పనండీ ఇది ?" అంది. సిగ్గుతో ఎర్రబడ్డ ఆ మొఖంచూస్తే సరదా వేసింది జనార్దనానికి.

"ఏమ్మాయ్-తప్పపనా ?"

"చాల్లే-వూరుకోండి." అంది ఆమె — అంతకన్నా ఏమనాలో తెలీక.

"చిన్నీ !"

ఉలిక్కిపడింది చిన్నమ్మ. ఈ పిలుపుతో జనార్దనం ఆమెని చాలా అరుదుగా పిలుస్తాడు-వింతో ఉద్రేకమో, ప్రేమో కలిగినప్పుడే !

అందుకే ఆమె ఉలిక్కిపడింది.

"వంట అయిపోయిందా ?"

"ఆ. అయిపోయింది."

"వీళ్ళు రాత్రి పదకొండు గంటలదాకా రారు కదూ !"

"అంత టైం అవుతుందా ?"

"రవీంద్ర భారతిలో ప్రోగ్రాం అంటే — తప్పకుండా పది దాటుతుంది. ఇంత దూరం వచ్చేసరికి పదకొండవుతుంది."

"ఊఁహూఁ !"

"అందుకే ... నేనోటి చెప్తాను. మారు చెప్పకూడదు నువ్వు."

"ఏమిటదీ?"

సిగ్గుపడ్డట్టు తల దించుకున్నాడు జనార్దనం. అది చూసి నవ్వొచ్చింది చిన్నమ్మకి.

"ఏమిటీ అంతసిగ్గూ ?" అందినవ్వుతూనే.

"ఛీ...నాకు సిగ్గా ?" రోషంగా తల పైకెత్తాడు, "సిగ్గు కాదు గానీ-చాన్నాళ్ళుగా ఓ కోరికుంది చిన్నీ!"

ఇలా మనిద్దరమే ఏకాంతంగా వుండాలని! ఎప్పుడూ ఇంట్లో పెద్దవాళ్ళో, పిల్లలో ఎవరో ఒకళ్ళు — సంతలాగా!... మనిద్దరం మాత్రమే వుండటం ఎంత అరుదైపోయింది!"

ఏదో ఆలోచనలోంచి మాట్లాడుతున్నట్టుగా ధ్వనిస్తున్న అతని కంఠం ఆమెకి విచిత్రంగా వినిపించింది. ఆశ్చర్యంగా అతనికేసి చూస్తోంది.

"...అవును చిన్నీ! యిన్నాళ్ళకి దొరికింది యీ అరుదైన అవకాశం. ఇది ఉపయోగించుకోవాలనే నా కోరిక."

"అంటే?"

"మనిద్దరం—ఇప్పుడు సినిమాకి వెళ్దాం"

"ఆఁ!"

"అవును. మళ్ళీ పదిలోపే వచ్చెయ్యొచ్చు వీళ్ళకి తెలీకుండానే!"

"ఛీ! మనిద్దరమే...సినిమాకా?"

"ఏం - తప్పా?"

మళ్ళీ అదే మాట! తాళి కట్టిన భర్త సినిమాకి రమ్మంటే తప్పెలా అవుతుందీ?

ధర్మపథం —బులుసు వేంకటరమణయ్య.

భగవద్దర్శనం

ఆత్మసంయమనం కలిగి తనస్సమాధినిష్ఠులై 'భగవంతుడు కానరాలేదే?' అని పరితపించేవారికే ఒకప్పుడు భగవద్దర్శనప్రాప్తి కలుగుతుంది. అలా భగవంతుని చూచినవారిలో రామకృష్ణ పరమహంసను తొలుత చెప్పవలసి ఉన్నది.

ఒకప్పుడు ఒక భక్తుడు శ్రీరామకృష్ణులను దర్శించి "స్వామీ! తమరు భగవంతుణ్ణి దర్శిస్తూ ఉంటారట! భగవద్దర్శన భాగ్యం నాకు లభించ చెయ్యండి" అని అడిగాడు.

భగవద్దర్శనమనేది ఇంటిలో స్టాకులో ఉన్న వస్తువును తీసి యితరులకు ఇచ్చేమాదిరి సులభమైనదని అతని అభిప్రాయమో, ఏమో?

దానికి శ్రీపరమహంస చెప్పిన సమాధానం యిది—"భగవంతుని చూడవచ్చును. ఎందుకు చూడలేము? అయితే కేవలం అట్టి కోరిక ఉన్నంతమాత్రాన ఆయన దర్శనం ఇవ్వడు. గట్టి ప్రయత్నం కావాలి. స్థిరబుద్ధితోను, నియమంతోను, సంపూర్ణమైన మనస్సుతోను జపధ్యానాలు చెయ్యాలి. అది సాధ్యం కాకపోతే ఇతరాలోచనలన్నిటినీ విడిచిపెట్టి, సర్వదా భగవన్నామ శ్రవణ, మనన, సంకీర్తనలతో కాలక్షేపం చెయ్యవలెను. ఇలా చేస్తే తప్పక ఆయన దర్శనమిస్తాడు. పెరుగును విసుగు లేకుండా చిలికితేనే గాని మనకు వెన్న లభిస్తుందా? లభించదుగదా!"

"అయ్యో! భగవంతుడు కనబడలేదే!" అనే వ్యాకులమైన మనస్సుతో-తహ తహ తో కర్మలను ఆచరిస్తే తప్పకుండా ఫలం లభిస్తుంది.

దీనికి ఉదాహరణంగా పరమహంస ఒక కథ చెప్పారు. ఒక గ్రామంలో ఒకరి బిడ్డకు చాలా జబ్బు చేసింది. బ్రతుకుతాడనే ఆశ లేదు. ఎందరో వైద్యులు పెదవి విరచారు. చివరికొక వైద్యుడు "ఆశ లేదు కాని, ఒక మందు తయారుచేసి యిస్తే బ్రతికితే బ్రతకవచ్చు. దానిని తయారు చెయ్యడానికి శవం పుర్రెలో స్వాతివాన చినుకులు పడవలెను. ఆ చినుకుల్లో నాగుపాము విషం కక్కవలెను. దానితో మందు తయారుచెయ్యవలెను. ఇది సాధ్యమైన పనిగా తోచదు' అన్నాడు. పిల్లవాని తండ్రి ఎంతో శ్రమపడి పుర్రెను సంపాదించాడు. దైవవశాత్తు స్వాతివాన చినుకులూ అందులో పడ్డాయి. అతడు దైవాన్ని ప్రార్థిస్తూ 'దైవమా! నీ దయవల్ల పుర్రెదొరికి స్వాతిచినుకులు పడ్డాయి. పాము విషం కూడా అనుగ్రహించు' అని ప్రాధేయపడ్డాడు. ఇంతలో ఆ పుర్రెవున్నచోట ఒక కప్ప దుముకు చుండెను. దగ్గర పుట్టలోంచి ఒక నాగుపాము బయటకు వచ్చినది. దాన్ని తప్పించుకొనుటకు కప్ప ఆ పుర్రెమీదనుంచి దాటినది. పాము నోరు తెరచి దానిని పట్టుకొనుటకు పుర్రెను దాటునప్పుడు నోటిలోని విషం కొంచెం ఆ పుర్రెలో పడింది. పిల్లవాని తండ్రి ఆనందానికి మేరలేదు. దానిని తీసుకొని పోయి మందు తయారుచేయించి పొయ్యగా బాలుడికి అపాయం తప్పింది. క్రమంగా కోలుకొన్నాడు. అతని తహతహపాటుతోడి ప్రయత్నానికి దైవం కరుణచూపి తోడుపడ్డాడు. అలాగే సరియైన ప్రయత్నం వుంటే దేవునికి కరుణ కలుగుతుంది. కనబడమంటే కనబడతాడు కూడా.

కానీ తమ పరిస్థితి?? అయినా ఇదేం కోరిక?

"ఏం, మాట్లాడవు? వారానికో రోజు పిల్లల్ని కూడా వదిలేసి రాజు వాడి భార్యతో వెళ్ళట్లేదూ?"

ఇంత చిన్న కోరిక తీర్చుకోవటంలో తప్పేమిటి? ఒకళ్ళకి సిగ్గు పడాల్సిన పనేముంది?"

"ఏమీ లేకపోతే-వాళ్ళు వచ్చేలోగా తిరిగి వచ్చెయ్యాలనీ, వాళ్ళకి తెలియ కూడదనీ —

పడుచు కోరిక

విందుకు అనుకుంటున్నారు?"

ఎదురు ప్రశ్న వేసింది చిన్నమ్మ.

రెండు నిముషాలు ఆలోచించి అన్నాడు,

"...ఏమిటో, రాజుకి తెలిసేలా వెళ్ళటం నా కిష్టముండదు."

"అందుకే..."

"ఏమి టందుకే? ఇప్పుడు వాడికి తెలియదుగా!"

"అది నిజమే! కానీ..."

"ఏం ఫర్వేదోయ్. ప్లీజ్.."

భర్త అలా బ్రతిమలాడు తుంటే ఏం అనాలో అర్థంకాలేదు.

"త్వరగా వచ్చెయగలమా?"

"నీకెందుకూ— ఆ బాధ్యత నాది. కమాన్ టాయిలెట్ పూర్తికానీ మరి!" బుగ్గ మీద చిటికివేస్తూ భర్త అన్నమాటలకి సిగ్గుపడి, నవ్వి లోపలికి నడిచింది చిన్నమ్మ.

ఒకరకమైన ఉద్వేగ మన స్థితిలోనే ఇద్దరూ తయారయి, బయట పడ్డారు. పనివాణ్ణి పిలిచి, 'మేం పదిగంటల లోపే వచ్చేస్తాం. యిల్లు జాగర్త' అనిచెప్పాడు జనార్దనం.

"నడిచే వెళ్ళామా?" అడిగింది చిన్నమ్మ.

"అవును. యీ దగ్గరి థియేటర్ కే!"

"ఏం సినిమా?"

పేరు చెప్పాడు జనార్దనం. ఆశ్చర్యపడింది చిన్నమ్మ.

"ఇంగ్లీషు సినిమాకా!"

"అవును. ఏం— అర్థం కాదనా?...." దగ్గరగా మొహం పెట్టి అన్నాడు "...భాష అర్థం కాకపోయినా, అర్థం అయే రసవత్తర దృశ్యాలు చాలా వుంటాయిలే!"

'ఛీ..' అంటూ రెండడుగులు దూరం జరిగింది చిన్నమ్మ. నడుస్తున్నంత సేపూ ఏదో చెప్తూనే వున్నాడు జనార్దనం. వింటున్నట్టే 'ఊఁ' కొడుతోంది చిన్నమ్మ కానీ, ఆమె ఏమీ వినటం లేదు. చుట్టు పక్కల జంటల్నే పరికిస్తోంది శ్రద్ధగా. వాళ్ళని చూస్తుంటే, తమని వాళ్ళతో పోల్చుకుంటే ఏదో నిస్పృహ—ఏదో వెలితి- అంతలోనే ఏదో సంతోషం— ఏదో అనంతమైన తృప్తి!

అన్యమనస్కంగానే నడుస్తోంది. థియేటర్ సమీపించారు లోపలికి నడిచారు. కౌంటర్ దగ్గరకు పోబోతుండగా, "హలో! నమస్కారం సార్" అన్నమాట వినిపించి, ఉలిక్కిపడిచూశాడు జనార్దనం. థియేటర్ మేనేజర్ కనిపించాడు.

"ఏమిటిసార్—సినిమాకి వచ్చారా?"

'వెధవ ప్రశ్న' అనుకున్నాడు. అతను నవ్వుతూ దగ్గరకు వచ్చాడు. 'చిన్నమ్మగారు కూడా వచ్చారే! నమస్కారమమ్మా" అన్నాడు. ఆమె తడబడింది.

"రాజుగారు... ఎవ్వరూ రాలేదా?... ఓహో...యివాళ రవీంద్ర భారతిలో ప్రోగ్రాంకి ఆయన చీఫ్ గెస్ట్ కదూ!" అన్నాడతను.

"మీకు తెలుసేమిటి?" అన్నాడు జనార్దనం కాస్త గర్వంగా— "వాళ్లా గెస్ట్‌గా పిల్చారని?"

"భలేవారే! తెలీదు మరీ! నాకూ ఇన్విటేషనొచ్చింది సరే పదండి— బాల్కనీలో కూర్చుందుగానిరి!" అన్నాడు.

అతడలా కనబడటం సుతరామూ నచ్చ లేదు జనార్దనంకి. ఇంతసేపూ- ఇందరిలో వున్నా లాము వంటరిగానే వున్నారు. తెలిసిన వాడు కనబడి ఆ ఆనందం దూరం చేశాడు.

"ఫర్వాలేదు. నేను టికెట్లు కొంటాను"

"ఇంకా నయం. పదండి... పదండి" మరో మాటకి అవకాశ మివ్వకుండా ముందుకి దారితీశాడు అతను. వెనకే నడిచారు విధిలేక వాళ్లిద్దరూ. థియేటర్లో కూర్చో పెట్టి, అతను వెళ్లిపోయాడు.

సినిమా మొదలయింది. నెమ్మదిగా చిన్నమ్మ భుజంమీద చెయ్యి వేశాడు జనార్దనం ఆ చేష్టకి పులకరించినట్లయింది చిన్నమ్మ. తన తలని అతడి పక్కకి వాల్చింగి

"హీరోయిన్ బాగుందోయ్" అన్నాడు జనార్దనం, చిన్నమ్మ తల దగ్గరగా నోరు పెట్టి.

"ఊఁ.. హీరోయిన్ అందాలూ తెలుస్తున్నాయే అయ్యగారికి"

"అహాఁ.. నీకన్న అందంగా లేదులే."

"చాల్లెండి! చూడనిస్తారా సినిమా?"

"పోదూ— వెధవ సినిమాకోసం వచ్చామూ ఏమిటీ?"

"ఊరుకోండీ!"

"ఊరుకోవటానికేనా వచ్చిందీ?"

"ఛీ.. ఎవరైనా చూస్తారు. ఏమిటిదీ?"

"తప్పేముందీ? భార్యా భర్తలమేగా—"

"బావుంది"— అంటూ కుర్చీకి అటు చివరగా జరిగి కూర్చుంది చిన్నమ్మ.

సినిమా పూర్తయేలోగా ఎన్నిసార్లు అలా జరిగిందో యిద్దరూ లెక్క పెట్టలేదు.

రష్‌లోంచి నెమ్మదిగా బయట పడ్డారిద్దరూ.

తొలిరేయి వధువు తెలిచీరెలా మెరుస్తోంది పాలవెన్నెల! ఆ చీరె జలతారులా జాలువారుతున్నాయి చంద్రుడి కిరణాలు!

"ఆహా! ఎంత బావుందీ!" అన్నాడు జనార్దనం.

ముసి, ముసిగా నవ్వింది చిన్నమ్మ.

ఇల్లు సమీపిస్తుండగా యిద్దరిలోనూ ఆ మైకం దిగిపోయినట్లయింది.

"వాళ్లు వచ్చేసి వుండరుగా!" జేలగా అందామె.

"అప్పుడే రార్లే!" అన్నాడు అతను.

కాంపౌండ్‌లోకి రాగానే యిద్దరి గుండెలూ ఒక్కసారిగా ఆగిపోయాయి. వరండాలోనే సోఫాలో కూర్చుని ఏదో బుక్ తిరగేస్తున్నాడు రాజా!

జనార్దనాన్నీ, చిన్నమ్మనీ చూస్తూనే సోఫాలోంచి లేచాడు.

"ఏంత సేపయిందీ వచ్చి?" తడబాటుగా అడిగాడు జనార్దనం.

"ఓ అరగంటయింది. త్వరగానే అయిపోయింది మీటింగ్. కల్చరల్ ప్రోగ్రాంకి ఆగలేదు నేను"—

"మేము...మేమలా ... మన శాస్త్రిగారింటికి వెళ్లామనీ...ఆయన లేడు..."

"నాకు రవీంద్ర భారతిలో సినిమా థియేటర్ మేనేజర్ కన్పించాడు నాన్నగారూ!" అన్నాడు ముసిముసిగా నవ్వుతూ రాజా.

వారఫలం

21-1-1977 శుక్రవారం మొదలు
27-1-1977 గురువారం వరకు

మేషం :– ప్రయాణాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందగలదు. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో చికాకులుఏర్పడ తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుం టాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానా నికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృషభం: – ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహా రాలు లాభిస్తాయి. వారం ఆఖరులో వ్యతిరేక పరి స్థితి ఏర్పడగలదు. స్త్రీలకు— దైవ కార్యాలు నెరవేరుతాయి. అధిక వ్యయం జరుగుతుంది.

మిథునం: – నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. సిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాటి వారిలో గౌరవం లభిస్తుంది.

కర్కాటకం :– మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. చికాకులకు గురి కాగలరు. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాలలో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతోషకర మైన వార్తలను వింటారు.

సింహం :– భాగస్వాములతో కలసి చేసే వ్యాపా రాలు బాగుంటాయి. సాటి వారిలో గౌరవం లభి స్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షే పాలో పాల్గొంటారు.

కన్య :– మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వక్తులను కలుసుకొంటారు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొం టారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటం, కాలు వస్తాయి. స్త్రీలకు— కుటుంబ వ్యహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

తుల :– వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి ప్రయాణాలు బాగుంటాయి. అనవసరమైన సం దేహాలు కలుగుతాయి. వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అంద గలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృశ్చికం :– మీ మంచితనమే మీకు ఇబ్బం దిని కలిగిస్తుంది. పుణ్య కార్యాలు చేస్తారు. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :– వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉద్యో గంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

మకరం :– నూతన వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

కుంభం :– వ్యాపారంలో ఆదాయం పెరుగు తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. రావల్సిన డబ్బు అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహా రాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుం టుంది. అనుకూలమైన సమాచారం అందగలదు.

మీనం :– వృత్తిలో ఎవరిని విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది. వారం మధ్యలో మీకార్యక్రమాలు బాగుం టాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

— మహేష్

రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్......

ఒప్పుగా ఆడవాళ్ళు ప్రదర్శిస్తున్నారు
గడుసు స్తనాలు
మరి వలలో పడుతున్నాయేం—
గండు మీనులు?
వర్తమాన ధూర్త పురాణాలు
విందులేం వీనులకు?
సాహితీ రంగం జనరంజని
పాడుతోందేం దీనులకు?

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం·
శక్తినిచ్చే 'యింధనాన్ని' సేవించండి.



బూస్ట్
మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతి రోజూ ఉత్సాహంగా ప్రారంభించడంకోసం మీకు కూడా, రైలు మాదిరిగా, యింధనం కావాలి. శక్తినిచ్చే యింధనం మిమ్మల్ని రోజల్లా చురుకుగా వుంచి చకచకా పనులు చేసుకునేటట్లు చేస్తుంది. అందుచేతనే ప్రతి ఉదయం మీకు బూస్ట్ కావాలి. ముఖ్యంగా పనిలోనూ, ఆటల్లోనూ అదనపు శక్తిని వినియోగించే మీ పిల్లలకి కావాలి. వారికి బూస్ట్ యివ్వండి. ఇది కొత్త మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసినది. బూస్ట్‌ని పూర్తి మీగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారు చేసారు. ఇందులో సహజమైన విటమిన్లు, ఖనిజాలు వున్నాయి.

> బూస్ట్‌లో, యిటువంటి మరే యితర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పాలు వున్నాయి. బూస్ట్‌లో మరింత ఎక్కువగా పాలు వున్నాయంటే, మీ పిల్లలు పెరగడానికి మరింతగా పోషణ పదార్థాలు, మరింతగా మాంసకృత్తులూ లభిస్తాయన్నమాట. బూస్ట్‌లో ఎక్కువగా పాలు వుండటంవల్ల ఎక్కువగా మీగడగా వుంటుంది. మీకు ఆ రుచి తెలుస్తుంది.

అంతేకాదు, బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా ఎంతో యిష్టపడే మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన వున్నాయి. మీ రోజుని ప్రారంభించేందుకు యిది ఉచితమైన మార్గం — ప్రతి రోజూ

రెండు సైజులలో లభిస్తుంది

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

B 4133-Tel.

సీరియల్

మగదిక్కు

పైడిపాటి. సుబ్బరామశాస్త్రి

8

(గత సంచిక తరువాయి)

సురేఖ యింటికి వెళ్లేటప్పటికి ప్రొద్దుపోయింది.

విజయవాడలో కాపురం వుంటూవున్న, అన్న రాజయ్య, చెల్లెలింకా యింటికి రాలేదేమని కస్సు బుస్సు మంటున్నాడు. "ఏదో తప్పనిసరి పని వుండివుంటుంది. లేకపోతే ఆలస్యంచేసే మనిషి కాదురా!" అని తండ్రి సర్ది చెబుతూవుండగా, సురేఖ యింట్లో అడుగు పెట్టింది. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

"స్కూలు వదలి ఎంతసేపయిందే రేఖా! ఇంతసేపటిదాకా ఏమి చేస్తున్నట్లు!"

రాజయ్య కంఠంలో దండిస్తున్నట్లు సురేఖకు ద్యోతకమయింది.

"సరోజిని అనే ఒక టీచరు నాకు స్నేహితురాలు. ఆమె తన యింటికి రమ్మని ఆహ్వానించింది. కాఫీ త్రాగి ఏవో మాటలు మాట్లాడుతూ కూర్చున్నాం. అందుచేత ఆలస్యమయింది, అన్నయ్యా!"

"ఇంకేం, మీ ప్రశ్నకు సమాధానం వచ్చింది." అన్నది రాజయ్య భార్య గంగమ్మ.

"సురేఖా! ప్రశ్నకు సమాధానం చెప్పడం అంత కష్టమయిన పని కాదు. ఎవరయినా చెబుతారు! నప్పేటట్లుగాకూడా చెప్పవచ్చు. కాని ఇంటికి యజమాని అంటూ ఒక డున్నప్పుడు, ముందు చెప్పి వెళ్ళడం న్యాయంకదా!" అన్నాడు రాజయ్య.

"నువ్వు చెప్పింది నిజమే, అన్నా! ఆమె తగినంత ముందుగా నాకు చెప్పివుంటే, నేనూ ముందుగా నీకు తెలియపలచి వుండేదాన్ని. కాని స్కూలు నుండి వస్తూవుంటే, దారిలోనే వున్న వాళ్ళ యింటికి రమ్మని పిలిస్తే, నేను అడుగు లోపల పెట్టనని అనలేకపోయాను. అందుచేత ముందుగా నీకు చెప్పలేకపోయాను."

"రెండవప్రశ్నకు కూడా సమాధానం వచ్చింది" అన్నది గంగమ్మ.

రాజయ్యకు కోపం రెచ్చింది.

అయితే ఆ కోపం, సమాధానం చెప్పినందుకు చెల్లెలిమీదనో లేక సమాధానం వచ్చిందని అంటున్న భార్యమీదనో తెలియదు. నిజానికి ప్రశ్న వేసింది, సమాధానాన్ని అపేక్షించి. సమాధానం వస్తే కోపం రావలసిన పనిలేదు. కాని వచ్చింది. ఏమీ తోచక, రాజయ్య, అక్కడినుండి అప్పటికి లేచిపోయాడు.

సురేఖకు తన వదినె ప్రవర్తించిన తీరు నచ్చలేదు. తనకూ అన్నకూ విభేదం కల్గించే ధోరణిలో గంగమ్మ మాట్లాడినదని అనుకుంది.

వెంటనే అక్కడి నుండి లేచి స్నానాల గదిలోకి వెళ్లింది. స్నానం చేస్తున్నంతసేపూ ఆలోచిస్తూనే వుంది.

"నా అక్కలూ, చెల్లెళ్ళూ, దూరాన ఎవరి కాపురాలు వారు చేస్తున్నారు. నా అమ్మ కన్న సంతానంలో వెక్కిరించినట్లుగా, బొమ్మరాయల్లే వున్నది నేనే. అమ్మ పోయింది. నాన్న వున్నాడు. వృద్ధుడు. విజయవాడలో ఇల్లు సంపాదించాడు. ఆ యిల్లు తన అనంతరం రాజయ్యకు చెందాలనే ఆయన సంకల్పం. నాన్న పెద్దగా వున్నా, వాస్తవానికి కుటుంబ యజమాని రాజయ్యే! కనుక నేను రాజయ్య ఇంట్లోనే వుంటున్నట్లు లెక్క! రాజయ్యే తండ్రిని పోషిస్తున్నాడు. కొద్దిపాటి ఉద్యోగం చేసుకుంటున్నాడు.

ఇవాళ నా విషయంలో దండిస్తున్నట్లు మాట్లాడాడు. అతడు చెప్పినట్లు అతడు కుటుంబపు యజమాని. అతనికి ఆ హక్కు, బాధ్యత వుంది. నేను భర్తకు దూరంగావున్న కారణంచేత ఎవరిమీదనో ఒకరిమీద ఆధారపడక తప్పదు. ఆడదానికి మగదిక్కు అనేది అవసరం.

అల్లాంటిదేమీ అక్కరలేదు, మేము స్వతంత్రంగా బ్రదుకగలం అని స్వతంత్రంగా ఆలోచనలు చేసేవారు దేశంలో చెదురుగా లేకపోలేదు. ఒడ్డున కూర్చొని ఎన్ని కబుర్లయినా చెప్పవచ్చును కాని, దిగితేకాని లోతు తెలియదు. మగవాడి ఆశ్రయం లేనిది ఆడది బ్రదుకడం సాధ్యంకాదు. ఆ మగవాడు ఏ మగవాడు అనే విషయంలో తేడా వుంటే వుండవచ్చు. కాని మగవాడిమీద ఆధారపడక ఆడదానికి తీరదు. అందుచేత అనేకమంది మగవాళ్ల మీద, అందులో పరాయి మగవాళ్ళమీద, కొంతకాలం ఒకరిమీద, మరికొంతకాలం ఒకరిమీదా, ఆధార

> **జరిగిన కథ-:2** కొడుకు సూర్యానికి సరోజినిని యిచ్చి పెళ్లి చేయమని అన్న శేషయ్యని అడుగుతుంది చింపమ్మ. ఆస్తి, చదువు లేని సూర్యానికి సరోజినిని యివ్వటానికి ఒప్పుకోడు శేషయ్య. ఉన్న ఆస్తి సరోజిని చదువుకి కరిగిపోగా గత్యంతరం లేక హైస్కూల్లో టీచరుగా చేర్పిస్తాడు శేషయ్య. సూర్యం మంచి పురోహితుడుగా పేరు సంపాదించుకుంటాడు. ప్రయివేటుగా ఎం. ఎ. పూర్తి చేస్తుంది సరోజిని. తను తన భర్తకు ఎలా దూరమయ్యిందీ సరోజినికి చెప్తుంది తోటి టీచరు సురేఖ.

పడుతూ, నేనెవ్వరిమీదనూ ఆధారపడడంలేదు, స్వతంత్రంగానే బ్రదుకుతున్నాను - అని ఆత్మవంచన చేసుకోవడంకంటె, స్పష్టంగా పుట్టింటివారి పైననో, అత్తింటివారి పైననో, ఆడది ఆధారపడడం, తనకూ సంఘానికీ శ్రేయస్సు. పుట్టింటి వారిలో, తండ్రి, అన్న, తమ్ముడూ, వారి పిల్లలూ, అత్తింటి వారిలో అయితే, మామ, బావ గారు, మరుదులూ, వారి పిల్లలూ సాధారణంగా భర్తకు దూరమైన, లేక, భర్తృ విరహితయైన స్త్రీకి ఆశ్రయం ఇస్తూ ఉంటారు. నా విషయంలో మగదిక్కు, తండ్రి వృద్ధుడైనాడు కనుక రాజయ్యే. అదిలేనిదే జీవించడం కష్టం. బస్తీలో మరీ కష్టం. ఏదో ఒక గొడుగు నీడను ఉండాలి. ఆ గొడుగు ఉన్న న్నాళ్లూ ఆడదానికి భద్రతా, చిత్తశాంతి, ఉంటాయి. కనుక వదినె మాటలకు లోబడి నన్ను దురుసుగా, అన్న ఏమయినా అన్నా, నేను తొందరపడకూడదు."

వెంటనే సురేఖకు సరోజిని జ్ఞాపకం వచ్చింది "పెండ్లి అయిన నేను ఈ రీతిలో ఉండగా, సరోజ నికి అసలు పెండ్లే కాలేదు పాపం! తల్లిలేదు. అన్న దమ్ములు లేరు. వృద్ధుడైన తండ్రి హరీ! అంటే ఆమెగతి ఏమిటి?" ఈ ఆలోచన వచ్చేటప్పటికి సురేఖ కంటిలో నీరు తిరిగింది. "ఛీ! అల్లా జరగ కూడదు. సరోజిని పితృవిహీన కాకూడదు." అని తిరిగి అనుకుంది. రేపు తాను పితృవిహీన అయితే తన గతి ఏమిటి? అనే ఆలోచన వచ్చింది.

గజగజ వణకి పోయింది. ప్రాణికి తిండి అవసరమే. ఉద్యోగం అంటూ ఒకటి ఉన్నది కనుక ఆర్థికంగా తాను ఇంకొకరికి బరువుకాదు. ఉద్యోగాన్ని ఈ పరిస్థితిలో వదలరాదు. వదలితే అన్నం పెట్టేవాళ్లు ఉండరు — ఈ కాలంలో. ఎంత తిన డానికి తిండి ఉన్నా, ఆడదానికి రక్షణ అవసరమనే విషయం సంఘం ఎప్పుడో గుర్తించింది. ఎంత స్వతంత్రంగా ఉన్నామని అనుకున్నా, ఆడదానికి మనం అనుకునే స్వాతంత్ర్యం లాంటిది ఎప్పుడూ ఉన్నట్లు కన్పించదు. చిన్నతనంలో తండ్రీ, యవ్వనంలో భర్తా, వార్ధక్యంలో కొడుకులూ రక్షణ ఇస్తూనే ఉన్నారు. ఆ రక్షణ పరిధిలో ఆమెకు స్వాతంత్ర్యం ఉన్నదీ అనుకుంటే పేచీలేదు.

ఆ మధ్య ఎవరో చెప్పిన ఉపన్యాసం సురేఖకు జ్ఞప్తికి వచ్చింది. సమష్టి కుటుంబ వ్యవస్థ, మండువా ఇళ్ళూ, మగవాళ్ల పొలం మీద పనులూ, ఆడవాళ్లు ఇంటో పనులూ కలిసిచేసుకోవడం, అందులో ఉన్న పొదుపరితనం, సహకారం, ఇవన్నీ కళ్లముందు మెరసినై. అయితే తాను దానికి అత్తింటి తరఫున నోచుకోలేదు. తన భర్త ఒక్కడే తన అత్తగారికి కొడుకు. పుట్టింటి కుటుంబంలో ఎవరికి వారు మగపిల్లలు ఉద్యోగాలకు వెళ్లిపోయారు. తాను అన్న దగ్గర వుంటోంది. వదినె సరిగా తన యందున్నట్లు కనబడడంలేదు. తన [illegible]తి ఏమవుతుందో!

సురేఖ భోజనం చేస్తోంది.

"ఇక ముందు — సురేఖా! ఇల్లా యింటికి ఆలస్యంగా రావడానికి వీలులేదు. నువ్వు చెప్పింది న్యాయమయిన కారణమే కావచ్చు. కాని నేను యీ ఇంటి బాధ్యత వహించినప్పుడు, నా ఇంట్లో నువ్వు వున్నావు కనుక, నువ్వు యింటికి ఆలస్యంగా

వస్తే, నేను సహించను. నువ్వు ఎక్కడకు వెళ్లదలచినా, మాతో కలిసి వెళ్లాలి, లేదా, మాతో చెప్పి మరీ వెళ్లాలి'' అన్నాడు రాజయ్య.

''అల్లాగేలే అన్నయ్యా!'' అన్నది సురేఖ కలుపుకోలు గొంతుకతో.

''అన్న మాటలు కఠినంగా వున్నా, చెప్పిన విషయంలో తేడా ఏమీ కన్పించడంలేదు. ఆడదాని విషయంలో ఏ యింటి పెద్ద అయినా, అల్లాంటి శ్రద్ధ తీసుకోవడం సహజం. తాను మరీ చిన్నపిల్ల కాకపోవచ్చు. ఉద్యోగిని కావచ్చు. అయినా ఆడదన్న సంగతి స్పష్టం. అందులో భర్తకు దూరమయిన ఆడది. భర్త తోడునీడకు నోచుకోని ఆడది. తోబుట్టువువాడు నీడనిచ్చిన ఆడది. అందుచేత అవిధంగా చెప్పే హక్కు అన్న కున్నది. బాధ్యత వున్నది. తన అన్నకంటె తాను చిన్నదేకదా!'' అని సురేఖ అనుకుంటూవుండగా తండ్రి జోక్యం కల్గించుకున్నాడు.

''అబ్బాయ్! నువ్వు చెప్పిందంతా బాగానే వుంది. కాని ఇన్నేళ్లకు సురేఖ యీ ఒక్కరోజునే కదా ఆలస్యంగా వచ్చింది! దీనికి కొంప మునిగి పోయినంత ఆర్భాటం చేస్తున్నావు! యిదేమీ బాగుండలేదు.''

''నాన్నా! నామాటలు నీకు బాగుండవు! కాని నేనేమీ నిందా వాక్యాలు పలుకలేదే! జవాబు దారీతో వ్యవహరించవలసినవాడను కనుక, నాసోదరి, ఇంటికి రాకపోతే 'హజ' కనుక్కున్నాను.

నాకీ అదనపు బాధ్యత వచ్చింది నీవల్లనేకదా నాన్నా! నీకు ఇంగ్లీషు చదువుమీద మోజు వుంటే అల్లాంటి సంబంధం చూడకుండా, ఆస్తిని చూసి పిల్లనిచ్చి, తెలుగువాడిని ఇంగ్లీషువాడిగా అల్లుణ్ణి మార్చడానికి ఎందుకు ప్రయత్నం చేశావు?

ఆయన చదువు ఆయన యిష్టం. పిల్లనిచ్చిన వాడవు, నీ అధికారం ఆయన మీద చూపాలని ఏల ప్రయత్నం చేశావు? మాకు లోక జ్ఞానం అట్టే లేని రోజుల్లో, బావమీద, మాకు తేలిక అభిప్రాయం ఎందుకు కలుగచేశావు? మేము పిలక కత్తిరిస్తే, మమ్మల్ని మందలించడం పోయి, నీ వెందుకానందించావు? చేయిస్తున్నావుగా పిల్లను ఉద్యోగాన్ని! ఉద్యోగం వల్ల అన్నం వస్తుంది కాని సంసార సుఖం వస్తుందా? కూతురిని కాపురానికి పంపని వాడవు నన్ను మందలిస్తున్నావా?'' అన్నాడు రాజయ్య.

''రాజయ్యా! పరిస్థితి తారుమారయి, పట్టుదలలు పెరిగి దాని బ్రతుకు అలా బండలయింది! మీ బావ ఆ విధంగా చేస్తే లొంగివస్తాడని తప్పు అంచనా వేశాను. ఫలితం అనుభవిస్తున్నాను. దాని కాపురం నామూలంగానే బలి అయిపోయింది. చచ్చిన పామును చంపడం దేనికి?!''

సురేఖ ఆశ్చర్యపడింది. తన తండ్రి, తన తప్పును ఒప్పుకోగా తాను వినడం ఇదే ప్రథమం. ప్రయోజనం ఇప్పుడేమీ లేకపోయినా తండ్రిలో పశ్చాత్తాపం కలిగిందనుకుంది. తన అన్నకు కూడా పిలక కత్తిరించడం తప్పని తెలిసింది. సరోజిని పిలిస్తే తాను వెడితే, అయిన రభసవల్ల ఈ రెండు విషయాలు తేలినవి కనుక ఇది కూడా మేలే అనుకుంది సురేఖ.

''నాన్నా!'' అన్నాడు రాజయ్య.

''మన సురేఖ క్రొత్తలో జీతం అంతానాకే ఇచ్చేసేది. తర్వాత నీ సలహా మీద నాకు తన ఖర్చు అని చెప్పకపోయినా దానికే అనుకో—నెలకు వంద రూపాయలిస్తోంది. మిగతాది బాంకులో వేసుకుంటోంది. నాన్నా! సురేఖ సొమ్ము పెరుగుతోంది. దానితోపాటు నీ కోడలు కోపం కూడా పెరుగుతోంది'' అని నవ్వాడు రాజయ్య.

ఆ సమయంలో గంగమ్మ సురేఖకు చారు వడ్డిస్తూ, ఉలికిపడి గరిట విస్తట్లో వదలివేసింది. మామ తీక్షణంగా చూశాడు. సురేఖ నివ్వెరబోయింది. తన అన్న, వదినెను, తాను ఎంత కుండబ్రద్దలు కొట్టేటట్లు మాట్లాడే మనిషి అయినా, అల్లా బయటి పెట్టేస్తాడని సురేఖ ఊహించలేదు.

''ఈ యింట్లో అందరూ ఒక్కటే. నే నొక్కతెనే పరాయిదాన్ని'' అని బిగ్గరగా ఏడ్చింది గంగమ్మ.

''అన్నయ్యా! నువ్వు లేనిపోనివి కల్పిస్తున్నావు—వేళాకోళానికి. వదినె అల్లాంటిదికాదు'' అన్నది సురేఖ,

''అమ్మా! సురేఖా! నువ్వు మర్యాదకోసం అల్లా అంటావుకాని, వదినె సంగతి గ్రహింపలేనంత అమాయకురాలవు నీవు కాదు. నిజంగా తెల్లనివన్నీ పాలూ, నల్లనివన్నీ నీళ్లు, అని అనుకునేదానవె అయితే, వదినె సంగతి తెలియడానికి నీకు అట్టేకాలం పట్టదు'' అన్నాడు రాజయ్య.



9

ఆ రాత్రి సురేఖకు నిద్ర బాగా పట్టలేదు. చాలాసేపు వఱకూ పట్టలేదు. ఏదో మాగన్ను రావడం, మళ్ళీ మెళకువరావడం, జరుగుతోంది. మెలకువ వచ్చినప్పుడల్లా ఏవో ఆలోచనలు వస్తున్నై. వదినె ప్రవర్తన సరిగా లేదని అంతకు ముందే అనుకొనిన తాను, వదినె అల్లాంటిదికాదని వెంటనే యెల్లా అనగలిగినది? యెల్లా అనగలిగిందో తనకే తెలియలేదు. ఆశ్చర్యం కలిగింది. ఆలోచించింది.

తన గుట్టును భర్త బయటపెట్టడంచేత గంగమ్మ ఏడుస్తూవుంటే, ఆమెమీద తనకు తెలియకుండానే, జాలి కలిగి, ఆవిధంగా సర్ది వుండవచ్చు. ఇదే ప్రధానమైనది. అయితే అప్రధానంగా దీనివల్ల ఒక ఫలితంకూడా వున్నది. "అన్న చెప్పినది నిజమయినా ఇకముందు నీవు సరిగా వుంటే నేనేమీ నీ సంగతి మనసులో పెట్టుకోనులే" అని వదినెకు తెలియచెప్పడంకూడా అర్థం చేసుకోవచ్చు. ఇది ఉద్దేశించింది మాత్రం కాదు

ఎంత చేతకానివాడయినా, తన భార్య యిల్లాంటి ఊహలు కలదని తన తండ్రి ఎదుటా, చెల్లెలి ఎదుటా, చెప్పుకుంటాడా? అనేది ఒక ప్రశ్న. ఇది వదినె అభిప్రాయమని ఎందుకు చెప్పాడు? అది తన అభిప్రాయంకూడా కనుక. తాను బయటపడకుండా, వదినెను బయట పెట్టాడు. అంటే, మంచితనంతోపాటు, స్పష్టతతోపాటు, కొంత లౌక్యంపాలుకూడా అన్నలో వున్నదనే అనుకోవాలి. తనకా అభిప్రాయం లేకపోతే భార్యను చాటుగా మందలించేవాడే. ఈ ఊహే కనుక నిజమయితే--క్రొత్త సమస్య వచ్చిపడినట్లు లెక్క! తండ్రి బ్రదికివుండగానే యిట్టి ప్రసంగం చేసినవాడు, తండ్రి అనంతరం ఊరుకోడు. రాజయ్య ఆర్థికంగా సుష్టు అయిన మనిషి కాదు. కాకపోతేమాత్రం, యీ విధానాన్ని అవలంబించడం ఏమీ న్యాయంగా లేదు. తానే సూటిగా మొత్తం జీతం చేతిలో పోయమని, అడుగవచ్చునే! తండ్రి బ్రతికివుండగా అల్లా అడిగే ధైర్యం లేదన్నమాట. ఎంత చెడ్డా యింకా యింటిమీద అధికారం తండ్రికి కొంత లేకపోలేదు. ఏదయినా ఒక గదిపెట్టు శాశ్వతంగా తనకు వ్రాసేస్తానంటే, రాజయ్య చిక్కులో పడతాడు. ఇంతకీ ఆలస్యంగా తాను వచ్చినందుకు మందలించడం అనేది ఒక నిమిత్తమేకాని, అసలు వ్యవహారం వేరు. అయితే అన్నా వదినె గూడుపుఠాణి చేసివుంటారన్నమాట! అయితే వదినెకు అంత ఏడుపు యెల్లా వచ్చింది? ఆ ఏడుపు దొంగ ఏడుపేమో! నాభిదగ్గర నుండి వచ్చినదికాక పైపైన వచ్చిందేమో! పైగా రాత్రిపూట! గమనించడానికి అంత వీలుగాలేదు. అయినా ఆడవాళ్లు పిలిచినప్పుడల్లా పలుకమని శోకదేవతను వరం కోరుకొని వుంటారు!

ఈవిధంగా మూత కన్నులతో, ఆలోచనలు సాగుతూవుండగా సురేఖ చేయిమీద మరొక చేయి పడింది. ఝల్లిపడి లేచి కూర్చుంది. చూస్తే, తండ్రి!

"అమ్మా! నేను చెప్పేది వేదంలో ముక్కలు. బాగా జ్ఞాపకం వుంచుకో. నేను జీవితాన్ని బాగా కాచి వడబోసినవాణ్ణి. నేను పొరబడింగల్లా నీ భర్త విషయంలోనే. నే నొకందుకు చేస్తే, అది మరొక విధంగా పరిణమించింది.

నేను చచ్చినా, బ్రతికినా, ఒక మాట చెబుతున్నాను. నేను తప్ప నీకు చెప్పేవారెవరూలేరు.

నీ భర్త నిన్ను ఏలుకుంటాడన్నది కలలోని మాట. ఆతడు వేరే మనిషిని వివాహం చేసుకున్నాడు.



"ఏమిటో! బాబుగారూ! మీకు రెండేళ్ళకోసారి కావి కొత్త సంవత్సరం గ్రీటింగ్స్ చెప్పే ఖర్మ యిస్తున్నారు కాదు?!..."

మాగదిక్కు

కాని జీవితంలో ఒకప్పుడు అనుకోని సంఘటనలు జరిగి, అతడు ఏలుకుంటానని అంటే మాత్రం నీవు ఉద్యోగం వదలి అయినాసరే— వెళ్లిపో!

ఆడకూతురివి పాపం! మగవాడల్లే చెమటోడ్చి డబ్బు సంపాదిస్తున్నావు సుఖపడే రోజులలో సుఖపడకుండా. డబ్బు లేనిది యీకాలంలో ఎవ్వరూ చూడరు. మగవాళ్ళనే చూడరు. రేపు కాలు నొచ్చినా, చేయి నొచ్చినా, నిన్ను చూసేవారెవరూ లేరు. వయసు కాలంలో గడచినట్లుగా, జీవితం, ముసలితనపు రోజుల్లో గడవదు. అందుచేత మనవాళ్లే కదా — అని పిచ్చిప్రేమ పెట్టుకొని చేతిలో డబ్బులు వదులుకోరాదు. నిన్ను ఉబ్బేస్తారు. లేదా సాధిస్తారు. ఇవన్నీ నేను చచ్చిన మరురోజు నుండే ప్రారంభమవుతై. ఒకానొక దశలో నీకు చిరాకు కలిగేటట్లు ప్రవర్తిస్తారు. ఒకానొక ఉద్రేకంలో, నీ సొమ్మంతా వాళ్ల ముఖాన కొట్టివేయాలని అనిపిస్తుంది. ఆడవాళ్లస్వభావంగా ఉద్రేకం కలవారు. నీ సొమ్ము పోయిన తర్వాత నీకు రేజా కూడా పెట్టేవాళ్లుండరు. డబ్బులేనివాడు దుబ్బుకు కూడా కొరగాడు. డబ్బు పోగొట్టుకుని, నావల్ల అప్పుడల్లా అయిపోయానని ఏడిస్తే ప్రయోజనంలేదు. నీ బాధ చూడడానికి మీ అమ్మ ఇప్పుడెల్లాలేదో రేపూ నేను ఉండను.

ఈరాత్రి భోజనాల ముందు నీ అన్న నీ వదినెవన్న మాటలు కేవలం నీ వదినెవని మాత్రం అనుకోకు గతిలేక పంచను చేరిన వెధవ ఆడపడుచును చూసినట్లుగా, ద్రవ్యవంతురాలవయిన నిన్ను చూడాలని వాళ్లకు ఉంది. నీ దగ్గర సొమ్ము నిలవ ఉంటే అల్లా చూడడానికి వీలులేదు.

తెలివిగలిగి బ్రతుకు! నీ దగ్గర వాగ్దానాలు కోరడానికి నేను రాలేదు. రహస్యంగా నా మనస్సులో మాట నీ చెవిని వేద్దామని వచ్చాను. ఆపని అయిపోయింది. వెళ్లిపోతున్నాను" అని సురేఖ తండ్రి వెళ్లిపోయాడు.

సురేఖ అనుకుంది :

"రాజయ్య తండ్రిని కూడా ఒత్తిడి చేసి ఉండవచ్చు—మొత్తం జీతం అంతా తనకిమ్మని కూతురికి ఫారసు చేయమని. తండ్రి అంగీకరించి ఉండకపోవచ్చు. అది కొంతకాలం రహస్యంగానే ఉండిపోవచ్చు. అన్నకూ తనకూ మధ్య విభేదాలు రాకుండా ఉండాలని తండ్రి దాచి ఉండవచ్చు.

ఇప్పుడు రాజయ్య ఒక రకంగా బయటపడ్డాడు. కనుక తన అనంతరం నేను తప్పటడుగు వేయకుండా నన్ను బందోబస్తు చేయడానికి తండ్రి వచ్చి ఉండవచ్చు. దగ్గర ఉన్న కొడుకుతోనూ, తనతోనూ, వార్థక్యంలో జాగ్రత్తగా కాలక్షేపం చేయవలసినవాడు తండ్రి.

తండ్రి ఉపదేశంలో సారాంశం మూడేముక్కలు. ఒకటి. భర్త పిలిస్తే— వెళ్ల రెండు-ఏ పరిస్థితులలోనూ జీతం అంతా అన్న చేతుల్లో పోయవద్దు. మూడు— నీవు అల్లా చేసి తండ్రి మీదపడి ఏడ్వవద్దు. లేని సంసార సుఖం లేకపోగా, సామాన్య సుఖానికి కూడా దూరమయిపోతాననే బాధతో తండ్రి ఏకాంతంగా ఇన్నాళ్లకు ఉపదేశించాడు.

10

సురేఖ స్కూలుకు వెళ్లింది. వెళ్లిన వెంటనే సరోజినిని ముందుగా చూడాలని అనిపించింది. సరోజిని యింటికి ఆ క్రితంరోజున వెళ్లడంచేత జరిగిన ఆలస్యంవల్ల తన కొక అమూల్యమైన విషయం తెలిసింది. ఇదివరలో తనకు ఆ ఇంట్లో పరిపూర్ణమయిన భద్రత వున్నదని అనుకుంది. ఇప్పుడుకూడా భద్రతకు లోపం లేకపోయినా, ఇదివరకు జరిగినంత సుఖంగా ఇక ముందు కాలం గడవడం కష్టంగా కన్పిస్తోంది. తండ్రికి యీ విషయం గోచరించి, ఒక నిస్సహాయ స్థితిలో తనకు రహస్యోపదేశంచేసి వెళ్లిపోయాడు. సరోజిని ఇంటికి వెళ్ళకపోతే తన కళ్లు యింత త్వరగా తెరుపుడు బడేవి కావు. అందుచేతనే సరోజినిని ముందు చూడాలని తహతహ! సరోజినిని చూసిన వెంటనే సురేఖకు దుఃఖం పొర్లివచ్చింది. ఎల్లాగో నిగ్రహించుకుంది.

అసలు సరోజిని తన కెవ్వరు? బంధువా? కాదే! ఆమెను చూడాలని అనిపించడమేమిటి? చూడగానే ఏడవాలని అనిపించడమేమిటి? తనకే నవ్వు వచ్చింది. కాని చూడగానే ఏడవాలని అనిపించడంచేత, తన హృదయం, తన కామె ఆప్తురాలని చెబుతోంది. ఆమె భర్త తరపు మనిషి కాదు. పుట్టింటి పొంగెం కాదు. ఎవ్వరు మరి? ఎవ్వరయినా ఆప్తురాలే, అని హృదయం చెబుతోంది. తన తండ్రిని మినహాయిస్తే, తనకు విజయవాడలో ఆప్తు లెవరున్నారు? ఎవ్వరూ లేరు కనుక, తన సొద అంతా విని, ఆప్యాయత చూపింది కనుక, సరోజిని ఆప్తురాలే!

క్లాసుకు వెళ్లిపోయింది. ఎల్లాగో కొన్ని పీరియళ్లు పాఠం చెప్పింది. ఇంటర్వెల్‌కు ముందు పీరియడ్ తనకూ సరోజినికీ ఆరోజున లీజరే. క్లాసుల నుండి వస్తూ ఆవరణలో యిద్దరూ కలిశారు.

"మీ నాన్నగారు ఊరు నుండి వచ్చారా?" అని అడిగింది గద్గద స్వరంతో సురేఖ.

"వచ్చారు" అని సరోజిని పరిశీలనగా సురేఖ ముఖంవంక చూసింది.

సురేఖ ముఖం త్రిప్పివేసింది.

సురేఖ గద్గదస్వరం విన్న తర్వాత సరోజినికి ఆమె ఏదో ఒక కష్టదశలో వున్నదని అనిపించి ముఖం పరిశీలనగా చూడాలని ప్రయత్నించింది. సురేఖ ముఖం త్రిప్పివేసేసరికి తన ఊహ సత్యమే అని నిర్ధారణ చేసుకుంది. ఆమె కష్టంలో పాలు పంచుకోవాలని వెంటనే కలిగింది. క్రిందటి రోజున తన కష్టాన్ని వెళ్ళబోసుకున్నప్పుడే సురేఖతో సరోజినికి ఒక అనుబంధం మనస్సులో ఏర్పడింది. ఈరోజున "అక్కా!" అని పిలవాలని అనిపించింది. పిలిచింది. సురేఖ దుఃఖం యింకా ఉప్పొంగిపోయింది.

"మనం స్టాఫ్ రూములోకి వెళ్ళవద్దు. దూరంగావున్న ఆ చెట్టుక్రింద నిలబడుదాం కాసేపు" అన్నది సురేఖ.

ఇద్దరూ కలిసి వెళ్ళి మర్రిచెట్టు నీడను నిలబడ్డారు.

"కూర్చుందామా" అన్నది సురేఖ.

సరోజిని నవ్వింది.

"అక్కా! ఇవాళ నీకు మతి లేనట్లుగా కన్పిస్తోంది. మనం యీ స్కూలులో టీచర్లం. మనం పెడగా, ఇక్కడ నిలబడినా, విద్యార్థులకు గాని, ఉపాధ్యాయులకు గాని కనబడకుండా ఏమీ లేము. ఇక్కడ కూర్చొనే సౌకర్యం లేదుకదా! కూర్చుంటే నేలమీదనే కూర్చోవాలి. అలా కూర్చుంటే అందరూ నవ్వుతారు."

"నిజంగా, నాకు మతిలేదు, సరో!"

అని, సురేఖ తాను క్రితంరోజున సరోజిని యింటినుండి బయలుదేరిన లగాయితు జరిగిన వృత్తాంతమంతా పూస గ్రుచ్చినట్లు గబగబా చెప్పివేసింది. స్కూలు ప్రహరీగోడ వంకకు తిరిగి వెక్కి వెక్కి ఏడ్చింది. సరోజినికి కూడా దుఃఖం వచ్చిందికాని నిగ్రహించుకుంది.

"ఏమిటో! ఎవరయినా ఏడిస్తే, నాకూ ఏడుపు ఆగదు" అని మెల్లగా అన్నది సరోజిని

ఇంతలో గంట మ్రోగింది.

"మా నాన్నగారు యివాళకూడా ఊరు వెళ్లారు. నీ ముఖం చూస్తే భయంకరంగా వుంది— ఆ ఏడ్పుతో. మనం ఇంటికి వెళ్ళి ముఖం కడుక్కు వచ్చేద్దాం" అన్నది సరోజిని.

సరోజినిని సురేఖ అనుసరించింది. ఇంటికి చేరిన తర్వాత ఉభయులూ ముఖప్రక్షాళనం చేసుకున్నారు. నిలువు టద్దం ముందు నిలబడి కొద్దిగా అలంకరణ చేసుకున్నారు.

సరోజిని బిస్కట్లను ఒక ప్లేటులో పెట్టి సురేఖ ముందు ఉంచింది, సురేఖ ఆరగించింది. సరోజిని ఇచ్చిన కాఫీ త్రాగింది. పడక కుర్చీలో కూర్చొని సరోజిని ముఖం వంక చూడసాగింది.

"అక్కా! మనం ఎల్లాగూ బేలలమే అనుకో. అయినా వెలితిపడకుండా గంభీరంగా ఉండడం, జీవితంలో నిలవత్రొక్కుకోవడం నేర్చుకోవాలి."

"సరోజినీ! సొంత విషయం వచ్చేటప్పటికి కొందరు పురుషులకు కూడా బేలతనం వస్తుంది. ఆ విషయం వదలివేయి నాకు సొంత అక్కలూ చెల్లెళ్లూ చాలా మంది ఉన్నారు. కాని ఇక్కడలేరు. నువ్వు నన్ను అక్కా! అని పిలిచేటప్పటికి, ఆ పిలుపులో నాకెంతో ఆప్యాయత కన్పడింది. జరిగిన ఎంతా నీకు చెప్పాలని అనిపించింది. ఎందుకు అనిపించిందో తెలియదు. నువ్వేమీ ఆర్చేదానవూ తీర్చేదానవూ కాదు. పైగా నా కంటే చిన్నదానవు!"

"నేను అక్కలకు నోచుకోలేదు సురేఖగారూ నిన్ను అక్కా అని పిలిస్తే నాకెంతో తృప్తిగా ఉంది. బహుశ పూర్వజన్మలో మనము అక్కచెల్లెళ్లమేమో!"

"ఏమో! అందుచేతనే నీకు చెప్పాలని అనిపించిందేమో! బాధలో ఉన్నవారు, ఎవరికయినా ఆప్తులకు చెప్పకుంటే, కొంత బాధ తగ్గినట్లుగా అనిపిస్తుంది. అలా చెప్పకోవడానికి నాకు నువ్వే దొరికావు. నాకీ ఉద్యోగం వ్రాత, పర్మినెంటుగా భగవంతుడు వ్రాసి పెట్టినట్లుగా కన్పిస్తుంది! నీ ఉద్యోగం, పెళ్లి అయ్యే దాకా అనే, నేను అనుకొంటున్నాను. ఏమయినా సెలవులలో తప్ప, మిగిలిన రోజుల్లో మనం ఒకరి ముఖం ఒకరు చూచుకోవలసిన వాళ్లం. ఈ అనుబంధం ఎంతకాలం ఉంటుందో తెలియదు."

"నేను నిన్ను అక్కా అనిపిలుస్తాను. నువ్వు నన్ను చెల్లీ అని కానీ. సరో! అని కానిపిలు, ఇద్దరికీ తృప్తిగా ఉంటుంది."

"సరే! స్కూలులో మాత్రం కాదు"

"అంతే! మనం ఒకళ్లకు ఒకళ్లం ,ఏమి సహాయం చేసుకోగలం? నీ జీవిత సమస్య కాని. నా జీవిత సమస్య కాని, మనచేతుల్లో ఉన్నట్లనిపించడంలేదు."

"లేదు"

"భగవంతుడనే వాడొకడు ఉన్నట్లూ, మనం పూర్వజన్మలో చేసుకున్న పుణ్య పాప కర్మలకు ఫలప్రదాత అయినట్లూ, మనం వినే మాటలు నిజమేనేమో అనిపిస్తోంది."

"అందుకు సందేహమా? కర్మ కాకపోతే, వారికి నామీద అయిష్టంలేదు. నాకు వారిమీద లేదు. అయినా ఎడబాటు వచ్చింది. ఎల్లా వచ్చింది? నేను మా నాన్నమీద తిరగబడలేక, ఉపేక్ష చేయడంలోనే నా కర్మ వున్నది. పెళ్లి అయినదానికి, భర్త ఎక్కువా? తండ్రి ఎక్కువా? నిర్ణయించుకోలేకపోవడమేమిటి? చాలా సింపిల్ విషయంకదా!"

"అక్కా! బావగారి చిరునామా ఈ కాగితం మీద నాకు వ్రాసి యివ్వు."

"దేనికి? నువ్వు ఏమయినా సంధానం చేస్తావా? మంచిదానవే? నీవల్ల ఏమవుతుంది? ఆయన మళ్ళీ పెళ్లి ఎప్పుడో చేసుకున్నారు! అంతా గత జల సేతుబంధనం!"

అంటూనే చిరునామా వ్రాసి ఇచ్చింది సురేఖ.

"మీ నాన్నగారి వాక్కు తిరిగి భార్యాభర్తలు కలిసే అవకాశం వస్తే జాఱవిడువకుమని ఎందుకు వచ్చిందో!"

సురేఖ నిస్పృహను సూచించే పెదవి విఱుపు విఱిచింది.

"రామబ్రహ్మం! మంచి పేరు!"

"ఎట్లా!" అని నవ్వింది సురేఖ.

అల్లా నవ్వించగలిగినందుకు లోలో సంతోషించింది సరోజిని.

"త్యాగబ్రహ్మంగారు కీర్తించినది. మన ఆంధ్రదేశంలో శ్రీరాముణ్ణి బ్రహ్మస్వరూపుడుగానే భావిస్తారు. ఇతర ప్రదేశాలలో రామచంద్రుడు, రామభద్రుడు పేర్లకే ప్రాధాన్యం యిస్తారు. ఇంకా విచారిస్తే రామభద్రుడు అనేదానికి మనం రామబ్రహ్మం అన్న పేరు తర్వాత ప్రాధాన్యం యిస్తాం."

"ఆయనకేం, మహారాజా. ఇంతకీ దురదృష్టవంతురాలను నేను."

"నీకు మాత్రం ఏం లోపం? నీ పేరే మంచి గీత. పిచ్చిగీతలేమయినా మధ్య మధ్యలో వచ్చినా మంచి గీతే చివరకు నిలుస్తుంది."

"అల్లాంటి స్థితే వస్తే, నీ నోట్లో గుప్పెడు పంచదార కూరుతాను. సరో!"

సరోజిని నవ్వింది. "జాగ్రత్తపెట్టుకో!"

ఇద్దరూ బయలుదేరి స్కూలుకు వెళ్లిపోయారు.

11

"అనుకూలమైన సంబంధాలే దొరకడం లేదమ్మా! ఒకటి వుంటే ఒకటి వుండదు." అన్నాడు శేషయ్య సరోజినితో.

"నాన్నా! దేశంలో చాలామంది వివాహాలు చేస్తున్నారుకదా! అన్ని సంబంధాలూ అనుకూలమైనవని చెప్పడానికి వీలుగా వున్నయ్యా? అనుకూలంగా లేనంతమాత్రాన వివాహాలు చేయడం మానివేస్తున్నారా? అందుచేత ఏదోవిధంగా సరిపెట్టుకోవాలికాని, సర్వలక్షణ సమన్వితుడయిన వరుడు కావాలంటే పూర్వజన్మలో ఎంతటి పూజచేసి వుండాలి?"


శేషయ్య తెల్లబోయాడు

సరోజిని యీ ధోరణిలో మాట్లాడడం ఎప్పుడూ ఎరుగడు.

"అమ్మా! కొన్ని సంబంధాలు మనం కట్నం బరువు మోయలేనివి. మనం మోయగలిగినవాళ్ళకు సెంటు పొలం వుండదు. ఇల్లు కూడా వుండదు. వట్టి నిరాధారులు. వాళ్ళకు ఉద్యోగం ఎప్పుడు వస్తుందో తెలియదు. ఒక ఏడాది యింట్లోనే వుండిపోవలసివస్తే, అన్నం వచ్చే ప్రాప్తి లేదు. ఇల్లాంటి సంబంధాలకు నిన్నిస్తే, మన మిచ్చే కట్నం డబ్బు కనీసం, కనీసం ఆ పిల్లవాడి నిమిత్తమయినా, ఖర్చవుతుందనే నమ్మకంకూడా లేదు."

"నాన్నా! మనం ఏదో, సాధ్యమయినంత వరకు మంచినే ఆలోచిస్తాం. కాని దంపతుల

"వార్నీ! నువ్వా!? సంక్రాంతికి అల్లుడొచ్చాడేమోనని హడలి చచ్చాము..."



జీవితాలు వాళ్ళ గీత ప్రకారమే జరుగుతవి. ఆస్థిని చూసి పిల్లనిస్తే, పెళ్లి అయిన తర్వాత ఆ ఆస్థి పోగొట్టుకున్నవాళ్ళున్నారు. వాళ్ళు వట్టి పాపర్లయి పోతే, పెళ్లి రోజుల్లో కంచి పట్టుచీరలతో కళకళ లాడిన స్త్రీ, వట్టి మూసివాయనం ముత్తైదువుగా తయారుకావడం మనకు తెలిసిన విషయమే. ఉద్యోగం చేస్తున్నవాళ్ళు తాగుబోతులై ఉద్యోగాన్ని పోగొట్టుకున్నవాళ్ళున్నారు. లేనివాళ్ళు క్రమంగా బాగుపడి సంపాదించుకున్నవాళ్ళూ వున్నారు. అందుచేత ఒకానొక స్త్రీకి ఒకానొక పురుషుడు లభించడం, ఆమె పూర్వజన్మ సుకృతం మీద ఆధారపడి వుంటుంది. మనుష్యుడు తనకేదో కర్తృత్వ మున్నదని ప్రయత్నంచేస్తూ వుంటాడు. మంచిదే! గాలిలో దీపం పెట్టి, దేవుడా; నీ మహిమ—అని అనడంకంటె, తనకు చేతనయినంత వరకు ప్రయత్నించడం న్యాయమే. పురుష కారాన్ని కాదనరాదు.

శేషయ్య తెల్లబోయాడు.

"ఈ విషయాలన్నీ మీ ఎమ్. ఎ. పుస్తకాలలో వుంటయ్యా, అమ్మా!"

"అల్లాంటివి ఉన్నా బాగానే ఉండును! ఇవన్నీ లోకులు ఎప్పుడూ అనుకునే మాటలే కదా! మననం చేసుకుంటే ఆ మాటలే నిజమేమో అనిపిస్తుంది,"

"ఆడపిల్ల అంటే, మనకు అక్కర లేనిదీ, వదలించుకోవలసినదీ, వెక్కసమయినదీ. అయిన వస్తువు కాదమ్మా! ఉభయ వంశాలనూ ఉద్ధరింప వలసినది. కన్యాదాన ఫలం బహు దొడ్డది."

"నాన్నా! 'అష్టవర్షాత్ భవేత్కన్యా' అని అన్నారు కదా! పదేళ్ల దాటితే రజస్వల క్రింద చెప్పారు కదా! శాస్త్రకారులు చెప్పిన కన్య వయస్సుకు మూడింతలయినా కన్యాదాన ఫలితం వస్తుందంటావా?"

"అమ్మా! ఆ వయస్సు వాళ్ల ప్రశస్తమని చెప్పినట్లు కాని తర్వాత ప్రయోజన శూన్యమని చెప్పినట్లు కాదు. రాజసనానికి విరుద్ధం కాకుండా, రజస్వలా దోషానికి ప్రాయశ్చిత్తం చేసుకుంటూ, ఫలితాన్ని పొంద వచ్చుననే నానమ్మకం. ఆ ప్రాయశ్చిత్తమయినా ఒకటే, మూడూ, కులాల వారికే!"

"సరే! ఆ గొడవ నాకెందుకుగాని, నువ్వు మగపిల్లలలో లోపాలు ఎంచుతున్నావు. వాళ్ల ఆడ

మగదిక్కు

పిల్లల లోపాలు ఎంచరా, నాన్నా!"

"మనకేమి లోపం ఉంది. నిక్షేపంలాంటి సంబంధం. సంప్రదాయం పరిశుద్ధమైనది. నీకు పాడి బర్రెలాంటి ఉద్యోగం ఉంది. అదీకాక, నువ్వు ఎమ్.ఎ."

సరోజిని నవ్వింది.

"అది నీకు నా మీద ఉన్న అభిప్రాయం. లోపాలు కన్పించవు"

"ఏమి ఉన్నాయి?"

"చెబుతా, విను"

ఒకటి — మనకు స్వగృహం అంటూ ఇంత వరకులేదు. పెళ్ళిచేయాలంటే ఏ సత్రంలోనో చేయాలి.

రెండు — నేను నీకు ఏకైక పుత్రికను, అంటే అన్నలు గాని, తమ్ములుగాని, అప్పలుగాని చెల్లెళ్ళుకాని, ఎవ్వరూ పుట్టనేలేదు ఎవ్వరూ పంచుకునే వారు లేరు కనుక మన సొమ్మంతా వారికే వస్తుందని, తెలియని వాళ్ళు అనుకుంటే అనుకోవచ్చు. కాని, తెలిసిన వాళ్లకి పట్టింపు కదా, నాన్నా! పిల్లను పెళ్లి చేసుకోవడం ఎవరయినా వంశవృద్ధి కోసం. వంశవృద్ధి లేనిచోటి కన్యను చూస్తూ చూస్తూ చేసుకోవడానికి సందేహించరా?

మూడు—నేను వయసువల్ల మిసమిసలాడుతూ కన్పించవచ్చు. వయసువల్ల వంకరకాళ్ళు నిటారుగా వస్తాయంటారు. అలంకరణంవల్ల ఏదో కొంత అందకత్తెగా కన్పించవచ్చు. నేను అందకత్తెను కాదని నాకు తెలుసు. నాకు తెలిసినపాటి కొందరికి తెలియదా? నాలుగు! పెళ్లి చేసుకోవాలనుకున్న వారెవరయినా, అచ్చటా ముచ్చటా జరుగాలని కోరుకుంటారు. పెళ్లికొడుకు పండుగకు యింటికి వస్తే అత్తగారు యిక్కడ లేదు సరిగదా—మనస్సుకు ఆహ్లాదకరంగా మాట్లాడేందుకు బావమరదులు కాని, మరదళ్ళుగాని లేరు కదా!

ఇవన్నీ చేసుకునేవాళ్ళు పైకి అనకపోయినా ఆలోచించుకోరా, నాన్నా!" సరోజిని కంఠం రుద్ధమయింది. కన్నీటిబొట్లు కూడా రాలినై.

"ఈ విషయాలన్నీ, ఎప్పుడూ ఆలోచిస్తూ కూర్చుంటావా, అమ్మా!" అని శేషయ్య పైపంచతో కన్నీటి తడి ఒత్తుకున్నాడు.

"అమ్మా! ఏదో ఒక సంబంధం స్థిరపరుద్దామని, మనస్సులో ఒక నిర్ణయానికి రాబోతూ వుంటే, అక్కడ ఏదో ఒక యిష్టంలేని విషయం వుంటుంది. వాళ్ళ కుటుంబంలో స్త్రీ యెవరో లేచిపోవడమో, లేక మళ్ళీ పెళ్లి చేసుకోవడమో వుంటుంది. చూస్తూ చూస్తూ అల్లాంటి కొంపల్లో నిన్ను తీసుకువెళ్లి ఎల్లా పడేసేది?" అన్నాడు శేషయ్య దీనంగా.

"పోనీలే, నాన్నా! ఎల్లా జరుగవలసివుంటే, అల్లా జరుగుతుంది. నా పెళ్లి బెంగతో నువ్వు చిక్కి సగమయిపోయావు. మానవ ప్రయత్నం సమృద్ధిగా చేశావు. కాలం కలిసిరానిది నువ్వు మాత్రం ఏమి చేయగలవు?"

"నీ పెళ్లి చూసి ఆనందించే యోగం నాకున్నట్లు లేదు."

"ఈశ్వర సంకల్పం ఎల్లా వుంటే అల్లా జరుగుతుంది" అన్నది నిట్టూరుస్తూ సరోజిని.

"నేనంటూ ఒకణ్ణి వున్నప్పుడే నీకు పెళ్లి కాకపోతే, తర్వాత కావడం ఎంత కష్టం?"

"తర్వాత — అని అనవద్దు నాన్నా! భయం కలుగుతుంది."


"దేహధర్మాలు శాశ్వతమా తల్లీ? నేను మాత్రం ఎల్లకాలమూ శిలవలె వుండిపోతానా? శిలలే వుండవు. నా తర్వాత నువ్వు వరుణ్ణి వెదకి పెళ్లి చేసుకోగలవా? ఎంత కష్టం!"

"పెళ్లిలేక పోతే పోయిందిలే, నాన్నా! ఏదో, అన్నంతినడానికి ఉద్యోగం ఒకటి వున్నదిగా!"

"అదీ, ఒక బ్రదుకేనా, అమ్మా? మనలో మగవాడు బహ్మచారిగా వుండవచ్చును కాని, స్త్రీ, కన్యగా ఉండిపోవడం నిషిద్ధం తల్లీ! ఆలోచించు, ఒకచోట ఒక లత పుట్టింది. పెరిగింది నిష్ప్రయోజనంగా వాడిపోయింది. తర్వాత ఎండిపోయింది. పెళ్లీ పెటాకులూ లేకపోతే ఆడదాని బ్రదుకూ అంతేగా! పెళ్లి అనేది లేకుండా అపమార్గంలో ప్రవర్తిస్తే, ఆ సంగతీ చెప్పనక్కరలేదు. అంతకంటె మరణం మేలు"

సరోజిని నిట్టూర్చింది. (ఇంకా వుంది)

పప్పూ నిపల్ యొక్క విశేషతమ గుర్తించడానికి అవసరం తల్లి యొక్క దృష్టికోణం



- ప్రత్యేకమైన ఆకారం. అందుకే స్తానపానాల్లో కలిగే లాంటి ఆనందం కలుగుతుంది. అంతేగాక పాప పొట్టలోకి గాలి తక్కువ వెడుతుంది.
- సరిసమానంగా పాలు వస్తాయి. అందుకే పాప పాలు హాయిగా తాగుతుంది.
- సరికొత్త రబ్బరుతో తయారీ. అందువలన మాటి మాటికీ మరగబెట్టినాసరే యిది దబ్బున మెత్తబడిపోదు, వాసన అంతకంటే రాదు.
- ప్రతి నిపల్ పైనా పప్పూ వారి ముద్ర—శ్రేష్టతకు గ్యారంటీ.
- రెండు తీరుల్లో దొరుకుతుంది—పారదర్శకంగానూ లేదా మోల్డెడ్ గానూ.


U-P-7 TEL

చిరునవ్వు ఒలికించే బాల్యానికి తోడు



పప్పూ

ఫీడర్ మరియు నిపల్



'ప్రేమలేఖలు'లో దీప, సుధ



'మల్లె మనసులు'లో విజయనిర్మల

ఉత్తమ చిత్రంగా దేనిని పరిగణించాలో తెలియని అయోమయ పరిస్థితి వస్తుందేమోనని సంశయిస్తున్న సమయంలో ''కొల్లేటి కాపురం'' వచ్చి ఓదార్చింది.

మన కథానాయక నటులు నటించిన చిత్రాలను పరిశీలిస్తే, వారి పాత వొరవడి కనిపించిందేగాని, అసాధారణంగా నటించిన నిజం కనపడలేదు.

రెండురకాల దర్శకులు

దర్శకుల్లో ఎవరు బాగా చేశారన్న ప్రశ్న ఉదయిస్తే ... జ్యోతి రాఘవేంద్రరావు, ముత్య విశ్వనాథ్, కొల్లేటి తిలక్, ఆడవాళ్లు...అపనిందలు నారాయణగారి పేర్లు రిప్లయిగా వచ్చాయి.

కమర్షియల్ దర్శకులు ఎవరయ్యా అంటే... దాసరి, బి. వి. ప్రసాద్, బాపు, బాలచందర్ పేర్లు చెప్పాల్సివస్తుంది.

సంచలన దర్శకురాలుగా విజయనిర్మలను పేర్కొనాలి.

ఉత్తమ క్యారెక్టర్ నటుడుగా ప్రభాకరరెడ్డిని (కొల్లేటి కాపురం) ఉత్తమ హాస్యనటుడుగా అల్లు రామలింగయ్యను వ్రాయడానికి, యీ విలేఖరి సంశయించడంలేదు.

''పాడనా, తెలుగు పాట''ను (అమెరికా అమ్మాయి) 1976లో తలమానికంగా పేర్కొన వచ్చు. సంగీత దర్శకుడు వెంకటేష్‌ను అభినందించాలి.

''జ్యోతి'' చిత్రం ద్వారా జయసుధ అందరినీ ఆకట్టుకుంది.

''ఆరాధన... భక్త కన్నప్ప... మనుషులంతా ఒక్కటే''.

(పై నుదహరించిన అభిప్రాయాలు ఎవ్వరినీ నొప్పించవని ఆశిస్తున్నాను.)

రెడ్డి రాజ్యము !

1976 లో ప్రదర్శించిన క్యారక్టర్ ఆర్టిస్టు ఎవరు అని ప్రశ్నిస్తే, ప్రభాకరరెడ్డిగారు అని రిప్లై వస్తుంది.

''కొల్లేటికాపురం'' చిత్రంలో ప్రభాకరరెడ్డి నటన మోస్ట్ నాచురల్‌గా వుంది. అమాయకత్వం నిండిన ఆ పాత్రలో రెడ్డిగారు జీవించినట్టు నటించారు. ఎక్కడ అతి చేసినా, లేక తక్కువ చేసినా ఆపాత్ర అవహాస్యం అయ్యుండేది. ''రెడ్డి డిడ్ వెరీ వెల్'' అన్నారు, ప్రజలు...పరిశ్రమ.

''మొనగాడు'' చిత్రంలో ధరించిన పోలీస్ ఆఫీసర్ పాత్ర కూడా ''నటిల్ యాక్టింగ్'' తో ఎంతగానో ప్రకాశించింది. ఒకప్రక్క 'గజదొంగ' కోసం ఆరాటం, మరోక ప్రక్క కన్నకూతురిపై మమకారం... యీ రెండుబంధాలమధ్య సంఘర్షణ పడిన వ్యక్తిగా, ప్రభాకరరెడ్డి ఎంతో హుందాతనాన్ని ప్రదర్శించారు.

ఇప్పుడు ఏ కొత్త చిత్రం ప్రారంభించినా, అందులో రెడ్డిగారు అరుదుగా అదృశ్యం అవుతున్నారు. ప్రస్తుతం పది చిత్రాలలో నటిస్తున్న రెడ్డిగారు ''విలన్''గా మరింత డిమాండులోపడ్డారు.

''నటరత్న'' నిర్మించిన రెండు భారీ వర్ణ చిత్రాలలో ప్రభాకరరెడ్డిగారున్నారు. రెండు చిత్రాలలో ''రాజు'' పాత్రలను రెడ్డిగారు పోషించారు.

''దాన వీర శూర కర్ణ''లో ధర్మరాజు పాత్ర, ''చాణక్య... చంద్రగుప్త''లో పర్వతరాజు పాత్ర.

''నటిస్తున్న ప్రతి పాత్ర నచ్చకపోతే ఏ ప్రముఖ నటుడు ఆ పాత్రను పోషించడానికి అంగీకరించడు. అయినా, మనసుకు మరింత సన్నిహితంగా వుండే పాత్రలు కొన్ని మాత్రమే వుంటాయి'' అన్నారు ప్రభాకరరెడ్డి.

శ్రీ లక్ష్మీ నరసింహా కంబైన్స్ నిర్మిస్తున్న ''గీత....సంగీత'' చిత్రంలో, ప్రభాకరరెడ్డికి, బాగా నచ్చిన పాత్ర లభించింది. ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్‌వారి ''ఇంద్రధనుస్సు'' చిత్రంలో రెడ్డిగారికి నచ్చిన వేషం దొరికింది.

ఇటు సాత్వికంగా, అటు దుర్మార్గంగా సాగే విభిన్న పాత్రలకు ప్రభాకరరెడ్డి సమాన న్యాయం చెయ్యగల సమర్థుడు.

చిత్రం ఆద్యంతం దర్శకుడి ''స్పార్క్'' కనిపిస్తుంది. ఎక్కడా విసుగు అనిపించకుండా, పద్నాలుగువేల అడుగుల చిత్రాన్ని రూపొందించారు, ప్రత్యగాత్మ.

జీవిత నౌక

''జీవనజ్యోతి'' వంటి విలువయిన చిత్రాన్ని నిర్మించిన డి. వి. ఎస్. రాజుగారు తన ప్రస్తుత చిత్రానికి ''జీవిత నౌక'' అని పేరిడబోతున్నట్టు చెప్పారు.

''వేల్యూబుల్ విశ్వనాథ్''గారు కథవ్రాసి, దర్శకత్వం నిర్వహిస్తున్న ''జీవిత నౌక'' వర్ణచిత్రం ఫిబ్రవరిలో జరిగే షెడ్యూలుతో పూర్తవుతుంది.

''అందాలరాజు'' శోభన్ కథానాయకుడుగా, జయసుధ...జయప్రద కథానాయికలుగా నటిస్తున్న డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి వర్ణచిత్రానికి సముద్రాల సంభాషణలను, మహదేవన్ సంగీతాన్ని, జి. కె. రాము ఛాయాగ్రహణాన్ని, కళాధర్ కళను, బాబు కూర్పును, విజయ్ సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి సి. వి. రామారావు

'గీత — సంగీత'లో రమాప్రభ



1977 ఎలా వుంటుంది?

"ఆంధ్ర సచిత్ర వార పత్రిక"ను అభిమానించి చదివే లక్షలాది పాఠక ప్రేక్షకులకు, యీ విలేఖరి కొత్త సంవత్సర శుభాకాంక్షలు అందచేస్తున్నాడు.

1976 లో విడుదలయిన చిత్రాలు ఆర్థికంగా నిర్మాత లనేకులకు నిరుత్సాహాన్ని, నిరాశను తెచ్చిపెట్టాయి. కథలో బలం లేకపోతే, నాయకులు ఏమీ చెయ్యలేరన్న నిజాన్ని 1976 "ప్రూవ్" చేసింది.

1976 ను విపరీత వత్సరంగా పేర్కొనవచ్చు. ఎందుకంటే విపరీత వర్షాలు, విపరీతపు ఎండలు, విపరీత శీతలం, విపరీత పంట నష్టాలు, విపరీత చిత్ర నష్టాలు ఏర్పడిన సంవత్సరం గాబట్టి, 1976 ను "విపరీత వత్సరం" అంటున్నాను.

1977 ఎలా వుంటుందో, యీ విలేఖరి వూహించగలడు. 1976 లో వలె నష్టాలు ఎక్కువగా వుండవు. కథాబలం వుండే చిత్రాలు ఎక్కువగా వస్తాయి. అనువాద చిత్రాలకు అపజయం సంభవిస్తుంది.

నాయకుల బల్ప్రదర్శనం

1977 లో మన కథానాయకులు "మంచి మంచి" పాత్రలలో కనిపించబోతున్నారు. వెరైటీ చిత్రాలు రాబోతున్నాయి. అవార్డు చిత్రాలుకూడా వస్తాయి. కథలో బలం వుండేవి, కథానాయకులు కృషి చెయ్యగల చిత్రాలు వస్తాయి.

మన హీరోలు అక్కినేని, నందమూరి, శోభన్, కృష్ణ, కృష్ణంరాజు, రామకృష్ణ, మురళీమోహన్, రంగనాథ్, శ్రీధర్, నారాయణరావు గార్లకు చేతినిండా పని వుంటుంది. అందరూ తమ సమర్థతను ఋజువు చేసుకుంటారు.

మన హీరోయిన్లలో "జయప్రదయం" లో ఒకరు, ప్రేక్షకులు యిప్పటికీ "స్టార్"గా రూపొందగలరు. డబ్బింగ్ చిత్రాలను మన ప్రేక్షకులు శపించగలరు. కలర్ చిత్రాలు మరిన్ని వస్తాయి. 1977 సుభిక్షంగా వుంటుంది.

1976 ఉత్తములు!

1976 లో కలర్ చిత్రాల సంఖ్య పెరిగింది స్పష్టమే అయినా, అరవై శాతం ఆర్థిక విజయాన్ని పొందిన మాటకూడా నిజమే.



'యవ్వనం మురిపించింది'లో శ్రీప్రియ, జయచిత్ర

నాయకుల ప్రాభవం

"మహాత్ముడు"లో అక్కినేని, "ఆరాధన"లో నందమూరి, "మొనగాడు"లో శోభన్ బాబు, "దేవుడే గెలిచాడు"లో కృష్ణ, "ఆడవాళ్ళు—అపనిందలు"లో కృష్ణంరాజు వుత్తమ నటన్ను ప్రదర్శించారు.

అత్యధిక వసూళ్ళను ఆర్జించిన కలర్ చిత్రాలు

భార్యాభర్తలు తర్వాత

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించిన "భార్యాభర్తలు" చిత్రం అంతటి విజయాన్ని సాధించడానికి దర్శకుడి మేధస్సు ప్రథమ కారణమని అందరూ అంగీకరిస్తారు.

ప్రత్యగాత్మగారికి అంతటి పేరును వి. ఏ. పి.

... తెచ్చిపెడుతుంది.

కో—డైరెక్టరు.

"జీవిత నౌక" చిత్రంలో అన్నిపాటలు అందరినీ ఆకట్టుకునే మధుర రాగాలను గొని వున్నాయి. ఈ చిత్రం కూడా "జీవనజ్యోతి" లెవెల్‌కు ఏమాత్రం తగ్గదు.

సినిమా

కొత్త సంవత్సర చిత్ర వార్తలు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక పాఠకులకు కొంగ్రొత్త వార్తలను అందించడంలో యీ విశేషిక ఎప్పుడూ ముందంజ వెయ్యగలదన్న మీ నమ్మకానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ, కొత్త సంవత్సరంలో మీ అభిమాన కథానాయకులు ఏ ఏ చిత్రాంలో నటిస్తున్నారో యిక్కడ పొందుపరుస్తున్నాను.

శ్రీ నాగేశ్వరరావు

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్‌వారి "ఆలుమగలు". నిర్మాత ఎ. వి. సుబ్బారావు, దర్శకుడు తాతినేని రామారావు. వాణిశ్రీ నాయిక. నవయుగ విడుదల.

జగపతి ఆర్ట్స్ పిక్చర్స్‌వారి "బంగారు బొమ్మలు" నిర్మాత, దర్శకుడు వి. బి. రాజేంద్ర ప్రసాద్; మంజుల నాయిక. అన్నపూర్ణా ఫిలింస్ విడుదల.

సుగుణా పిక్చర్స్‌వారి కొత్త చిత్రం. నిర్మాత ఎస్. శేషగిరిరావు, దర్శకుడు వి. మధుసూదనరావు, శారద నాయిక

విజయ... మాధవీ పిక్చర్స్‌వారి కొత్త చిత్రం. నిర్మాత వడ్డే శోభనాద్రి, దర్శకుడు టి. కృష్ణ, జయసుధ నాయిక.

సురేష్ కంబైన్స్‌వారి కొత్త చిత్రం. నిర్మాత డి. రామానాయుడు, దర్శకుడు కె. బాపయ్య.

"దేవదాసు మళ్ళీ పుట్టాడు" నిర్మాతలు :



పాండురంగప్ప, త్రివిక్రమ్; కథ, దర్శకుడు దాసరి నారాయణరావు.

శ్రీరామ చిత్రవారి కొత్త చిత్రం. నిర్మాత సుకుమార్, దర్శకుడు బాపు, జయసుధ నాయిక.

శ్రీ రామారావు

సత్యచిత్రవారి సినిమాస్కోపు చిత్రం. నిర్మాతలు : సత్యనారాయణ, సూర్యనారాయణ. దర్శకుడు : రాఘవేంద్రరావు, నాయిక జయసుధ — జయప్రద

గోపాలకృష్ణ ప్రొడక్షన్స్‌వారి "మా యిద్దరి కథ". నిర్మాత కె. గోపాలకృష్ణ; దర్శకుడు నందమూరి రమేష్.

లలిత శివజ్యోతి పిక్చర్స్‌వారి "సతీసావిత్రి". నిర్మాత శంకరరెడ్డి, నాయిక వాణిశ్రీ.

ఇందిరా మూవీస్‌వారి కొత్త చిత్రం. నిర్మాత : రామచంద్రరావు; దర్శకుడు : వి. మధుసూదనరావు; నాయిక వాణిశ్రీ.

ఆర్ట్ డైరెక్టర్ రాజేంద్రకుమార్ నిర్మించే చిత్రం. రవిచిత్ర ఫిలింస్ నిర్మించే చిత్రం.

శ్రీ శోభన్ బాబు :

సమత ఆర్ట్స్ వారి చిత్రం. నిర్మాత కె. చటర్జీ; దర్శకుడు : వి. మధుసూదనరావు; నాయిక లక్ష్మి. లక్ష్మి విడుదల.

రామకృష్ణ ఆర్ట్స్ వారి కొత్త చిత్రం. నిర్మాత : రామకృష్ణారెడ్డి, దర్శకుడు బాపయ్య; నాయిక జమున. లక్ష్మి విడుదల.

లోకేశ్వరీ ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రం. నిర్మాత : ఎ. వి. కె. ప్రసాద్; దర్శకుడు సి. ఎస్. రావ్.

సుబ్రమణ్యం దర్శకత్వంలో ప్రారంభమయ్యే చిత్రం. నిర్మాత : నరసింహారెడ్డి, నాయిక దీప.

డి. వి. ఎస్. రాజుగారి "జీవితనౌక." నిర్మాత : డి. వి. ఎస్. రాజు. కథ ... దర్శకుడు కె. విశ్వనాథ్. నాయికలు జయసుధ ... జయప్రద. విజయా పిక్చర్స్ విడుదల.

కౌముదీ పిక్చర్స్ వారి చిత్రం. నిర్మాత : ఎస్. ఎస్. రెడ్డి. విజయా పిక్చర్స్ విడుదల.

బాలాజీ చిత్ర వారి కొత్త చిత్రం. నిర్మాతలు : బాబుల్ నాథ్ ... లక్ష్మణరావు. దర్శకుడు టి. కృష్ణ; లక్ష్మి విడుదల.

గోపీకృష్ణా రిక్రియేషన్స్ కొత్త చిత్రం. నిర్మాతలు : చేగొండి హరిబాబు ... చెలసాని గోపీ. దర్శకుడు : రాఘవేంద్రరావు. లక్ష్మి విడుదల. విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి రెండో చిత్రం. నిర్మాత త్రివిక్రమరావు; దర్శకుడు టి. కృష్ణ.

శ్రీ కృష్ణ !

పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్ వారి "ఛత్రపతి శివాజీ." నిర్మాత : హనుమంతరావు.

విజయా ... సురేష్ కంబైన్స్ వారి "సావాసగాళ్ళు." నిర్మాత డి. రామానాయుడు; దర్శకుడు : బోయిన సుబ్బారావు. నాయిక జయచిత్ర.

భరణీ పిక్చర్స్ వారి కొత్త చిత్రం. నిర్మాత : రామకృష్ణరావు; కథ ... దర్శకత్వం పద్మశ్రీ భానుమతి; నాయిక లక్ష్మి.

వెంకటరమణా పిక్చర్స్ వారి "జన్మ జన్మల బంధం." నిర్మాత : భాస్కరరావు, కనకారావు; దర్శకుడు : పి. చంద్రశేఖరరెడ్డి. నాయిక వాణిశ్రీ.

అమృతా ఫిలింస్ వారి "ఈనాటి బంధము ఏనాటిదో." నిర్మాత : సూర్యనారాయణ;




దర్శకుడు ... దాస్. నాయిక జయప్రద.

ఆదుర్తి ఆర్ట్స్ వారి చిత్రం. నిర్మాత ఆదుర్తి భాస్కర్; దర్శకత్వం : విజయనిర్మల; నాయిక విజయనిర్మల.

త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి కొత్త చిత్రం. సాంబశివరావు ... బాబ్జీ నిర్మాతలు. దాస్ దర్శకుడు; మంజుల నాయిక.

'సావాసగాళ్ళ' అల్లు రామలింగయ్య.........





ప్రపూర్ణ మూవీస్!

కలర్‌లో నిర్మిస్తున్న సాంఘిక చిత్రం ఏ. వి. ఎమ్. లో జరిగిన రెండవ షెడ్యూలుతో పది రీళ్ళు పూర్తయిందని, నిర్మాతల్లో ఒకరయిన విశ్వేశ్వరరావు చెప్పారు.

జనవరి చివరిరోజుతో, షూటింగు పూర్తయ్యే అవకాశం వుందని, మరొక నిర్మాత చెప్పారు. ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

మొదటి షెడ్యూలులో జరిగిన షూటింగు యిచ్చిన రష‌స్‌ను, నిర్మాతలతోబాటు, యీ విలేఖరికూడా చూశాడు.

నాకు అమితంగా నచ్చిన అంశం అల్లు రామలింగయ్యగారి హాస్యం. ఈ మధ్యకాలంలో, అంతగా నవ్వించిన చిత్రం రాలేదని గట్టిగా చెప్పగలను.

హీరోగా కృష్ణంరాజు, హీరోయిన్‌గా శారద, సహాయ పాత్రధారులుగా చంద్రమోహన్, జయలక్ష్మి పాత్రోచితంగా నటించారు.

చూచిన రెండువేల అడుగులు ఒక నిజాన్ని చెప్పమంటూంది. గొల్లపూడి వ్రాసిన ప్రతి మాట గణనీయంగా వుంది.

శారదకు తమిళ చిత్రాల వొత్తిడి

మన నటి "శారద"ను తమిళ చిత్ర నిర్మాతలు, కేరళ చిత్ర నిర్మాతలు వేదీలకోసం వొత్తిడి చేస్తున్నారు.

ప్రస్తుతం ఆమె మూడు భాషా చిత్రాలలో మూడు షిఫ్టులు పని చేస్తూంది.

తమిళంలో ముత్తురామన్‌తో రెండు, జయశంకర్‌తో రెండు, మళయాళ భాషలో ప్రేమనజీర్, మధులతో వేరొకటి నటిస్తున్నట్టు, ఊర్వశి యీ విలేఖరికి చెప్పింది.

తెలుగులో ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి "ఇంద్రధనుస్సు" వర్ణ చిత్రంలోను, ప్రపూర్ణ మూవీస్ వారి కలర్‌లో చిత్రంలోను శారద నటిస్తున్నది.

"ఊర్వశి" శారద కేరళ నటుడు మధు దర్శకత్వంలో ఒక నవలా చిత్రాన్ని ప్రారంభించింది.

తమిళంలో "బలిపీఠం" నిర్మించే ఉద్దేశ్యం ఆవిడకు వుంది.

ఈరంకి దర్శకత్వం

గోపీకృష్ణా యింటర్నేషనల్ ప్రారంభించిన "చిలకమ్మ చెప్పింది" చిత్రాన్ని ఒక అనుభవజ్ఞుడు డైరెక్ట్ చేస్తున్నాడు. ఆయన పేరు ఈరంకి శర్మ.

ప్రముఖ దర్శకుడు బాలచందర్‌గారికి ప్రథమ శిష్యుడుగా వుంటూ, ఎంతో విద్యను నేర్చిన ఈరంకి శర్మ ఉత్తమశ్రేణి దర్శకుడు అయ్యే అవకాశాన్ని చేగొండి హరిబాబు, చెలసాని గోపీ ఇచ్చారు.

శిష్యుడికోసం బాలచందర్ ఒక మంచి పని చేస్తున్నారుకూడా. అదేమిటనః

"చిలకమ్మ చెప్పింది" చిత్రానికి పర్యవేక్షకుడుగా, సినిమా విధానకుడుగా వుండడానికి బాలచందర్ అంగీకరించడం, శర్మకు ఎనలేని బలం అనడంలో యీ కలం తన ధర్మంగా భావిస్తుంది.

ఈ చిత్రానికి విశ్వనాథన్ సంగీతాన్ని, గణేష్‌పాత్రో సంభాషణాన్ని సమకూరుస్తున్నారు.

ఛత్రపతిగా కృష్ణ

"సీతారామరాజు"గా అద్భుతంగా నటించిన కృష్ణ కొత్త సంవత్సరంలో మరొక మహత్తరమైన పాత్రను పోషించడానికి నిర్ణయించారు.

"ఛత్రపతి" శివాజీగా నటించాలన్న కోర్కె కృష్ణగారికి ఏర్పడి రెండేండ్లు అయ్యింది. ఆ పాత్రకు సరిపడే హంగులన్నీ కృష్ణగారికి మాత్రమే వున్నాయని వ్రాసే ధైర్యం యీ విలేఖరికి వుంది.

పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్ "ఛత్రపతి"ని సినిమాస్కోపులో నిర్మించగలరని తెలిసింది.

ధైర్యం, ఆత్మవిశ్వాసం, కార్యదీక్ష నిర్మాత హనుమంతరావుగారికి తోబుట్టువులు అని ఏనాడో ఋజువైంది.

ఒక మహావీరుని, చరితార్థుని జీవిత చరిత్రను రూపొందించదలచిన సోదరత్రయంను ఆంధ్రులతో బాటు, యితరులుకూడా అభినందించగలరు.

.........నాగేశ్



'శివ జలంధర యుద్ధం'లో గీతాంజలి

శ్రీధర్‌కు బెటర్ డేస్


"ముత్యాలముగ్గు" సాధించిన అద్వితీయ విజయం, కథానాయకుడు శ్రీధర్‌కు వుత్సాహమైన భవిష్యత్తుకు దారితీసింది.


ఏపాత్రకయినా న్యాయం చెయ్యగల సమర్థత శ్రీధర్‌కు వున్నదని, ప్రముఖులందరూ అంగీకరించారు.

ప్రముఖ చిత్ర నిర్మాతలు పూర్ణచంద్రరావు, చటర్జీ, సత్యనారాయణ ... సూర్యనారాయణగార్లు (సి. పి. ఆర్., సమత, సత్యచిత్ర) శ్రీధర్‌కు మంచి వేషాలు యిచ్చారు.

"నేను మెయిన్ హీరోగానే వెయ్యాలని ఎప్పుడూ అనను, పాత్ర చిన్నదయినా, నటించడానికి స్కోపు వున్న పాత్రయితే, చెయ్యడానికి సుముఖంగానే వుంటాను.

ప్రముఖ దర్శకులు బాపు, శ్రీధర్, వి. మధుసూదనరావు, రాఘవేంద్రరావు గార్లు యిస్తున్న ప్రోత్సాహాన్ని, ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమాభిమానాల్ని నిలుపుకునే ప్రయత్నంలో నేను ఓడిపోను" అన్నారు ఎదుగుతున్న శ్రీధర్.







'ఈతరం మనిషి'లో శోభన్‌బాబు, జయ

శ్రీ చరణ చిత్ర ప్రారంభం

డిశంబర్ ఇరవై రెండున, వాహినీ స్టుడియో ఆరవ ఫ్లోర్ అతిరథమహారథుల సమావేశంతో కలకలలాడింది. ఆనాటి విశేష మేమిటంటే: ప్రముఖ చిత్ర నిర్మాత నాగిరెడ్డిగారు స్విచ్ ఆన్ చెయ్యడానికి, విఖ్యాత నటుడు ఎన్టీఆర్‌గారు క్లాప్ కొట్టడానికి వచ్చారు.

శ్రీ చరణ చిత్ర వారి కొత్త చిత్రం షూటింగు ఆరోజున ప్రారంభమైంది. మొదటి

షెడ్యూలు అయిదురోజులు జరిగింది. రావుగోపాలరావు ... ప్రభృతి పాల్గొన్నారు.

"వసూళ్ల దర్శకుడు" బాపయ్యగారి దర్శకత్వంలో, చక్రవర్తి సంగీత సారథ్యంలో శ్రీ చరణ చిత్ర ప్రారంభించిన ప్రయోగాత్మక

'ఏజంట్ వినోద్'లో రెహానా సుల్తానా




చిత్రానికి తమిళ రచయిత బాలమురుగన్ వ్రాసిన కథ మూలం.

ఈ చిత్రంలో చంద్రమోహన్, జగ్గయ్య, సత్యనారాయణ, రావుగోపాలరావు, జయసుధ, ప్రభృతి ప్రధాన పాత్రధారులు.

శ్రీ చరణ చిత్రను స్థాపించిన గంగాధర్, రాజశేఖరరెడ్డిగార్లకు ప్రముఖ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రమణ్యం అన్నివిధాలా, అన్నిరకాలుగా సహాయపడగలరు. ఆయన ప్రోత్సాహ బలంతోనే శ్రీ చరణ చిత్ర మొలకెత్తింది.

— శ్రీనివాస్

'ప్రేమించి పెళ్లిచేసుకో'లో ఒక దృశ్యం



మా వూరికి వెలుగొచ్చింది
మంచికి కొండంత బలమొచ్చింది...

శ్రీదేవి ఆర్ట్ పిక్చర్స్



కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
పి.చంద్రశేఖరరెడ్డి B.A.,
సంగీతం: **కె.వి.మహదేవన్**

నిర్మాతలు:
పి.బలరామరెడ్డి
యస్.పరంధామరెడ్డి B.A.B.L.,







అన్నపూర్ణ విడుదల

ANNAPURNA

KalaMandir

ఆశ



దూరంనుంచే కిరీటిని చూసి నవ్వింది శారద.

అంతలోనే అతని వాలకం గమనించి కాస్త కంగారుపడింది. మాసిన గడ్డం. సంస్కారంలేని జుట్టు. నిద్రలేమిని సూచిస్తూ ఎర్రబారిన కళ్ళు— జబ్బుపడి లేచినవాడిలా కనిపిస్తున్నాడు.

"ఏమిటలా వున్నావ్ ? ఏమయింది కిరీట్ ?" అంది గాభరాగా.

"ముందు నీ విషయం చెప్పు. నువ్వెందుకని మూడురోజుల నుండి కాలేజీకి రాలేదు ? రోజూ సాయంత్రం మీ కాలేజీ గేటు ముందు కళ్ళు కాయలుకాచేలా ఎదురుచూడడం తప్ప వేరే ప్రయోజనం లేకపోయింది. ఏమిటి యీ మూడు రోజుల్లోనే యింత చిక్కిపోయావ్ ? ఒంట్లో బాగుంటంలేదా ?" బదులుగా ప్రశ్నలవర్షం కురిపించాడు కిరీటి.

చిన్నగా నవ్వింది శారద. "అవును జ్వరం వచ్చింది. గట్టిగా కౌగలించుకుని ఒకపట్టాన వదల్లేదు. అందుకే కాలేజీకి రాలేకపోయాను. మరి నువ్వెందుకిలా అయిపోయావ్ ?"

"ఎందుకా? నువ్వు ఒక్కరోజు కనిపించకపోతే నేనేమయిపోతాను ? పిచ్చివాణ్ణయిపోతాను. మీ యింటిచుట్టూ కూడా కొన్ని వందలసార్లు తిరిగాను. మీ యింటి కెదురుగా వున్న కొట్లో ముప్పై ఏసార్లు సోడాకూడ తాగాను. నువ్వు కనిపించకపోతావా అన్న పిచ్చి ఆశ. అంతే !" ఆమెనే తదేకంగా చూస్తూ అన్నాడు కిరీటి.

శారద మాట్లాడలేదు. ఒక క్షణం అతనివైపు అదోమాదిరిగా చూసి అంది.

"నీకెందుకు నేనంటే అంత పిచ్చియిష్టం కిరీట్ ? ఒకవేళ నేను నీకు కాకుండ అయిపోతే ?"

"అంత మాటనకు శారదా ! నా గుండాగి పోతుంది. నువ్వు లేకపోతే నేను బ్రతుకలేను. మన బంధం యీనాటిది కాదు. కొన్ని జన్మలనాటిది. కొన్నేమిటి? ఎన్నో జన్మల నుండి నిన్ను ప్రేమించి తరించడానికే నేను పుడుతున్నాను." ఉద్వేగంతో అన్నాడు కిరీటి.

శారద నవ్వింది.

ఇద్దరూ నడుస్తున్నారు. కబుర్లు చెప్పుకుంటు న్నారు. వారి నడక భారమనిపించదు. కాళ్ళు నెప్పులుపుట్టవు. ప్రేమ మత్తు అలాంటిది. అందుకే ఎంతోదూరం చెట్టాపట్టాలు వేసుకుని నడిచారు. నదీతీరానికి చేరుకున్నారు. ఎప్పుడూ కూర్చునే ఇసుక తిన్నెపై చతికిలబడ్డారు. ఆ చుట్టుపక్కల ఎవరూ లేరు. చల్లటి పిల్లగాలి మాత్రం వాళ్ళను పలుకరించి ఏవేవో ఊసులు చెప్పాలని తెగ తాపత్రయపడుతోంది.

కాని వాళ్ళిద్దరూ వాళ్ళ ప్రపంచంలో వాళ్ళున్నారు. ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూ తన్మయత్వంలో మునిగి తేలుతున్నారు.

కిరీటి చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అంది శారద.

"నువ్వీ మూడురోజులూ మా కాలేజీ గేటు దగ్గర కాలుకాలిన పిల్లిలా తిరిగిన సంగతి నాకు ముందే తెలుసు."

"ఎలా తెలుసు ?"

"మా మనోరమ చెప్పింది."

"మనోరమంటే ఆ పొడుగాటి అమ్మాయేనా?"

"అవును. నాకున్న ఒకే ఒక్క మంచి స్నేహితురాలు."

"ఆ అమ్మాయికి మన సంగతి పూర్తిగా తెలుసా ?"

"తెలుసు. నేనే చెప్పాను. మా యిద్దరిమధ్య దాపరికాలులేవు. అన్నట్లు నీకో విషయం చెప్పనా ? మా మనోరమకు నువ్వంటే చాల యిష్టం."

"నేనంటే ఎందుకిష్టం ?"

"ఒక ఆడపిల్ల ఒక మగాడంటే ఎందు కిష్టపడుతుంది ?" నవ్వుతూ అంది శారద.

"నీ జోక్ ఏడ్చినట్లే వుంది." తేలిగ్గా నవ్వేసి ఏదో ఆలోచనలో పడ్డాడు కిరీటి.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్ ?"

"ఏమీలేదు. మీ మనోరమకు మాత్రమే మన గురించి తెలిసిన నిజం అందరికీ తెలిసేరోజు ఎప్పుడు వస్తుందా అని ?"

శారద సిగ్గుపడడానికి ప్రయత్నించింది. పడింది. మళ్ళీ కిరీటే అన్నాడు.

"నిజం శారదా ! ఇలా ఎన్నాళ్ళు దొంగచాటుగా కలుసుకోవడం ? నిన్ను త్వరగా పెళ్ళాడేసి నీ ఒళ్ళో తల పెట్టుకుని తీరిగ్గా కలలు కనాలని వుంది."

"అప్పుడుకూడ కలలు కనడమేనా ?"

"అవునుమరి. నువ్వు పిల్లల్ని కంటూవుంటే కనీసం నేను కలలైనా కనొద్దూ ?" చిలిపిగా అన్నాడు కిరీటి.

"ఛీ ! పో !" రెండు చేతుల్తో ముఖం దాచేసుకుంది శారద. కాస్సేపాగి తనే అంది.

"మన ఊహలన్నీ నిజమవుతాయంటావా ?"

"కావూ ? ఎందుకు కావు ? నీ కెందు కొచ్చిందా సందేహం ?"

"ఒకవేళ నేను చచ్చిపోతే ?"

"నేనూ చచ్చిపోతాను. నువ్వు లేవన్న మరుక్షణమే నేనూ ప్రాణాలు విడుస్తాను."

"అంతేనా? షాజహాన్‌లా నాకొక తాజ్‌మహల్ కట్టిస్తావనుకున్నాను." నవ్వింది శారద.

"అవును నిజమే ! నేను చావను. నీకోసం ఒక్కటేమిటి? వెయ్యి తాజ్‌మహల్‌లు కట్టిస్తాను. లోకమంతా మన పవిత్ర ప్రేమ గురించి చాటి మరీ చస్తాను." ఆవేశంతో అన్నాడు కిరీటి.

కిరీటి వంక ప్రేమలో చూసింది శారద.

"నన్నింతగా ప్రేమించే నీ సాంగత్యం లభించడం నిజంగా నా అదృష్టం కిరీట్ !" అంది.

కాని ఆ అదృష్టాన్నే కాదనుకుని కొన్నాళ్ళ తరువాత ఆమె మరో స్థితిపరుడ్ని పెళ్ళాడేస్తుందని కిరీటి అప్పట్లో ఊహించలేకపోయాడు. అతని అభ్యర్థనల్ని త్రోసిపుచ్చి ఆమె తన దారి తాను చూసుకుంది. ఎందుకిలా చేసావని అతడు నిలదీసి అడిగితే ప్రేమ వేరు — పెళ్ళి వేరు. నన్నాట్టే విసిగించకు అని కుండ బద్దలుకొట్టినట్లు చెప్పేసింది.

ఆమె మోసం చేసిందన్న షాక్ నుండి కిరీటి తట్టుకోలేకపోయాడు. రోడ్లవెంట పిచ్చివాడిలా తిరిగాడు. అర్జంటుగా తాగుబోతుగా మారాడు. అతడు తప్పతాగి నడిరోడ్డు మీద తెలివితప్పి పడిపోయినప్పుడు ఆ వార్త మనోరమ శారదకు చేరవేసింది. శారదలో కించిత్తు చలనంకూడ కలుగలేదు. చిన్నగా నవ్వేసి ఊరుకొంది.

ఆ తరువాత కిరీటి పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారయింది. మితిమీరిన తాగుడు మూలంగా ఆరోగ్యం పూర్తిగా చెడిపోగా అతడ్ని టి. బి. శానిటోరియంలో చేర్పించారు మనోరమ పనిగట్టుకుని వెళ్ళి యీ విషయం శారదకు తెలియజేసింది.

"అవును మనూ ! ఆమధ్య మీ కుక్కకు జబ్బు చేసిందన్నావు ? ఎలాగుందిప్పుడు ? బాగా తిరుగుతోందా ?" అంది శారద బదులుగా ఆ శునకరాజంమీద తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ.

ఆ క్షణంలో మనోరమ శారద వైపు చాల ఈసడింపుగా చూసింది. "నీకు నిజంగా హృదయం లేదు. నీవంటి నీచురాలు నా స్నేహితురాలు అని చెప్పుకోవడంకూడ సిగ్గుచేటు." అనేసి చరచరా వెళ్ళిపోయింది.

నీరసంగా మందహాసంచేసి ఊరుకొంది శారద.


ఆ తర్వాత మనోరమ మళ్ళీ శారదను కలుసుకోలేదు. శారదకూ కిరీటి వివరాలేమీ తెలియలేదు. ఈ కథ అప్పటి కంతటితో ఆగిపోయింది. ఆగి కొన్నాళ్ళ తరువాత ఒక పెద్ద పట్నంలో మళ్ళీ మొదలయ్యింది.

ఆ టైమ్‌లో శారద చేతిగడియారంలో టైము చూసుకుంటూ ఒక బస్‌స్టాప్‌లో నిలబడి వుంది. ఆమె ముఖంలో పూర్వపు కళాకాంతుల్లేవు. మనిషి చాల నీరసంగా అగుపిస్తోంది. జీవితంమీద

ముహాలె కోసం?

విజయ్





విసుగు, బస్ రాలేదన్న విసుగు సమ్మిళితమై ఆమె ముఖంమీద ప్రతిబింబిస్తున్నాయి.

అప్పుడే ఆమె నిలబడ్డ బస్‌స్టాప్ పక్కగా వచ్చి ఆగిందో అందమైన కారు. ఆ కారులోనుండి బయటకు దిగిన వ్యక్తిని ఆమె తేలిగ్గానే పోల్చుకుంది. అతడు కిరీటి. కారు బాక్ డోర్ తెరుచుకుని బుట్టబొమ్మలా వున్న పాప కాలు క్రింద పెట్టింది. కిరీటి అక్కడే వున్న ఐస్‌క్రీమ్ బండివాడ్ని పిలిచాడు. ఐస్‌క్రీమ్ తీసుకుని పాప చేతిలో వుంచాడు. పాప కళ్లు ఆనందంతో మెరిసాయి. మరో ఐస్‌క్రీమ్ తీసుకుని కారువైపు నడిచాడు. వంగి లోపలవున్న భార్యకు కాబోలు అందించాడు. అందించి అంటున్నాడు.

"నువ్వు రోజు రోజుకీ మరీ చిన్నపిల్లవయి పోతున్నావ్. ఐస్‌క్రీమ్ కొనిపించడానికి బేబీ ఒకటి వంక దొరికింది నీకు."

ఆమె నవ్వింది. చాల తృప్తిగా గర్వంగా నవ్వింది.

కిరీటి పర్సు తెరిచాడు. అయిదురూపాయల నోటు తీసి ఐస్‌క్రీం వాడి కిచ్చాడు.

"నోటు నలిగిపోయింది సార్! మరొక టివ్వండి!"

కిరీటి చిరాగ్గా చూసా డతడ్ని.

"నాదగ్గర మరో చిన్న నోటు లేదు. వంద నోటుకి చిల్లరుందా?" దర్పంగా అన్నాడు.

ఐస్‌క్రీమ్ వాడు గొణుక్కుని ఆ అయిదునోటే జేబులో వేసుకుని చిల్లరిచ్చాడు.

కిరీటి కారెక్కాడు. మరుక్షణంలో కారు వేగంగా ముందుకు దూసుకుపోయింది.

ఆ కారు సరిగ్గా తన గుండెలమీదనుండే పోయినట్లు ఫీలయ్యింది శారద. గుండెల్లో తెలియని బాధ మరుక్కుమని పొడుస్తోంది. పూర్తిగా ఎదురుచూడని సంఘటన తనని తాను తమాయించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇంకా నయం తనని చూసాడుకాదు. చూస్తే వెటకారంగా నవ్వివుండేవాడేమో? ఏమో?

తన ఆలోచనలను చంపి పాతిపెట్టేయా లన్నంత కోపం వస్తోంది శారదకు. తల గట్టిగా విదిలించింది. ఐస్‌క్రీం బండివాడివైపు చూసింది. "నేనూ ఐస్‌క్రీమ్ తింటాను. తినలేనా?" కసిగా అనుకుంది. అటు నడిచింది. ఐస్‌క్రీమ్ తింటుంటే చల్లగాలేదు. చాలా వేడిగా వుందనిపించింది. తనిచ్చిన పదిరూపాయల నోటు అందుకుని వాడిచ్చిన చిల్లరలో అంతకుముందు కిరీటి యిచ్చిన అయిదు రూపాయల నోటు కూడ వుండడం గమనించింది. నీరసంగా నవ్వుకుంది. ఆప్యాయంగా ఆ నోటును నిమిరింది.

మళ్ళీ కథ మొదలయ్యిన రోజు సాయంత్రం శారద ఆఫీసు నుండి తిరిగివస్తూ ఎదురైన మనిషిని చూసి ఆగిపోయింది.

ఆ మనిషి మనోరమ.

కొన్ని ఏళ్ళ తరువాత కలుసుకున్న స్నేహితురాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో వాళ్ళూ సరిగ్గా అలాగే ప్రవర్తించారు.

మనోరమ శారదను తన యింటికి తీసుకు వెళ్ళింది. తనక్కడ కాన్వెంట్‌లో టీచర్‌గా పని చేస్తున్నానని చెప్పింది. నువ్వింకా పెళ్ళెందుకు చేసుకోలేదన్న ప్రశ్నకు బదులుగా నవ్వింది. నవ్వి శారద సంసారమెలా సాగుతున్నదీ అడిగింది.

శారద ముఖం వివర్ణమయిపోయింది. మౌనంగా నిట్టూర్చింది.

ఆ నిట్టూర్పుకు కారణం చెప్పమని మనోరమ ప్రశ్నలతో వేధించిన తరువాత నీకు చెప్పకపోతే నేనింకెవరికి చెప్తానే మనూ! తప్పకుండా చెప్తానంటూ యిలా చెప్పింది.

"పెళ్ళయిన తరువాత కొంతకాలం వరకు ప్రతి ఆడపిల్ల జీవితం ఎంత కమ్మగా సాగిపోతుందో నా విషయంలోనూ అలాగే జరిగింది. నీకు తెలుసుగా నా భర్తకు చాల ఆస్తి వుందని. ఆయనకు వ్యాపారంలో నష్టం రావడంతో ఆస్తికాస్తా హరించుకుపోయింది. దానికి నేనేమీ బాధపడలేదు. కాని..." ఒక క్షణం ఆగింది.

"కాని..." అని మళ్ళీ మనోరమ రెట్టించ లేదు. మౌనంగా ఊరుకొంది.

మళ్ళీ శారదే మొదలెట్టింది.

"మా పెళ్లి కాకముందే ఆయనకు గాంధర్వ వివాహంలాంటి దొకటి జరిగిందని నాకు తర్వాతే తెలిసింది ఆమెను ఆయన ఒదులుకోలేదు. అది నేను భరించలేను. దాంతో నేను ఉద్యోగంలో చేరాను. ఆయన కప్పుడప్పుడూ నేను గుర్తుకొస్తుం టాను. నాకిలా జరగాల్సిందేలే! నేను చేసిన తప్పుకు అనుభవిస్తున్నాను కిరీటికి నే న్యాయం చేసినా దేవుడు అతనికి మేలే చేసాడు. పెళ్ళాం బిడ్డలతో హాయిగా వున్నాడు."

"కిరీటిని నువ్వు కలిసావా?"

"లేదు. ఒకరోజు నేను బస్‌కోసం ఎదురు చూస్తుంటే భార్యాబిడ్డలతో కార్లో పోతూ కనిపించాడు."

ఇద్దరూ కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయారు.

"శారదా! ఒక మాటడగనా?"

"నువ్వే మడుగుతావో నాకు తెలుసు మనూ! కిరీటికి నేనెందుకలా అన్యాయం చేసాననేకదూ? నీకీ రోజు ఆ విషయంకూడ చెప్తాను. నీ స్నేహితురాలు ఎంత పిచ్చిదో నీకైనా తెలియాలి తెలిసితీరాలి." మనోరమ మాటలకు అడ్డొస్తూ అంది శారద.

"కిరీటిని నేను హృదయపూర్వకంగానే ప్రేమించాను. అతడూ నన్నూ అంత పిచ్చిగా ఆరాధించాడు. కిరీటికి నాపై వున్న ప్రేమకు లోలోనే మురిసిపోతూ నాఅంతటి అదృష్టవంతురాలు మరి వుండదని అనుకుంటూ వుండేదాన్ని.

ఒకరోజు అతడ్ని నేను లేకుండపోతే ఏం చేస్తావని అడిగాను. నేను లేని జీవితం తన కొద్దన్నాడు. నేను కన్నుమూస్తే నాకోసం వెయ్యి తాజ్‌మహల్‌లు కట్టిస్తానన్నాడు. తనూ ప్రాణ త్యాగం చేస్తానన్నాడు. సరిగ్గా అదే క్షణంలో పుట్టింది నాలో ఒక వెర్రి ఆలోచన. నేను దూరమైపోతే కిరీటి పిచ్చివాడైపోతాడని తెలుసు. నాకోసం అలమటిస్తూ తిరుగుతాడనీ తెలుసు. నే నతడ్ని మోసంచేస్తే నా ప్రేమపిచ్చిలో పడి నాకొక చరిత్ర కల్పిస్తాడనుకున్నాను. దేవదాసు, మజ్నూల వంటి అమరప్రేమికుల జాబితాలో అతడు కూడ స్థానం కల్పించుకోగలిగితే పరోక్షంగా ఆ ఖ్యాతి నాకుకూడ దక్కుతుందనుకున్నాను. నా యీ మూర్ఖపు ఆలోచన నన్ను పూర్తిగా కమ్మేసింది. ఊహల్లో విహరించానేగాని నా ఆలోచనలు ఎంత పెడత్రోవను తొక్కుతున్నాయో గ్రహించే పరిస్థితిలో నేను లేను. అందుకే నా ప్రేమను చంపుకుని అతనికి దూరమయ్యాను. మొదట్లో నేనను కున్నట్లు జరుగుతుండడం గమనించి సంతోషించాను. చివరి కేమయింది? నేనే సర్వనాశనమయిపోయాను. నా స్వయంకృతానికి ఫలితం అనుభవిస్తున్నాను. మనూ! నావంటి పిచ్చిది మరొకటి వుండదు. ఉండకూడదు" మనోరమ చేతుల్లో తల దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది శారద. మనోరమ మాట్లాడలేదు. ఆమె నలాగే ఏడ్వనిచ్చింది. శారద వెళ్ళిపోయిన తరువాత తనలో తాను అదోరకంగా నవ్వుకుంది.

* * *

క్లాసులో నుండి బయటకు వస్తూ ఎదురైన కిరీటిని చూసి ఆగిపోయింది మనోరమ.

"మనోరమగారూ! మీరిక్కడా?" నవ్వుతూ పలకరించాడు కిరీటి.

"నన్ను గుర్తుపట్టారా? నేనిక్కడే టీచర్‌గా పని చేస్తున్నాను." నెమ్మదిగా అంది మనోరమ.

"భలేవారే! తెలిసినవాళ్ళ నంత తేలిగ్గా మరిచిపోయేవాణ్ణికాదు నేను."

మనోరమ కళ్ళల్లో చిన్న మెరుపు త్రుటికాలం మెరిసి మాయమైపోయింది.

"మా బేబీని కాన్వెంటులో చేర్పించుదామని

1976లో విడుదలైన చిత్రాలు

చిత్రం	దర్శకత్వం	సంగీతం	చిత్రం	దర్శకత్వం	సంగీతం
వేములవాడ భీమకవి	ఎన్. టి. రామారావు	రాజేశ్వరరావు	నేరం నాదికాదు ఆకలిది (కలర్)	ఎస్. డి. లాల్	సత్యం
పిచ్చిమారాజు (కలర్)	వి. రాజేంద్రప్రసాద్	కె. వి. మహదేవన్	రాజా వెడలె (కలర్)	తాతినేని రామారావు	కె. వి. మహదేవన్
పాడిపంటలు	పి. చంద్రశేఖరరెడ్డి	కె. వి. మహదేవన్	నిజం నిద్రపోదు	రాజశ్రీ	సత్యం
కోటలోపాగా	విఠలాచార్య	జె. వి. రాఘవులు	ప్రేమాయణం	నాగాంజనేయులు	కె. వి. మహదేవన్
యవ్వనం కాటేసింది	దాసరి నారాయణరావు	చక్రవర్తి	ఆదిమానవులు	జి. కె. మూర్తి	సత్యం
అందరూ బాగుండాలి	పి. పుల్లయ్య	మాస్టర్ వేణు	అమ్మా – నాన్న	లెనిన్‌బాబు	చలపతిరావు
ఇద్దరూ ఇద్దరే (కలర్)	వి. మధుసూదనరావు	చక్రవర్తి	పొరుగింటి పుల్లకూర	వి. మధుసూదనరావు	చక్రవర్తి
శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ (కలర్)	చక్రపాణి – బాపు	పెండ్యాల	బంగారు మనిషి (కలర్)	భీమ్‌సింగ్	కె. వి. మహదేవన్
అంతులేని కథ	కె. బాలచందర్	ఎమ్. ఎస్. విశ్వనాథం	పొగరుబోతు (కలర్)	టి. ప్రకాశరావు	కె. వి. మహదేవన్
అయినవాళ్ళు	కె ఈశ్వరరావు	శ్రీరాజ్	పాడవోయి భారతీయుడా	దాసరి నారాయణరావు	కె. వి. మహదేవన్
వింత యిల్లు – సంతగోల	లక్ష్మీదీపక్	శంకర్	వధూవరులు	ఎస్. డి. విజయబాబు	మాస్టర్ వేణు
ఆరాధన (కలర్)	బి. వి. ప్రసాద్	ఎస్. హనుమంతరావు	మా దైవం (కలర్)	ఎస్. ఎస్. బాలన్	కె. వి. మహదేవన్
ప్రేమబంధం (కలర్)	కె. విశ్వనాథ్	కె. వి. మహదేవన్	కొల్లేటి కాపురం (కలర్)	తిలక్	పెండ్యాల
కవిత	విజయనిర్మల	రమేష్‌నాయుడు	మొనగాడు (కలర్)	టి. కృష్ణ	కె. వి. మహదేవన్
మహాకవి క్షేత్రయ్య (కలర్)	ఆదుర్తి–సి.ఎస్.రావ్	ఆదినారాయణరావు	సుప్రభాతం	కె. ఎస్. ప్రకాశరావు	పెండ్యాల
మనుషులంతా ఒక్కటే (కలర్)	దాసరి నారాయణరావు	రాజేశ్వరరావు	పెళ్ళాడే బొమ్మ	చక్రవర్తి	సత్యం
ఆస్తికోసం	గిడుతూరి సూర్యం	ఎస్. హనుమంతరావు	ఆడవాళ్ళు – అపనిందలు	బి. ఎస్. నారాయణ	జి. కె. వెంకటేష్
ఈకాలపు పిల్లలు	లక్ష్మీదీపక్	సత్యం	మహాత్ముడు (కలర్)	గోపీనాథ్	చలపతిరావు
వనజ – గిరిజ	గౌతమ్	టి. చలపతిరావు	మనిషి రోడ్డున పడ్డాడు	సి. వి. రమణ్‌జీ	శంకర్ గణేష్
సెక్రెటరీ (కలర్)	కె. ఎస్. ప్రకాశరావు	కె. వి. మహదేవన్	తూర్పు – పడమర	దాసరి నారాయణరావు	రమేష్‌నాయుడు
నాపేరే భగవాన్ (కలర్)	ఎస్. డి. లాల్	సత్యం	భలే దొంగలు (కలర్)	కె. ఎస్. ఆర్. దాస్	సత్యం
దొరలు – దొంగలు (కలర్)	కె. ఎస్. ఆర్. దాస్	సత్యం	పెళ్ళికాని తండ్రి	పద్మనాభం	శంకర్
మగాడు (కలర్)	ఎస్. డి. లాల్	కె. వి. మహదేవన్	ఒక దీపం వెలిగింది	సింగీతం శ్రీనివాసరావు	ఎస్. రాజేశ్వరరావు
భక్తకన్నప్ప (కలర్)	బాపు	సత్యం	శీలానికి శిక్ష	డి. ఎస్. ప్రకాశరావు	కె. వి. మహదేవన్
నాడు – నేడు	పి. శేఖర్	సత్యం	దేవుడు చేసిన బొమ్మలు	హనుమాన్‌ప్రసాద్	సత్యం
ముద్దబంతిపువ్వు	దాసరి నారాయణరావు	రమేష్‌నాయుడు	అమెరికా అమ్మాయి (కలర్)	సింగీతం శ్రీనివాసరావు	జి. కె. వెంకటేష్
జ్యోతి	కె. రాఘవేంద్రరావు	చక్రవర్తి	దేవుడే గెలిచాడు (కలర్)	విజయనిర్మల	రమేష్‌నాయుడు
అల్లుడొచ్చాడు	కె. ప్రత్యగాత్మ	చలపతిరావు	మంచికి మరో పేరు (కలర్)	సి. ఎస్. రావ్	ఎస్. రాజేశ్వరరావు
మన వూరి కథ (కలర్)	కె.హేమాంబరధరరావు	జె. వి. రాఘవులు	రాజా (కలర్)	కె. రాఘవేంద్రరావు	చక్రవర్తి
ముగ్గురు మూర్ఖులు	మహేష్	చక్రవర్తి	సిరి సిరి మువ్వ (కలర్)	కె. విశ్వనాథ్	కె. వి. మహదేవన్
రామరాజ్యంలో రక్తపాశం (కలర్)	పి. సాంబశివరావు	కె. వి. మహదేవన్	పెద్దన్నయ్య	పి. డి. ప్రసాద్	సత్యం
మాంగల్యానికి మరో ముడి	కె విశ్వనాథ్	కె. వి. మహదేవన్			
సీతా కళ్యాణం (కలర్)	బాపు	కె. వి. మహదేవన్			

—[కళ్యాణి]

తాజ్‌మహల్ కోసం

వచ్చాను. అడ్మిషన్ పూర్తయింది. రేపటినుండి రెగ్యులర్‌గా పంపిస్తాను.'' అన్నాడు కిరీటి.

ముద్దొస్తున్న బేబీని ఎత్తుకుని "నీ పేరేమిటి పాపా!'' అంది మనోరమ.

"స్మిత'' అంది బేబీ మరింత ముద్దుగా.

'రండి' అంటూ టీచర్స్ రూమ్‌లోకి దారితీసింది మనోరమ.

ఆ రూమ్‌లో మరెవ్వరూ లేరు.

'కూర్చోండి' అంది కుర్చీ చూపిస్తూ.

కొన్ని క్షణాలు వాళ్ళేమీ మాట్లాడలేదు.

కాస్సేపటికి కిరీటే అన్నాడు.

"చూడండి మనోరమగారూ! మీరెవరో నాకు తెలుసు. నేనూ మీకు తెలుసు, అయినా మనం మొట్టమొదటిసారి కలిసి మాట్లాడుకునే అవకాశం చివరికి యిలా కలిగింది. మనం ఎవరి ద్వారా ఒకరి కొకరు తెలిసామో ఆ శారద ఇప్పుడీ ఊళ్ళోనే వుంది, మీకు తెలుసా?''

"ఓహో! అలాగా!'' ముక్తసరిగా అంది మనోరమ. కాని లోలోనే ఆశ్చర్యపడింది కిరీటికి ఆ విషయం ఎలా తెలుసా అని.

అందుకే అడిగేసింది.


బాధగా నవ్వాడు కిరీటి. "ఆమె విషయాలు నే నెప్పటికప్పుడు తెలుసుకుంటూనేవున్నాను. ఈమధ్యనే ఆమెను బస్‌స్టాప్‌లో చూసాను. ఆమె నన్ను చూసింది. నేనే చూడనట్లు నటించాను. నిజానికి శారద నక్కడ చూసి చాల చలించాను. అయినా నన్ను నేను అదుపులో పెట్టుకున్నాను. ఆరోజుల్లో ఆమె ఒక్కసారి కనిపిస్తే చాలని వాళ్ళ యింటిచుట్టూ పిచ్చిగా తిరిగేవాడ్ని. ఈరోజున ఆమెను గమనించనట్లే వెళ్ళిపోయాను. ఎందుకో తెలుసా? మనోరమగారూ! నేనిప్పుడు బంధితుడ్ని సంసార బంధంలో కట్టుబడిపోయాను. నా పరిధి దాటి నేను బయటకు రాలేను. అలా చెయ్యడం నాభార్యాబిడ్డలకు అన్యాయం చెయ్యడమేఅవుతుంది.''

నిజానికి నన్ను తిరస్కరించి శారద ఏం బావుకుంది? ఉన్నట్లుండి తన మనసు మార్చుకుని నన్నెందుకు తృణీకరించిందన్న విషయం నా కిప్పటికీ ఒక శేష ప్రశ్నగానే మిగిలిపోయింది. బహుశా జీవితంలో ఆ ప్రశ్నకు సమాధానం తెలుసుకోలేను. తెలుసుకోవడానికి ప్రయత్నించే సాహసమూ చెయ్యలేను.'' బరువుగా నిట్టూర్చాడు కిరీటి.

మనోరమ పెదవి విప్పలేదు. అతడు చెప్పే దంతా వింటూ కూర్చుంది.

"ఇక నేను వెళ్తాను మనోరమగారూ! మళ్ళీ కలుద్దాం'' లేచాడు కిరీటి.

అతడు కనుమరుగయిన తరువాత వేదాంత ధోరణిలో చిన్నగా నవ్వుకుంది అవివాహితగానే మిగిలి పోయిన మనోరమ.



సారీ!

ప్రతాప రవిశంకర్

గీతాకేఫ్ దగ్గర నిల్చున్నాడు సుబ్బరాజు. అతని చేతిలో సిగరెట్ సగంవరకు కాలివుంది. అతని చూపులు మెయిన్‌రోడ్డు మీదికి వున్నాయి. నలభై నిముషాలక్రితం సుబ్బరాజు అక్కడికి వచ్చాడు. నలభై నిముషాల్లో పది సిగరెట్లు కాల్చాడు.

ఓసారి చేతినున్న వాచీకేసి చూసుకున్నాడు ఐదూనలభై దాటుతోంది. చివరిదమ్ము పీల్చి సిగరెట్ పీకను నేలతో చిలుగ్గొట్టాడు.

ప్యాంట్‌జేబులో నించి సిగరెట్ పాక్ తీశాడు. కాని అందులో సిగరెట్లులేవు. పక్కనేవున్న కిళ్ళీకొట్లో ఇంకొక సిగరెట్ పాకెట్ కొన్నాడు. ఓ సిగరెట్ తీసి వెలిగించబోతుండగా గబగబా నడచివస్తున్న మాలతి కనిపించింది. ఎర్రచీరమీద ఎంబ్రాయిడరి పువ్వులు. అదేరంగు బ్లౌజు. చిరునవ్వు నవ్వాడు సుబ్బరాజు.

మాలతి నవ్వింది. కాని ఆ నవ్వులో సుబ్బరాజుకి విషాదం కనిపించింది. ఆమె ముఖం వాడిపోయి వుంది.

ఇద్దరూ గీతా కెఫ్ ఫామిలీరూములోకి నడిచారు. ఎదురెదురుగా కూర్చున్న ఓ నిముషం తర్వాత "సారీ ..లేటయింది" నొచ్చుకుంటున్నట్టు అన్నది మాలతి.

"ఫర్వాలేదు ... ఎందుకలా వున్నావ్ ?" అడిగాడు సుబ్బరాజు.

"ఈరోజు చాలా చెడ్డరోజు"

"ఏం...ఇప్పుడేమయింది ?"

"నీకో దుర్వార్త చెప్పబోతున్నాను"

"ఏమిటి ?"

"నా పెళ్ళి నిశ్చయమయింది" చిన్నగా చెప్పింది మాలతి. ఆమె ముఖం విచారంగా వుంది.

"నిజం!" నమ్మలేనట్లు అడిగాడు సుబ్బరాజు. అతని ముఖం నిండా ఆశ్చర్యం.

"సారీ.రాజా. ఈ వార్త నీ గుండెలను పగల గొడుతుందని నాకు తెలుసు. కాని ఏం చెయ్యను? ఇది నిజం.. నేను ఆడదాన్ని. అశక్తురాలిని.. మన పెళ్లి విషయం ఇంట్లో చెప్పాను. ఇంతెత్తునలేచారు. నిన్నుచేసుకుంటే అమ్మ నూతిలో దూకుతానన్నది. నాన్న, అన్నయ్య నీ అంతం చూస్తామని బెదిరించారు. వారిని ఎదిరించే ధైర్యం నాకులేదు క్షమించు రాజా.. నా పరిస్థితి అర్థంచేసుకో:. ప్లీజ్" దీనంగా ముఖం పెట్టి అన్నది మాలతి.

సుబ్బారాజు ఏదో మాట్లాడబోయేంతలో సర్వరు వచ్చాడు.

నీరసంగా "రెండూ బ్రూ కాఫీ' 'అన్నది మాలతి. సర్వరు వెళ్ళిపోయేడు. మాలతికి సుబ్బరాజు కృంగిపోతున్నట్లు కనిపించాడు.

ఐదు నిముషాల వరకు ఇద్దరూ మాట్లాడుకోలేదు.

తర్వాత సర్వరు కాఫీ కప్పులను టేబిల్ మీద పెట్టిన చప్పుడుతో ఈ లోకంలోకి వచ్చారు. చెరోకప్పు తీసుకున్నారు.

"నన్ను వదిలి మరెవర్నో చేసుకొని నువ్వు బ్రతగ్గలవా?" అడిగాడు సుబ్బరాజు.

"ఏంచెయ్యను?...తప్పదు..నాకూ బాధగానే వుంది. ఎన్ని కలలు కన్నాను? మనిద్దరం ఏదో పాపం చేసి వుండాలి. అందుకే విడిపోతున్నాము. కనీసం వచ్చే జన్మలోనైనా."
ఆ తర్వాత మాలతి మాట్లాడలేదు.

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి. వి. - హుబ్లీ.

నాకు మా మేనమామ కుమార్తెతో వివాహమయింది. ఆమెకు చిన్నతనములో 'పోలియో' వచ్చినది. మామూలుగా నడుస్తుంది. 'పోలియో' వంశపారంపర్యముగా వచ్చే వ్యాధా? ఆమె వంశములో ఎవరికీ లేదు. మాకు పుట్టబోయే పిల్లలకి ఈ వ్యాధి సంక్రమించే అవకాశమున్నదా?

"పోలియో" రోగం ఏ మాత్రం వంశపారంపర్యంగా వచ్చేది కాదని ఏ విధమైన అనుమానం లేకుండా చెప్పవచ్చును. ఈ విషయాన్ననుసరించి మీకు కలుగబోయే పిల్లలకి ఆ రోగం సంక్రమిసుందనే అనుమానానికి తావు లేదుగా!

కానీ ఒక్కమాట! చంటి పిల్లలలో ఈ రోగం రాగల అవకాశాలు ఎక్కువ కాబట్టి ఈ రోగకారక వైరస్‌లు పిల్లల శరీరములోకి ప్రవేశించి తద్వారా పోలియో రోగం ఏర్పడితే— అది వంశపారంపర్యంగా వచ్చిందనే అనుమానం కలగటం తప్పనీ, మామూలుగా ఈ రోగం కూడా వచ్చిందని అనుకోవాలి.

వి ఎస్. ఎల్. - విజయనగరం

మా పెద్దబ్బాయికి 13 సం. లు ఆరోగ్యముగా వుంటాడు. కానీ కాళ్ళు ముడుచుకుని మఠం వేసుకొని కూర్చోలేడు. భోజనము చేసేటప్పుడు ముందుకు వంగినప్పుడు నొప్పులు, నడుం నొప్పి అని బాధపడతాడు. పైకి వాపు లేదు.

కొందరికి కొన్ని కీళ్ళ నిర్మాణంలో పుట్టుకలోనే ఏర్పడే కొన్ని లోపాలవల్ల ఆ కీళ్ళు సాధారణంగా చేయగలిగే పని తనాలకన్నా తక్కువ పనితనం కలిగి ఉండటం ముఖ్యంగా మడవటం, జాపటం [ఫ్లెక్షన్— ఎక్స్‌టెన్షన్] మొదలయిన మామూలుగా కూర్చోలేక పోవటం, నడవలేక పోవటం జరుగుతుంది. కీళ్ళలోపలి "లిగమెంట్స్" అనబడే కండలు పొట్టివైతే ఇలా జరుగవచ్చును.

ఇలా మాత్రమే గాకుండా, స్థూలకాయం గలవారికి, ఎక్కువగా నడక మొదలయిన వ్యాయామం చేయవలసిన అవసరం లేనివారికి ఇలా కీళ్ళ కదలికలలో అవరోధాలు ఏర్పడవచ్చును.

ఆ భాగాలను క్రమక్రమంగా వ్యాయామము చేయడం ద్వారా, అక్కడి కండరాలను సడలింప చేసినట్లయితే పరిస్థితిలో చాలా మటుకి మార్పు వస్తుంది. ప్రకృతి సిద్ధమైన శరీరోపయోగాలని సక్రమంగా వాడబడటానికే గాని, నిరుపయోగపరచటం ద్వారా దానిని అణగద్రొక్కితే ఇలాజరిగే అవకాశం ఎక్కువ.

వై. ఆర్ బి - కలకడ

నాకు ఏడాది వయసప్పుడు తల్లో పుండులేచింది. తెల్లని చీము కారుతూ 5 నెలలు బాధ పెట్టింది. మందులవల్ల పుండు మానింది. ఎడమ చేయి భుజము వద్ద కీలు కొద్దిగా జారింది. చేయి చలనం లేకుండా పోయింది. ఇప్పుడు కొంచెము నయముగా వున్నది. నాలుగు నెలల క్రితం రెండు మార్లు తెలివి తప్పి పడిపోయాను. ఆ సమయములో ఒక ప్రక్క కాలూ, చెయ్యి లాగుతాయి.

మీకు ఉన్న రోగం— ప్రస్తుతానికి ఎపిలెప్సీ [అంటే అపస్మారం] గానీ, దానికి సంబంధించిన రోగాలు కాని కాదు. మీ తలలోని చీము కారిన పుండు నుంచి రక్తనాళాల ద్వారా ఆ చీము మెదడులోని రక్తనాళాలలోనికి ప్రవేశించి మెదడులోని కొన్ని ముఖ్య భాగాలలో అడ్డు పడటమో లేక ఆయా చోట్ల చీము ఏర్పడేలా చేయుటమో జరగడం వల్ల ఇలా ఏర్పడిందని నా అభిప్రాయం. ఒక వైపు కాలూ— చెయ్యి లాగటం అనేదిస్పృహ తప్పటం అనేవి పైన వ్రాసిన వాటిని పటిష్టం చేస్తున్నాయి. ఒక వైపున మాత్రం చేయి కాలు లాగటం వల్ల మెదడులోని అర్ధభాగం మాత్రం [కుడికాలు, చెయ్యి అయితే— మెదడు ఎడమవైపు అర్ధభాగం] రోగానికి గురి అయిందని తెలుస్తున్నది. మీరు మీ ఊరికి దగ్గరలో ఉన్న మంచి వసతులు గల ఆస్పత్రులలో న్యూరో ఫిజిషియన్‌లని కలుసుకుని సంప్రదించడం ఉత్తమం ఇకనైనా ఆలస్య చేయకుండా చికిత్స చేయించుకొంటే ఇక మీదట రానున్న అవాంతరాలను ఆపవచ్చు.

(49 వ పేజీ చూడండి)

సారీ!

"ఇంతకీ నిన్ను చేసుకునే ఆ అదృష్టవంతుడు ఎవరూ?"

'మా మేనత్త కొడుకు జగన్నాథ్"

"ఆంధ్రా బ్యాంక్‌లో గ్రేడ్ తీ ఆఫీసరని చెప్పావ్. అతనేనా?"

"అవును" అన్నది.

"వాళ్ళు మంచి ఆస్తిపరులు గదూ?"

తల వూపింది

సుబ్బరాజు కప్పును టేబిల్ మీద పెట్టాడు నిమిషం తర్వాత "ఒక రకంగా నీకు మంచి జరిగింది" అన్నది మాలతి.

"ఏ విధంగా?"

"నీకు పెళ్ళి కావలసిన చెల్లెలు వుంది. మనిద్దరం పెళ్ళి చేసుకుంటే నీకు కట్నం రాదు ఇప్పుడు మరో అమ్మాయిని కట్నంతో పెళ్ళి చేసుకోవచ్చు ఆ కట్నంతో మీ చెల్లెలి పెళ్ళి చెయ్యవచ్చు" అన్నది.

మాట్లాడలేదు సుబ్బరాజు.

"బహుశ ఇక ముందు మనిద్దరం కలుసుకోమేమో. ఇదే చివరిసారి కావచ్చు" అన్నది మాలతి.

"అందుకే చివరిసారిగా నీకో నిజం చెబుదామనుకుంటున్నాను" అన్నాడు సుబ్బరాజు.

ఏమిటన్నట్టు ఆశ్చర్యంగా చూసింది మాలతి.

"సారీ...మాలతీ...నేను నిన్ను ప్రేమించలేదు. నటించాను. నీ మనసును నేను ఎప్పుడో చదివాను. నీకు నామీద ప్రేమ లేదని నాకు తెలుసు. ఓ మంచి రచయితగా ఈ మనుషుల్లో నాకు ఎటువంటి గౌరవముందో తెలుసుకొని సరదాగా నాతో పరిచయంపెంచుకున్నావు. ప్రేమ లేఖలు వ్రాశావు. నేను రాసిన ఉత్తరాలను నీ స్నేహితులకు చూపి ఓ రచయిత నాకు ప్రేమలేఖలు రాశాడని చెప్పి వారి మధ్య నీ స్థానాన్ని మరికొంత పెంచుకున్నావు నీ క్లాసుమేటు వసుంధర నాకు వరుసకు చెల్లెలవుతుందని - ఆ అమ్మాయిని ఎప్పటి కప్పుడు నీ స్నేహితులకు నువ్వు నా గురించి చెప్పేమాటలను నాకు చెబుతోందని నీకు తెలీదు. నీ పెళ్ళి జరిగే వరకూ నా జీవితంతో ఆడుకోవా లనుకున్నావు. నేను నిజంగా ప్రేమించివుంటే ఇప్పుడు ఎంత కుమిలిపోయేవాడిని? ఏమైనా నీకంటే బాగా నటించగలిగి నందుకు నన్ను నేనే అభినందించుకుంటున్నాను. అన్నట్టు మాలతీ.. నా పెళ్ళి సెటిలయ్యింది.. మరో వారంరోజుల్లో జరగబోతోంది. నువ్వు తప్పకుండా రావాలి.. డోన్ట్ మిస్.." అంటూ ప్యాంటు జేబులోనించి శుభ లేఖ తీసి మాలతి ముందువుంచి సర్వరు ఇచ్చిన బిల్లు తీసికొని గబగబా బయటకు వెళ్ళి పోయేడు సుబ్బరాజు.

ఊహించని మలుపుకు మాలతికి మెదడంతా మొద్దు బారిపోయింది. అవమానంతో ఏడుపు వచ్చింది. సుబ్బరాజు అంతతుణ్ణంగా తనమనసును, ఆలోచనలను చదివి తనకంటే బాగా నటించినందుకు ఆమె హృదయం ఎవరో బలవంతాన కోసినట్టు గిలగిల్లాడిపోయింది.

కొంచెం సేపటి తర్వాత కర్చీఫ్‌తో కన్నీటిని తుడుచుకుని సుబ్బరాజు శుభలేఖను అక్కడే వదిలి నీరసంగా బయటకు నడిచింది మాలతి.

శ్రీధారకన

ముర్రాల ఇందిరారఘు

(గత సంచిక తరువాయి)

"బాగుందండీ మీరు యింక పేషంట్లని ఏం చూస్తారు ఆడవారికివ్వ వలసిన మందులు మగవారికిచ్చి లింగ భేదాలు మార్పు చేస్తున్నారన్నమాట." శ్రీమతి చిరునవ్వు చిందించింది, అందంగా, ఆకర్షణీయంగా ముస్తాబయిన భార్యను చూస్తూ "ఆ కళ్ళల్లోని చిలిపితనం, పాలుగారే చెక్కిళ్ళు, అమాయకంగా చూస్తున్న నిన్ను చూడగానే నాకు యింత బంగారు బొమ్మ భార్య అవటం ఎంత అదృష్టం అనిపిస్తుంది. నిన్ను విడిచి నేను ఒక్క క్షణం వుండలేను" అంటూ ఆమెను ముద్దులతో ముంచివేయ పొగాడు రఘు.

ఫోను మ్రోగడంతో మెలుకవ వచ్చింది మాలతికి. ఎంతటి తీయటికల! రఘుని తలుచు కుంటూ నిద్రలోకి జారిన మాలతికి రఘును తనభర్తగా వూహించు కోవటంతో అలాంటి కలే రావటం మరింత ఆనందాన్ని కలిగించింది. కలలో భార్యస్థానంలో వుందితనే అన్నమాట వాస్తవంలో అనుభ వించలేనిది కలలోనైనా అనుభవించింది మాలతి అదే ఆమెకు తృప్తి నిచ్చింది.

రఘుకికూడా పెండ్లిఅయి భార్యాబిడ్డలతో కాపురం చేస్తూ, నన్నుమర్చిపోయి వుండవచ్చు రఘుని ఒక్కసారి చూడాలని వున్నా ఎక్కడ వున్నాడో.

అలా రఘును గురించి ఆలోచిస్తూ పడుకున్న మాలతికి గాలివాన లాగా వచ్చిన గంగాధర్‌ని చూసే సరికి వూహలు తారు మారయ్యాయి.

"నాకు పది వేలు కావాలి" సోఫాలో కూర్చుంటూ గంగాధర్ అన్నాడు.

"ఎందుకు?" నీరసంగా ప్రశ్నించింది మాలతి.

"నీ కనవసరం" కోపంగా అన్నాడు గంగాధర్. అది అతనికి అలవాటై పోయింది.

"మీ బ్యాంకులో వున్నదిగా?" మాట మార్చింది మాలతి.

"బేంకులో డబ్బు ఎప్పుడో అయి పోయింది."

"నా దగ్గర మాత్రం ఎక్కడిది" డిఫెన్సు లాయరులా అంది మాలతి.

"నీ నగలు వున్నాయిగా?" పి. ఐ. డి. లా గంగాధర్ అన్నాడు.

"బేంకులో పది వేలు ఎవరికిచ్చారు?"

వాదనకు దిగినట్లే మాలతి అంది.


"నేను సంపాదించే సంపాదన ఏం చేస్తున్నారు? డబ్బు కనపడంగానే 'మాలతీ బేంకులో వేస్తా'నని తీసుకు వెళతారు, అదంతా ఏమైనట్లు? మీరు ఎందుకండీ అలా ఖర్చుపెట్టి, నన్ను బాధ పెడతారు" నిస్సహాయ స్థితిలో వున్న మాలతి నీరసంగా ప్రశ్నించింది.

"ముందు నీ నగలు ఇస్తావా ఇవ్వవా?" కోపంగా ప్రశ్నించాడు గంగాధర్,

"నేను యివ్వనంటే మీరు ఏమిచేస్తారో నాకు తెలియందికాదు. విసిగిపోయిన నన్ను యింకా ఎందుకు బాధపెడతారు," మాలతి అంది.

"కారు అమ్మేస్తాను," అని విసురుగా వెళ్ళిపోయాడు గంగాధర్.

కొన్ని రోజులుబరువుగా గడిచి పోయినాయి.



జీవితంతో పోరాడ లేక పోతుంది మాలతి. స్త్రీకి కష్టాలు తప్పవేమో అనిపిస్తుంది. ఎన్నో ఆశలతో అత్తవారింట్లో అడుగు పెట్టిన స్త్రీ ఎన్నో ఎదురు దెబ్బలు తిని ఆత్మహత్య

ఓతార కథ

చేసుకోవటానికి ప్రయత్నిస్తుంది యీ సంఘంలో. అది తరతరాలుగా జరుగుతున్నదని

జరిగినకథ 3 : సినీతార

మాలతిని కలిసి మాట్లాడుతుంది దమయంతి. ప్రకాష్ దమయంతి భర్త. గతంలో చిన్ననాటి స్నేహితుడు రఘుని పెళ్ళి చేసుకోవాలనుకున్న మాలతి కోర్కెను నిరాకరించి త్రాగుబోతు జమిందారు గంగా ధరంతో వివాహం జరిపిస్తుంది తల్లి పార్వతమ్మ. ఆస్తి నాశనంచేసి మాలతిని సినీతార జేస్తాడు గంగాధరం. పుట్టబోయే తన బిడ్డను సినిమాల్లో చేర్పించమని కోరుతుంది దమయంతి ప్రకాష్‌ని.

కొందరిజీవితాలు సాఫీగా సాగిపోతాయి. కొందరు వారిజీవితాలను వారే నాశనం చేసుకుంటారు.

మాలతి లాంటి స్త్రీలు ఎంతో మంది జీవితాలతో పోరాడి విసిగి పోయినవారు లేక పోలేదు.

రాలిన పూలుగా మారుతారువారు. వారి జీవితాలను చూచి బయటివారు మురిసి పోవటం తప్ప వారికి ఏనాడు మనశ్శాంతి వుండదు.

మాలతికి జీవితంమీద పెద్ద ఆశలులేవు. కొడుకు "దీపక్" జీవితం ఏమై పోతుందోననే ఆవేదనతప్ప. ఒకవేళ తను ఏదైనా అయితే బాబు బాధ్యత ఎవరు వహిస్తారు, అనేది ఆమె బాధ. చివరి ఘడియల్లోనైనా రఘుని చూడగలననే ఆశ ఆమెలో నశించి పోసాగింది.

అనుకోని విధంగా మాలతి ఒకరోజు హాస్పటల్ లో రఘుని చూచి ఎంతో ఆనందంతో పొంగిపోయింది.

"రఘూ" అని పిలిచింది.

"ఓ! మాలతీ నువ్వా" అని దగ్గరకు వచ్చాడు "గుర్తున్నానా మాలతీ" రఘు నవ్వుతూ అన్నాడు.

"నిన్ను మరచింది లేదు– కన్నుమూసింది లేదు–" మాలతి నటనానుభవంతో అందిలేని నవ్వు తెచ్చుకుంటూ.

"సినిమా నటివనిపించావు" రఘుఅన్నాడు.

"నేను ఎప్పుడైనా గుర్తుకు వచ్చేదాన్నా రఘూ" అంది మాలతి.

"నీవు గుర్తుకు రావటం ఏమిటి, నీ అభిమానిని నేను. నీవు పెద్దహోదాలో వున్నావు.

నన్నుమర్చిపోయి వుంటావని అనుకున్నాను. నిన్ను కలుసుకోవాలని చాలా ప్రయత్నించాను. జమిందారుగారి శ్రీమతివి. అందులోను గొప్పసినిమానటివి అందుచేత కలుసుకోలేదు'' రఘు అన్నాడు.

''నీవు యిక్కడ వున్నావేమిటి,'' మాలతి అడిగింది.

''నేను యిక్కడ డాక్టర్‌గా పని చేస్తున్నాను.''రఘు సమాధానం.

''నేను కార్డియాలజీ సెక్షనుకు చెకప్ చేయించుకోవటానికి వచ్చాను'' అన్నది మాలతి.

''నేను కార్డియాలజీ ఛీఫ్‌ను.'' అన్నాడు రఘు.

''మరి మొన్న నేను వచ్చినప్పుడు నీవు కనపడలేదేమిటి?'' మాలతి అడిగింది,

''నా అసిస్టెంటు నిన్ను చూడటం చేత నేను నిన్ను చూడలేదన్నమాట. పోనీలే మనం యిలా కలుసుకున్నాం సంతోషం.'' చిరునవ్వుతో కూర్చోమని అడిగాడు.

''రఘూ నీకు పిల్లలెంతమంది'' మాలతి మార్దవంగా అడిగింది.

''లేరు'' రఘు ముక్తసరిగా అన్నాడు.

''అదేమిటి, డాక్టర్‌గారి భార్యకి పిల్లలు లేకపోవటం చాలా వింతగా వుందే'' ఆశ్చర్యంగా అడిగింది మాలతి.

''డాక్టరు భార్యలు మాత్రం మనుషులు కారా'' అన్నాడు రఘు.

''మనుషులేకాని, మనుషుల మధ్య తేడాలు వున్నాయి కదా !'' మాలతి అదోలా అంది.

''ప్రకృతికి సంబంధించి నంతవరకు మీకు, మాకు తేడాలు లేవు. సినిమా జీవితంలో వుంటే వుండవచ్చు'' చెణుకు విసిరాడు రఘు.

''చచ్చిన పామును చంపటానికి ప్రయత్నించకు రఘూ'' బతిమాలింది మాలతి.

''చచ్చేవారినైనా బతికించటం మా వృత్తి ధర్మం. చంపటం మా వృత్తికి విరుద్ధం తెలుసా'' రఘు ఆమె కళ్లలోకి చూస్తూ అన్నాడు. మాలతికి తన చిన్ననాటి చిలిపి చేష్టలు గుర్తుకువచ్చి చిరునవ్వు తెచ్చుకుంది.

''అసలు విషయం చెప్పు రఘూ''

''లేదు మాలతి. నా కసలు పెండ్లి కాలేదు. బ్రహ్మచారిగానే వున్నాను. అంత వరకు చాలా యింకా ఏమైనా వివరాలు కావాలా?'' రఘు ఆప్యాయతగా ఆమె కళ్ళలోకి చూచాడు.

''చాలా చిత్రంగా వుంది రఘూ. నేను వూహించిన దానికి, నీవు చెప్పినదానికి కలయక లేదు'' అనుకోకుండా ఆలోచనలో పడింది మాలతి.

''నాకు వున్నది ఒకటే మనస్సు. అది ఒకరికి అంకితమైపోయింది, మరల పెండ్లి చేసుకుని, మనస్సు ఒకచోట, మనిషి ఒక చోట, అది నా విషయంలో జరిగేది కాదేమో ననిపించింది. పెండ్లి విరమించుకున్నాను. ఈ ప్రపంచంలో పుట్టినందుకు బ్రతకాలి కదా అని కాలం వృధా చేయకుండా ప్రజా సేవలో నా జీవితాన్ని గడపాలని ఒక నిర్ణయం తీసుకున్నాను. చిన్నప్పటి, తీయటి మధుర స్మృతులు నీలాగా చెరుపుకోలేక పోయాను. పెండ్లి చేసుకుని ఇంకొక ప్రాణిని మధ్య పెట్టి జీవితం గడపటానికి నేను ఇష్టపడలేదు. స్త్రీ తన భర్త మనసులో ఇంకొకరికి స్థానం వున్నదని తెలిసిననాడు, ఆ

మగువ మనస్సు ఎంత కుమిలి పోతుందో నీకు తెలియనిది కాదు సినీ జీవితంలో చాలా నటించి వుంటావు. నటన చేతకాని మా లాంటి వారం వేరు కదా! అందుకని ఈ జీవితం యిలా వెళ్ళిపోవలసిందే'' అని రఘు వేడిగా నిట్టూర్చాడు.

''నేను పెండ్లి చేసుకొని నరకాన్ని అనుభవించాను, నేను ఎంతో కాలం బ్రతకను. నా చివరి ఘడియల్లో నీ దగ్గర ఒక మాట తీసుకుందామని అనుకుంటున్నాను'' మాలతి ఆవేదనతో అంది. ఆమె ముఖంలో నిస్పృహ, నిరాశ నీడుగా కనిపించాయి పైకి కనబడే అంత ఆనందం ఆమెలో లేదని రఘు గ్రహించాడు ఆ క్షణాల్లో.

''ఏమిటో చెప్పు మాలతీ, నేను చేయగలిగిందైతే తప్పక చేస్తాను'' రఘు నిండు మనస్సుతో అన్నాడు.

''నా కొడుకు దీపక్‌కి నీవు గార్డియన్‌గా వుండాలి'' అంది మాలతి

''తండ్రి వుండ నేనెందుకు మాలతీ'' ఆశ్చర్యం, ఆనందం రెండు అతనిని ఆవరించాయి.

''ఆయన పెంపకంలో అయితే గుర్రపు పందాలు, పేక, అన్ని అవలక్షణాలు అలవడతాయి. నా బాబు, నీ నీడలో పెరిగితే నాకు సంతృప్తి ఏమంటావు రఘూ'' ప్రశ్నించింది మాలతి

''నీవు నూరేళ్ళు బతుకుతావు నీ బిడ్డ భవిష్యత్తు నీవే దిద్దుకుంటావు నీకా భయం ఏమి అక్కరలేదు మాలతీ'' అన్నాడు రఘు.

త్వరలో

సంఘ పురాణం

ప్రారంభం!

ఓతార కధ

''నీ చేతుల్లో నా జీవితం సురక్షితం అని తెలుసు. కాని బ్రతుకుమీద ఆశలేని నాకు బ్రతుకే భారంగా తయారు అయింది. ఆశలన్నీ అడియాసలయ్యాయి.'' మాలతి భారంగా నిట్టూర్చింది.

* * *

బరువుగా నిండుగా నడుస్తున్న దమయంతిని చూస్తూవుంటే ప్రకాష్‌కి చాలా చిత్రంగా వుంది. పరుగేతప్ప నడవటం తెలియదేమో అన్నట్లుగా నడిచే దమయంతి, యిప్పుడు నిదానంగా నడుస్తోంది.

ఒకరోజు దమయంతికి నొప్పులు రావటంతో, అక్కడ మంత్రసానులు ఎంతో ప్రయత్నంచేశారు, కానీ కాన్పు కాలేదు. హైదరాబాద్ తీసుకొని వెళ్ళమని వాళ్ళు సలహా యివ్వటంతో ప్రకాష్ దమయంతిని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో జాయిన్ చేశాడు, ఆపరేషన్ చేసి బిడ్డను తీయాలని చెప్పినాళ్ళు సిజేరియన్ చేసి బిడ్డను తీసారు. బిడ్డని తల్లిని స్పెషల్ రూముకు తీసుకొని వచ్చారు

దమయంతికి యింకా తెలివి రాలేదు. ప్రకాష్ దమయంతి మంచం దగ్గరే వున్నాడు.

కళ్ళు తెరిచిన దమయంతికి భర్త, అత్తగారు, తల్లి, తండ్రి, అందరూ కనపడ్డారు గాని పక్క మీద ''పాప'' కనిపించలేదు.

మాతృత్వంలో వున్న మహత్వమేమోగాని స్త్రీ తన ప్రాణాన్ని కూడా లెక్కచేయక బిడ్డల కొరకు తాపత్రయ పడుతుంది. పెరిగి పెద్దవారైన అడ్డాలు తెంచుకొనిపోయే బిడ్డలను గురించి ఎవరు ఆలోచించరు. ''నీవు కోరుకున్నట్లు పాపే పుట్టింది దమయంతీ'' ప్రకాష్ వికసించిన ముఖంతో అన్నాడు.

ఒక్కసారి చూపెట్టండి, దమయంతి అడిగింది ''నీవు కొంచెం పాలు తాగవమ్మ దమయంతీ'' తల్లి బలవంతం చేసింది.

పాపను చూసిన దమయంతి ''అచ్చం సినిమా తారలాగా వుంటుందంటారా?'' ప్రకాష్‌ని అడిగింది, వికసించిన విరజాజి లాంటి ముఖంతో. ''తారలకన్నా అందంగా వుంటుంది.'' ప్రకాష్ లాలనగా దమయంతి ముఖంలోకి చూస్తూ అన్నాడు.

చాలెండర్రా, ''గంటల పిల్లను పట్టుకొని సినిమా యాక్టరా, డాక్టరా అని తర్జనభర్జనలేమిటిరా'' ఆ సంభాషణ అక్కడితో తుంపివేసింది వర్ధనమ్మ.

బిడ్డలు పుట్టగానే ఎవరి పోలిక అని అమ్మలక్కలు అక్కడికక్కడే నిర్ణయించటం సంఘంలో పరిపాటి. వాని వరసలను బట్టి నాదులాడుకోవటం కూడా సరదా అనే చెప్పాలి.

* * *

ఒక రోజు రఘు డ్యూటీలో వున్నప్పుడు మాలతిని అపస్మారక స్థితిలో తీసుకువచ్చారు. గుండెపోటు రావటంతో, మనిషి నీలంగా అయిపోయింది. గుండె 'ఎన్‌లార్జి' అయింది. వెంటనే ఆపరేషన్‌కి ఏర్పాటు చేసి, మాలతి భర్త కోసం కబురు చేశాడు రఘు. ఎమర్జన్సీ వార్డులో నరక యాతన పడుతున్న మాలతికి, ఆపరేషను చేశాడు రఘు. ఐనా మాలతి బ్రతకదనిపించింది రఘుకి.



ఆక్సిజన్ పెట్టారు అడావుడిగా మాలతి భర్తకి ఫోను చేశాడు రఘు. అటు నుంచి వచ్చిన సమాధానం విని, నోట మాట రాలేదు రఘుకి.

''నాకు పని వుంది. ఇప్పుడు రావటానికి వీలు పడదు. రేపు వుదయం వస్తాను. అయినా నన్ను కాదని బాబుకి గార్డియన్‌గా నిన్ను పెట్టిందిగా, నిన్ను చూసుకునే అది అలా చేసింది. ఎవరు దిక్కు లేదని అనుకుంటున్న దానికి నీవు కనపడేసరికి, ఎడారిలో 'నీటి పట్టు' లాగా భావించింది. బాబుని మాత్రం పనిమనిషితో పంపుతాను నేను వుదయం వస్తాను'' అంటూ ఫోను పెట్టేశాడు గంగాధర్.

(ఇంకా వుంది)


అయోమయంలో పడ్డ పోలీసు కుక్క


కోయంబత్తూరులో ఇ. ఎస్. ఐ. ఆసుపత్రిలో డాక్టరు జకీయాఖలీల్ అనే ఆవిడ ఆసుపత్రిలో పనయ్యాక రాత్రి యింటికి వచ్చి (21 వ తేదీ) పడుకోబోయేముందు చేతి బంగారు గాజులూ, వాచీ తీసి మంచం పక్కనున్న కిటికీ వారగా వుండే బల్ల మీద పెట్టి నిద్రపోయి, తెల్లారి చూస్తే అవి లేవట. ఆవిడ పోలీసులకు తెలియజేస్తే వారు కుక్కతో సహా వచ్చేశారట. ఆ కుక్క అటూ యిటూ తిరిగి, తోకెగరేసి, చెవులు రిక్కించి, అటూయిటూ చూసి బుర్ర గోక్కుందట. దాంతో యిహ పోలీసులు తామే దొంగను పట్టుకుంటామని కుక్కతోసహా నిష్క్రమించారట.

క్రీడాకారునిగా మారిన క్రీడాకారిణి

పంజాబు రాష్ట్రానికి చెందిన 20 ఏళ్ల బల్‌జిత్ అనే అమ్మాయి క్రీడా రంగంలో విపరీతమైన పేరు సంపాదించిందట. ఇనుపగుండు విసరడంలోను యీటె విసరడంలోనూ— షాట్‌పుట్— జావ్‌లిన్‌తో పరుగు పందాలలోనూ, హైజంప్, లాంగ్‌జంప్ లలోనూ ఆమె మగవాడికన్నా చురుగ్గా వుండడం చూసి ప్రేక్షకులు మగాడై పుట్టాల్సింది అంటూండే వారటకూడా. జనవాక్యం కర్తవ్యంటఅన్న ఫక్కీలో యీమధ్య బల్జిత్‌కు నూనూగు మీసాలు రావడం, వక్షస్థలం బల్లపరుపుగా అయిపోవడం వంటివి ఆరంభించాయి. దాంతో ఆమె డాక్టరును సంప్రదిస్తే వాళ్ళు పరీక్షలు శతవిధాలా చేసి ఆమెలో పురుషత్వం ఆరంభమయ్యిందని చెప్పారట బల్జిత్ లండను వెళ్ళి అక్కడ ఆసుపత్రిలో తనను మగవాడుగా స్థిరపరిచే ఆపరేషన్లు చేయమని

వ్యక్తులపేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరుపైన లేదా కార్డుపైన ఉదాహరిస్తూ సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003 అన్న చిరునామాకి పంపండి. –సం.





కోరి చేరిందట. డాక్టర్లు ఆపరేషన్లు పూర్తి చేసి, ఇప్పుడామెను "బల్జిత్‌సింగ్" గా మార్చారట. భారతదేశపు క్రీడారంగంలోని మహిళల్లో కూడ కేరళకు చెందిన రాధ అనే అమ్మాయి కూడా మగ వానిగా మారి పోయిందట.

నిధి కోసం కుమార్తెని బలిచ్చిన తండ్రి

కేరళకు చెందిన పెరేమేడట అనే గ్రామవాసి పెరుమాళ్ వో టీ తోటలో పని చేస్తున్నాడు అతనికి ఎవరో సాధువు నరబలి ఇస్తే భూదేవత అనుగ్రహించి గుప్తధనం వివరాలు చెప్తుంది. అని ఆశపెట్టి, నరబలి వో చిన్న పిల్లనివ్వాలని చెప్పాడట. దాంతో పెరుమాళ్ స్కూలుకు పోయే పిల్లలనుకొందర్ని వీమార్చి ఎత్తుకుపోడానికి ప్రయత్నించి విఫలం చెందాడట. ఎన్నిరకాలుగానో ప్రయత్నించి కుదరక, నిధి మీద ఆశ మరింత ఎక్కువవటంవల్ల వేరే మార్గం లేక తన కూతుర్ని బలియిచ్చి ఆ శవంతో పూజ ప్రారంభించేశాడట. పనికివెళ్లి యింటికి తిరిగి వచ్చిన అతని భార్య ఆ ఘోరం చూసి నెత్తి నోరూ మొత్తుకుంటూ శోకాలు పెట్టేసరికి నలుగురు చేరి విషయం తెలుసుకుని పోలీసులకు తెలియజేశారట.


పసిపిల్ల ప్రాణంతీసిన భూమి తగాదా

తమిళనాడుకు చెందిన వైకుంఠం అనే వూరిలో కాళియప్పన్ అనే అతనికి, చెల్లప్ప గవుండరుఅనే అతనికి భూమి తగాదాలు అనునిత్యమై, అవి రానురానూ బద్ధ వైరమై ప్రాణాలు తీసుకునే స్థితికొచ్చేదా వెళ్ళి పోయాయట. 18 వ తేదీన కాళియప్పన్ కూతురు 8 ఏళ్ల పాప్పాల్ మేకలను మేపుతూ పొలంలో వంటరిగా వుండడం చెల్లప్ప గవుండరు, అతని భార్య చిన్నమ్మాళ్ చూసి యిద్దరూ కలిసి ఆ పిల్లను చితక బాదారట. ఆ దెబ్బలతో ఆమె స్పృహ తప్పి పడిపోతే కాళ్లూ చేతులూ సాయంపట్టి ఆమెను నూతిలో పారేసి చక్కాపోయారట. పాప్పాల్ స్పృహలేని స్థితిలో నూతిలో పడి చనిపోయిందట.

పాలాక్షుని డైరీ

రెండో పెళ్ళికి సమ్మతి–
మొదటి భార్య ఆత్మహత్య

విజయవాడకి చెందిన ఓ చిన్న గ్రామంలో చిన్న తంబి అనే అతను రెండో పెళ్ళి చేసుకోడానికి తన మొదటి భార్య సమ్మతి అడిగాడట. దీనికి అతని భార్య అన్నక్కొడి సమ్మతించక పోడమే గాక తన మూడేళ్ల కూతుర్నెత్తుకు పుట్టింటికి చక్కా పోయిందట. చిన్నతంబి ఆమె పుట్టింటికి కూడా వెళ్ళి ఆమెను తెగ బతిమాల నారంభించాడట దాంతో ఆమె మనస్సు విరిగి, తిరిగి భర్త ఇంటికి వచ్చి, ఆ రాత్రి ఉరేసుకుని, నిండు ప్రాణాలు తీసుకుందట.



మల్లాది వెంకట కృష్ణమూర్తి

ఆ రోజు కాలేజీలో అంతా హడావిడిగా వున్నారు. కారణం, ఆ రోజు కాలేజ్ డే. ఆ సందర్భంగా ఒక ముఖ్య అతిధి విచ్చేస్తున్నాడు. అతనిపేరు సార్వభౌమారావు అతన్ని అతిధిగా ఆహ్వానించడానికి కారణం, కేవలం అతను రచయిత అయి వుండటమే

కార్యక్రమం మొదలయింది. ముందర ప్రిన్సిపాల్ సార్వభౌమారావుని వేదికమీదకి ఆహ్వానించి, ఓ అయిదు నిముషాలు తను మాట్లాడి, సార్వభౌమారావుని ఆ తర్వాత మాట్లాడమని కోరి కూర్చున్నాడు.

సార్వభౌమారావుకి అదే మొదటిసారి కాదు స్టేజీమీద వందలమంది ముందు పూలదండ వేయించుకోవటం, మాట్లాడటం. అందుకని తత్తర పడకుండా ప్రసంగించసాగాడు.

తను పది సంవత్సరాలకు పూర్వం ఇదే కాలేజీలో విద్యార్థిననీ, తనకీ గౌరవం ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాననీ చెప్పి, తను ఎన్నుకొన్న అంశం ధారాళంగా ప్రసంగించసాగాడు.

ఆ అంశం 'మంచి కథ వ్రాయటం ఎలా ?'

కథలోని భాగాలు – అంటే శిల్పం, శైలి ఎత్తుగడ, పాత్రలు, ముగింపు, పాత్ర పోషణలాంటి అనేకవాటిమీద, తన అనుభవంలోని విషయాలని అక్కడక్కడ వుదహరిస్తూ, మువ్వావుగంటపైగా శ్రోతలందరినీ అంగుళం అయినా కదలకుండా కూర్చోపెట్టేసాడు సార్వభౌమారావు. ఆ ఉపన్యాసం విన్నాక చాలామందికి కథ వ్రాయాలన్న ఇన్స్పిరేషన్ వచ్చింది. ఇకముందు కథ చదివితే అది మంచికథ అవునా, కాదా అన్న సంగతి తెల్సుకోవచ్చనుకున్నారు ఒకరిద్దరు.

తమ అభిమాన రచయితని కళ్లారా చూసుకొనగలిగాం అన్న తృప్తి చాలా మంది పాఠకులకి కలిగింది. దాదాపు రెండు వందల పాతిక కథలుదాకా సార్వభౌమారావువి ప్రచురితం అయాయి. రెండు సంపుటాలు కూడా వెలువడ్డాయి.

ప్రోగ్రాం పూర్తయాక సార్వభౌమారావుని ఇంటిదగ్గర టాక్సీలో దింపారు. ఇంట్లోకి రాగానే పూలదండ తను కథలు వ్రాసుకునే టేబిల్ మీద పడేసాడు. కొద్దిగా గర్వంగా. అతని భార్యకి మొదటి పూలదండ చూసినప్పుడు కలిగిన థ్రిల్ ఇప్పుడంతగా లేదు కాబట్టి. "సభ బాగా జరిగిందా ? భోజనం వడ్డించమంటారా ?" అన్నది మామ్మూలుగానే.

"వడ్డించు" అని సార్వభౌమారావు తన కొచ్చిన వుత్తరాలని నాలుగింటిని అందుకుని చదవసాగాడు. వాటిల్లో ఒకటి పోస్ట్‌కార్డ్. దానిమీద ఇలా వుంది.

అయ్యా, అమ్మా,

మీ రచన 'ఎవరికెవరు' ప్రచురణకి తీసుకోలేదని తెలుపటానికి చింతిస్తున్నాము.

వ్రాత ప్రతితో తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన చిరునామాగల కవరు జతపరచి వున్నట్లయితే, అది మీకు త్రిప్పి పంపబడుతుంది.

దీని విషయమై ఏటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగే అవకాశం లేదని గుర్తించగోరుతాము.

చిత్తగించవలెను.
సంపాదకుడు.

మరొక కవరులో ఆ కథ 'ఎవరి కెవరు' త్రిప్పిపంపబడటం గమనించాడు సార్వభౌమారావు. దీర్ఘంగా నిట్టూర్చాడు.

"అన్నం వడ్డించాను" అన్నకేక లోపల నుంచి వినపడగానే, "వస్తున్నాను" అని అరిచాడు బదులుగా.

"మంచి కథ వ్రాయటం ఎలా ?" అన్న అంశం గురించి చెప్పాను కాని, అన్నీ మంచి కథలే వ్రాసే రచయిత ఈ లోకంలో వుండటం అరుదని చెప్పటం మరిచాను" అనుకున్నాడు సార్వభౌమారావు అన్నం కలుపుకుంటూ.

బంగాళదుంపల కట్‌లెట్

కావలసిన వస్తువులు : బంగాళ దుంపలు-పావుకేజి ఉల్లిపాయలు – పెద్దవి రెండు, మసాలా పొడి–ఒక స్పూను, కొత్తిమీర-చిన్న కట్ట, కోడి గుడ్డు – పెద్దది ఒకటి, తగు మాత్రం ఉప్పు కారము.

బంగాళదుంపలు ఉడికించి బాగా పైతొక్క తీసి మెత్తగా చిదిపి ఉంచుకోవాలి. ఉల్లిపాయలు సన్నగా తరిగి ఉంచుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి ఒక గరిటెడు నూనె వేసి కాగిన పిదప ఉల్లిపాయలు వేసి బాగా మగ్గిన పిదప చిదిపి ఉంచిన బంగాళదుంపలువేసి ఉప్పు కారం మసాలవేసి వేయించి కొత్తిమీర సన్నగా తరిగివేసి కలిపి దింపాలి ఎఱ్ఱగా వేగనవసరములేదు మరల స్టౌ మీదబాణలి పెట్టి కొద్ది ఎక్కువగ నూనెపోయాలి. గ్రుడ్డును ఒక గిన్నెలో బాగా చిలకొట్టి ఉంచుకోవాలి. ఇపుడు బంగాళ దుంపల ముద్ద కూరను చిన్నసైజు ఉండలుచేసి వాటిని చేతితోనే గారె మాదిరిగా వత్తి ఒక్కొక్క గారెను కోడిగ్రుడ్డులో ముంచి నూనెలో వేసి ఎఱ్ఱగ వేయించవలయును. అదేమాదిరి బంగాళదుంపల ముద్ద అంతయు చేయ వలయును.

– మాదిరెడ్డి లక్ష్మి.




శ్రీ రామదాస్ మోటారు ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్ డైరెక్టరు శ్రీ కె. వి. ఆర్. చౌదరి తుఫాను బాధితుల సహాయ నిధికి 70 వేల రూపాయల చెక్కును హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి వెంగళరావుగారికి అందజేస్తున్న దృశ్యం.

అవీ ఇవీ అన్నీ

చైత్ర రథము

ఖండకావ్య సంపుటి. రచన: శ్రీ మధునా పంతుల సత్యనారాయణశాస్త్రి. 72 పేజీలు, వెల 5 రూ.లు. ప్రతులకు రచయిత, 7–21–3, బత్తులంకివారి వీధి, రాజమండ్రి–1.




కర్షక కల్పతరువు

రైతులకు పనికివచ్చే ఎన్నో వివరాలు వ్యాసాలు గల ఈ కల్పతరువు గ్రంథాన్ని శ్రీ గట్టినేని రామస్వామి చౌదరి రచించారు. 130 పుటలు గల ఈ గ్రంథం వెల 5 రూపాయలు. పోస్టేజితో 7 రూపాయలు ప్రతులకు శ్రీ వెంకటేశ్వర గ్రంథమాల చినగాదెలవర్రు 522313 తెనాలి తాలూకాకి వ్రాయవచ్చును.

సౌందర్యలహరి

యువతీయువకులు చదవ దగిన సౌందర్య రహస్యాలు గల ఈ 16 పేజీల పుస్తకాన్ని అమృత వాణి, సికింద్రాబాద్ వారు ప్రచురించారు. తెనుగు సేత : శ్రీమతి జయలక్ష్మి గ్రీ. ఉచిత ప్రతులకు 20 పైసల స్టాంపులు పంపుతూ, సర్వమత సమన్వయం. 12—11—1587, అంబర్ నగర్, హైదరాబాద్—44 కి వ్రాయాలి.




సమాచారమ్


వింశతి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక. 164 పేజీలు. వెల మూడు రూపాయలు. ఈ ప్రత్యేక సంచికలో తూర్పు గోదావరి జిల్లా గ్రామముల్ని, చరిత్రని వివరించే వ్యాసాలేకాక మరెన్నో వివరాలు, కథలు, కవితలూ కూడా ఉన్నాయి. ప్రతులకు : సమాచారమ్, తెలుగు దిన పత్రిక, పోస్టుబాక్సు నెం. 33, రాజమండ్రి—1.

కవితా లోకనం

విమర్శనా వ్యాసావళి, రచన : శ్రీ టి. ఎల్. కాంతారావు 182 పేజీలు, వెల 10 రూపాయలు ప్రతులకు : తెలుగు విద్యార్థి ప్రచురణలు పోస్టు బాక్సు నెం. 1 మచిలీపట్నం.

ప్రముఖ సాహితీ విమర్శకులలో ఒకరైన శ్రీ టి. ఎల్. కాంతారావు వ్రాసిన పథ్నాలుగు విమర్శనా వ్యాసాలు, కొన్ని మంచి కవితలు ఈ పుస్తకంలో ఉన్నాయి.





కాంతిలేని సంక్రాంతి

రైతులోకం అశాంతితో
అలమటిస్తూ
పరితపిస్తూ
పచ్చ పచ్చని పైరులు
తుఫాను త్రయానికి గురై
నీరూరిస్తూ
ఇంకా వూటగారుస్తూ
పాడి పంటలకు నిలయమైన
పల్లెసీమలు జీవకళకోల్పోయి
దీనాతి దీన స్థితిలో వున్నపుడు
వెర్రినవ్వు నవ్వుతూ
అదో మాదిరి దరహాసం చేస్తూ
కర్షక లోకాన్ని సవాలు చేస్తూ
వచ్చింది సంక్రాతి
విహీనకాంతితో

"జులు"

డాక్టర్ సలహాలు

(36వ పేజీ తరువాయి)

ఎస్. ఎస్. డి. — హైదరాబాద్.

వైట్ డిస్చార్జి ప్రతిరోజు అయిన వారికి గర్భ కేన్సర్ వస్తుందని అంటారు. అది ఎంతవరకూ నిజం?

స్త్రీలలో సహజంగా— అంటే ప్రకృతిసిద్ధంగా కొంతవరకు ''వైట్ డిస్చార్జి'' అవటం సర్వసాధారణమే అయినా అధికంగానూ, ఎక్కువ కాలం పాటుగానూ అలా జరుగుతూ వుంటే గర్భసంబంధిత సంబంధమైన భాగాలలో ఉన్న కొన్ని రోగాల వల్లనే అని అర్థం అవుతుంది.

ప్రతి రోజూ ''డిస్చార్జి'' అవుతూ వుంటే అది ''కాన్సర్'' కి దారి తీస్తుందని ఇంతవరకూ నిరూపింపబడని విషయం. ''డిశ్చార్జి'' ఎందువల్ల అవుతూ ఉన్నదో తెలుసుకొనటం ద్వారా— కొంతవరకూ ఆ మూలకారణం వల్ల మీరు వ్రాసినట్లు కేన్సర్ వస్తుందా లేదా అనేదిగాని లేకపోతే ఆ రోగం కేన్సర్‌కి దారి తీసేది అయినదీ లేనిదీ ఊహించి మాత్రమే చెప్పగలం.

ఇక్కడ నిజం— అబద్ధం అనేవి ఆ డిశ్చార్జి ఉన్న రోగిలోని శారీరక మార్పులను బట్టి, ఆ రోగి మనస్తత్వాన్ని బట్టి— వారంతట వారుగా— ఈ విషయం గురించి బాగా తెలిసిన వారి సలహానను సరించి నిర్ణయించుకోవాలనే నా అభిప్రాయం.

కె. వి. ఎస్. వి. గుంటూరు

నా వయస్సు 25 సం. లు గత 2 సంవత్సరాలుగా జలుబు వచ్చినప్పుడు ఉమ్మి వేస్తే శ్లేష్మం తరచూ, పడటం, అలా పడటం మొదలెడితే వదలటం లేదు. ఆహారంలోగాని, దేంట్లోనైనాగాని తేడావస్తే జలుబు బాగా ఎక్కువ అయి దగ్గు, కొద్దిగా ఆయాసం కూడా వస్తుంది.

ఆహారంలో తేడా, తదితరవాటిల్లో మార్పులు ఏర్పడినందువల్ల మీకు పైన వ్రాసిన లక్షణాలేర్పడుతున్నాయని మీరే వ్రాశారు. గనుక సాధారణం చాలా వఃటుకు తగ్గించారు. అయినా పదార్థాలకీ, వీలయినంత దూరంగా ఉండటమే ఉత్తమమార్గం. కొద్దికొద్దిగా వీటిని శరీరానికి అలవాటు పరచటంద్వారా కాలక్రమేణా వీటివల్ల జలుబు, శ్లేష్మం ఏర్పడటం తగ్గిపోతుంది. ●



ఢిల్లీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పాల్గొన్న అర్జెంటీనా చిత్రం ''ది డెడ్ మ్యాన్''లో ఒక దృశ్యం

హైదరాబాద్ నోట్‌బుక్

(7 వ పేజీ తరువాయి)

పర్యవేక్షణకై డిసెంబర్ 24 వ తేదీ రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజయ గాంధికి బేగంపేట విమానాశ్రయంలో అఖండ స్వాగతమిచ్చారు, జంటనగరాల పౌరులు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, తక్కిన మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ప్రముఖ నాయకులు, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు మున్నగువారు బేగంపేటలో హాజరయ్యారు. సంజయ్ రాక సందర్భంగా జంటనగరాలను రంగురంగుల విద్యుద్దీపాలతో, ద్వారతోరణాలతో రంగురంగుల కేతనాలతో చిత్రాలతో అలంకరించారు. నిజాం కాలేజీ మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ సంజయ్ ప్రసంగిస్తూ, పేదల సముద్ధరణకోసమే కాంగ్రెస్ పార్టీ కృషిచేస్తున్నదన్నారు. దేశానికి ధాన్యాగారమైన ఆంధ్రప్రదేశ్‌లో తుఫానులతో దెబ్బతిని, రైతులు సర్వస్వం కోల్పోయారని, మనం ఆదుకోవాలని కోరారు. వరకట్నమనే దురాచారంవల్ల వేలాది కుటుంబాలు చితికిపోతున్నాయి కాబట్టి దానికి స్వస్తి చెప్పాలన్నారు. అధ్యక్షత వహించిన శ్రీ వెంగళరావు తమ ప్రసంగంలో సంజయ్ దేశంలోని యువకులలో నూతనాశలు చిగురింపజేశారని ప్రశంసించారు. ఈ సందర్భంలో 5,000 మంది యువతీ యువకులు వరకట్నాలు తీసుకోమని ప్రతిజ్ఞ చేశారు. సభకు దాదాపు రెండు లక్షల మంది ప్రజలు వచ్చారు. లారీలలో, బస్సులలో, చేజిక్కిన వాహనాలన్నిటిలోను జనం తండోపతండాలుగా వచ్చారు.

అభ్యుదయ రచయితల మహాసభ :

సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి పరిమళా సోమేశ్వర్ అధ్యక్షతన డిసెంబర్ 25, 26 తేదీలలో జరిగిన హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘం చతుర్థ వార్షిక మహాసభలో సాహిత్యానికి, పుస్తక ప్రచురణకు సంబంధించిన వివిధ సమస్యలు చర్చించబడినవి. శ్రీమతి పరిమళ ఈ సమస్యలను గురించే ప్రసంగించారు. సభను ప్రారంభించిన సుప్రసిద్ధ నవలా రచయిత శ్రీ దాశరథి రంగాచార్యులు అభ్యుదయ రచయితలు తమ రచనలలో బలహీనవర్గాల సమస్యలను ప్రతిబింబింపజేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రచయితలు ప్రజాసామాన్యం శ్రేయస్సుకోసం రచనలు చేయడానికి సాంఘిక చైతన్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ఇప్పటి సాంఘిక వ్యవస్థలోని అసమానతను తొలగించడానికి యత్నించాలని శ్రీ కుందుర్తి ఆంజనేయులు సూచించారు. రచయితలు సమాజంపట్ల తమ బాధ్యతను నిర్వర్తించాలని శ్రీ దేవులపల్లి రామానుజరావు చెప్పారు. కార్మిక నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి రచయితలు కార్మికవర్గం సమస్యలను ప్రతిబింబింపజేయాలన్నారు. శ్రీ శీలా వీర్రాజు, శ్రీ చిగుళ్ల రచించిన ''నిప్పు రవ్వలు'' కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. ఆనాడు మరునాడు జరిగిన గోష్ఠులలో ప్రముఖ నవలా రచయిత విమర్శకుడు శ్రీ పోరంకి దక్షిణామూర్తి, శ్రీ ఏటుకూరి ప్రసాద్, శ్రీ రాంభట్ల మున్నగువారు పాల్గొన్నారు.

కొత్త దీపాలతో కొత్త రూపు :

జంటనగరాల వీధులలో దీపాలు 1920 నాటి పద్ధతితో పెట్టినట్టివి. వాటిని 1977 లో పూర్తిగా మార్చి ఆధునికంచేసే కోటి 83 లక్షల రూపాయల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినట్లు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ నరేంద్ర లూథర్ డిసెంబర్ 28 న పత్రికా ప్రతినిధులతో అన్నారు. ఈ పథక కింద 80 కిలో మీటర్ల పొడవయిన 22 ప్రధానమైన బాటలలో 400 వాట్స్ శక్తిగల దీపాలు అమర్చుతారు. పార్కులు, విగ్రహాలు ఉన్నచోట్ల మరింత కాంతివంతమైన దీపాలు పెడుతారు. ఈ 22 వీధులనుంచి తొలగించిన పాత దీపాలను మురికి వాడలలోను, కార్మికుల కాలనీలలోనూ పెడతారు. జంటనగరాలలోని 57 మురికి వాడలలో రాష్ట్రావతరణోత్సవాల సందర్భంగా 442 వీధిలైట్లు ఏర్పాటు చేశామని, నగరంలో మొత్తం 34 వేల వీధిదీపాలున్నవని శ్రీ లూథర్ తెలిపారు. ఈ దీపాలకు ఐదు మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఖర్చవుతున్నదట. జంటనగరాలలో పరిశ్రమలకు, తక్కువ వాడకానికి మొత్తం 90 మెగావాట్ల విద్యుచ్ఛక్తి వినియోగమవుతున్నదట. ఇక ఐదు సంవత్సరాలలో ఇది 150 మెగావాట్లకు పెరుగవచ్చునట.

ఉపశ్రుతి :

''మీకు కళ్లు కనిపించడంలేదే, బొమ్మలెట్లా గీస్తారు ఈ వయస్సులో ?'' అనడిగారట రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ప్రసిద్ధ కళాకారులు శ్రీ చేమకూర సత్యనారాయణను. నాకు ఈ చర్మ నేత్రం అక్కరలేదు. మనోనేత్రం ఉంది'' అని సమాధాన మిచ్చారు శ్రీ సత్యనారాయణ ''మీది మాడర్న్ ఆర్టా ? దానికయితే ఏ నేత్రమూ అక్కరలేదు'' అని చలోక్తి విసిరారు ఆ సంభాషణ వింటున్న మరొక పెద్ద మనిషి. ●

పిల విషయంలో వ్యాసకర్తగా శ్రీ వీరాజీ కచ్చితమైన 'దత్తాంశాన్నే' ఇచ్చారు. వ్యాసంలో చాలా చోట్ల సాక్షికమైన వ్యంగ్యధోరణి కనబరచబడినా వ్యాసం చివరలో రచనలపట్ల యువరచయితలు ఎలా నడవాలో చెప్పారు. వారికి అందుకు అభినందనలు !

అయితే ఒకటి మాత్రం గమనించాలి సంస్థను స్థాపించే వారిలో 'దీక్ష' వుంటుంది ఆ దీక్ష 'సాహిత్యం' అభిమానం వలన కూడా అయివుండవచ్చు. ఆయా సంస్థల సభ్యులందరూ రచనలు చేస్తూ అనేక పత్రికలకు పంపటం అవి తిరిగి రావటం మామూలు విషయాలే! పత్రికలు తిప్పిపంపినా విసుగు చెందని విక్రమార్కుడిలా ఆ పత్రికలో పడటమే ధ్యేయంగా చేసుకుని [illegible] చేస్తూ చివరికి విజయం సాధించే స్తారు. కాని వారి [illegible] చెప్పుకోతగినవి కావు.

సాహిత్యానికి 'ప్రమాణం' వారికి నేటి వారపత్రికలే! [illegible] ఆశిస్తూ స్థాపించబడిన సంస్థల [illegible] సాహిత్యం గురించి తెల్సుకుండా [illegible] వారిని (వారే కొమ్ములు [illegible]) పిలిస్తే వాళ్ళొచ్చి, సమావేశాలలోని విషయాలని మళ్ళించి కలుషితం చేసి పారేస్తారు ఏ 'బైరన్' కొటేషన్ లేదా మిల్టన్ [illegible] ఇలాగా సంఘటనో ఉదహరించక [illegible] రచనా వ్యాసంగాలవలన వీరేం నేర్చుకో వాలో చెప్పకూడదూ?! చెప్పరు ఎందుకంటే వారిని మించిన ఘనులై వీరికే ఎదురు తిరగొచ్చు భవిష్యత్తులో !!

ఇక చిన్నరచయితలు పెద్దవారు (అదే పెద్దవారు) కావాలంటే వారు కూడా [illegible] పత్రికలు ముందేసుకుని సుదీర్ఘంగా [illegible] కథలను చదివి ఆ పత్రిక స్థాయిని [illegible] రాసి ఆ కథ కొంపదీసి అచ్చయితే [illegible] బాధపెట్టినా తమ సంతోషపడి మరోకథ అదే మోస్తరుది వ్రాసి మళ్ళీ మళ్ళీ వ్రాసి ఎదిగి పీళ్ళంతయిపోతూ ఉన్నారు. "ప్చ్" ఈ పరిస్థితి మారేదెప్పుడో లేదూ, అంతకంటే తేలికయిన పద్ధతి కాపీ పద్ధతి

ఈ విధంగా రచయిత 'ఆలోచన పత్రికస్థాయికి

ఉత్తరాలు

(7 వ పేజీ తరువాయి)

లోబడుతుందో అప్పుడు దిగజారుతున్నట్లే లెక్క. దిగజారితేనే ఎగ్రబాకటం అంటే అది మరి వేరే విషయం.

ఇలా యువరచయితల్లోనూ కథలు వ్రాయటంలో లోపాలు వుంటే, అటు పెద్ద వారిలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయి. వీటిని కూడా తగు మోతాదులో ఉదహరించి— వారిబాధ్యతను విశదీకరించితే వ్యాసం, మరింత రక్తికట్టి మాకు గరిష్ట ప్రయోజనాన్ని, ఇచ్చివుండేది.

ఎం. కృష్ణప్రసాద్ మరియు ఎం. వి. కమలాకరరావు.
[హైదరాబాద్]

అట్టమీద బొమ్మ

చాలాకాలం తర్వాత 'ఆంధ్రపత్రిక' ముఖచిత్రంగా వేసిన అక్కినేనిగారి చక్రధారిలోని స్టిల్ చాలా బాగుంది. ప్రసన్నత్వంతో ఆకర్షించింది.

టి. వి. సూర్యం (కిర్లంపూడి)

* * *

అట్టమీద బొమ్మ నటి జయమాలిని బొమ్మ చాలా ఆకర్షణీయంగా వుంది. సావాన్యని సణుగుడు చాలా సమంజసంగాను, సహజంగాను వుంది.

"డాక్టరు వనిత" సీరియల్ చాల బాగా ముగించారు. ఓ తార కథ సీరియల్ బాగానే వుంది.

కె. హరిరామ్ కుమార్ (తెనాలి)

సినిమా

31—12—76 వారం జయమాలిని అట్టమీద బొమ్మ చూడ ముచ్చటగానున్నది. సినిమా విశేషాలు శీర్షికలో స్టిల్సు చాలా బాగున్నవి. 22 వ పేజీలోని ముత్యాల పల్లకిలోని జయసుధ, 28వ పేజీలోని ఈ తరం మనిషిలోని జయప్రద స్టిల్సు ఈ శీర్షికకే ఎంతో శోభనిచ్చాయి. రైలుప్రయాణం కథ చాలాబాగుంది.

ఎం. ఆర్. కె. రావు (తిరువూరు)

ధర్మపథం

ఈ వారం (31—12—76) పత్రికలో శ్రీబులుసు వెంకట రమణయ్యగారి 'శక్తి తారతమ్యం' ఆధ్యాత్మిక చింతన కలిగించింది. ఈలాగే ధర్మపథం శీర్షికలో ఇంకా ఒకటిలేక రెండూ వ్యాసాలు ప్రతివారం అందజేస్తే ఆధ్యాత్మిక ఆలోచన వున్నవారిని కూడా మీ వారపత్రిక తప్పక ఆకర్షిస్తుంది.

యం. సూర్యనారాయణ, (హైదరాబాదు)

నూతలపాటి సాహితీ సత్కారం 1977

స్వర్గీయ యువకవి శ్రీ నూతలపాటి గంగాధరం పేరిట ప్రతిసంవత్సరం మే 29న రు 1116లతో జరిగే సాహితీ సత్కారానికి రచనలు పంపుకోదలచిన వారు క్రింది సూచనలు పాటించ గోరడమైనది.

(1) ఈ సంవత్సరపు పోటీ నవలలకు మాత్రమే పరిమితము, (2) జనవరి 1, 74 నుంచి డిసెంబరు 31, 76 లోగా, ఈ మూడేళ్ల వ్యవధిలో ప్రచురితమైన నవలలు మాత్రమే ఈ పోటీకి పరిశీలింపబడును. పునర్ముద్రణలు పంపరాదు. (3) అనువాదాలు స్వీకరించబడవు, (4) వ్రాత ప్రతులు ఎట్టిపరిస్థితిలోనూ స్వీకరించబడవు. (5) రచయిత[త్రు]లు గాక ప్రచురణకర్తలు కూడా పుస్తకాలుపంపవచ్చును. అయితే బహుమతి మాత్రం రచయిత [త్రి] యిందుకై జరిగే ప్రత్యేక సమావేశములో స్వయముగా స్వీకరింపవలసియుండును. (7) ఫిబ్రవరి 28, 77 లోగా నాలుగు ప్రతులు ఈ క్రింది చిరునామాకు పంపుకోవలయును "కార్యదర్శి గంగాధరం సాహితీ కుటుంబం (రిజి) 3—4—58 గిరింపేట, చిత్తూరు—2.


మధురాంతకం రాజారాం, అధ్యక్షుడు, గంగాధరం సాహితీ కుటుంబం, (చిత్తూరు)

* * *

17.12.76 ఆంధ్ర సచిత్రవారపత్రికలో రచయిత్రులపై విసుర్లు అన్న హెడ్‌లైన్ కింద కె. నారాయణరాజుగారు రాసిన ఉత్తరాన్ని నేను ఖండిస్తున్నాను. కొంతమంది రచయిత్రులుతప్ప మిగతావారందరు సాంఘిక, సామాజిక నవలలు రాయటం లేదా ? నిప్పు, నీళ్ళు, వూహాలు, అనుభవాలు తెలియనివారైతే వాళ్లంతా మనలాంటి పాఠకులచేత పెద్ద రచయిత్రులుగా ఎలా గుర్తింపబడ్డారు. దేశాభివృద్ధిని మనసులో పెట్టుకొని ఒకనవల రాశారే అనుకోండి ! ఎన్ని కాపీలు అమ్ముడుపోతాయి ? మీలాంటివాళ్లు యిద్దరు ముగ్గురు కొనుక్కుంటే సరిపోతుందా ? మిగిలిన కాపీలన్నీ చిత్తుకాగితాలకింద అమ్ముకోవలసిందే ! అలా అమ్ముకున్న వాళ్లను కూడా చాలామందిని చూస్తున్నాము. అందుకనే మీ విసుర్లు. రచయిత్రులకుతగలవనుకుంటున్నాను

పి. వి. రామనాధరావు [నేలకొండపల్లి]

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



ఖజురాహో కుడ్యశిల్పం [ఫొటో : ఏ. వి. రమణ్‌రావు]


పాంచజన్య ప్రొడక్షన్స్
పెద్దన్నయ్య
స్క్రీన్‌ప్లే
దర్శకత్వం: పి.డి.ప్రసాద్ నిర్మాత: టి.అప్పుదాస్
లక్ష్మీ ఫిలింస్
LAKSHMIPUBS